# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పద్దెనిమిదవ రోజు)
మంగళవారం, 14, మార్చి 1989.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది.)
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## ప్రశ్నలు - నోటిమాప సమాధానములు

## రేషన్‌కార్డులకు ప్లాస్టిక్ కవర్ల సరఫరా

61—

*8280—సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), వి. వీరభద్రరావు (కడియం), కార్మిక, ముద్రణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలోని వినియోగదారులకు సరఫరా చేసిన రేషన్ కార్డుల ప్లాస్టిక్ కవర్లు ఒక కోటి యాభై లక్షల రూపాయలకు పైగా విలువగల వాటిని ఒకే వ్యక్తి బినామీ పేర్లతో సరఫరాచేసి, అమ్మకపు పన్ను రాయితీని పొందిన విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రభుత్వం ఈ విషయంలో దర్యాప్తును నిర్వహించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

న్యాయ, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ సి. ఆనందరావు) :—

(అ) లేదండీ. మామూలు రేట్ల ప్రకారమే రూ. 5,52,155-00ల అమ్మకము పన్ను వసూలు చేయబడినది.

(ఆ) అవునండీ, డైరెక్టరు, విజిలెన్సు మరియు ఎన్‌ఫోర్సుమెంటు విభాగము వారి ద్వారా విచారణ చేయించడం అయినది.

(ఇ) పై రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ :— మొదటి ప్రశ్నకు మంత్రి 'లేదు' అని సమాధానం ఇచ్చారు. అది ఒక్క అమ్మకంపన్ను సంబంధించే. నా ప్రశ్నలో వేరే విషయం కూడా వుంది. కోటి యాభై లక్షల రూపాయల ఖరీదు చేసే సరుకు ఒకే వ్యక్తి బినామీ పేర్లతో సరఫరాచేసింది వాస్తవం కాదా? అయిదు లక్షల యాభై రెండు వేల రూపాయల అమ్మకం పన్ను వసూలు చేశామన్నారు—ఎవరెవరి నుంచి వసూలు చేశారు? దర్యాప్తు చేయించాము అన్నారు—దేని గురించి దర్యాప్తు చేయించడం జరిగింది?—అసలు ఈ సంఘటన ఎప్పుడు జరిగింది? దర్యాప్తు ఎప్పుడు పూర్తవుతుంది? ఎవరినైనా సస్పెండ్ చేయడం జరిగిందా? వివరాలు తెలపాలి—కారణం ఇది కోటి యాభై లక్షల రూపాయలకు సంబంధించిన విషయం.

శ్రీ సి. ఆనందరావు :—22 కంపెనీలకు ఆర్డరు ఇవ్వబడింది. కాని వాస్తవంగా 22 కంపెనీలు వేరే వేరే సప్లయ్ చేయక అయిదుగురే సప్లయ్ చేసినట్లు విజిలెన్స్ ఎంక్వయిరీలో తెలిసింది—ఒకరు కాదు అయిదుగురు అని. విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపిన తరువాత అప్పటి డైరెక్టర్, ప్రింటింగ్ ప్రెస్ కొన్ని అవకతవకలు జరిపినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది-డెప్యూటీ డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టరు ఈ ముగ్గురు ఆఫీసర్లు అవకతవకలకు పాల్పడినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, ఐ. ఏ. ఎస్. డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ అండ్ స్టేషనరీని 13-9-1988న సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది. శ్రీ వి. ఎస్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టరును 5-10-1988న సస్పెండ్ చేయడం జరిగింది. శ్రీ డి. దలాల్, డెప్యూటీ డైరెక్టర్ స్టోర్స్ అండ్ పర్చేజ్ వారు ఇదివరకే 18-5-1987 నుంచి వేరే సందర్భంలో సస్పెన్షన్‌లో వున్నారు-ఆ సస్పెన్షన్ కంటిన్యూ చేయబడింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—ఇప్పుడు ఈ ప్లాస్టిక్ కవర్సు—కోటి యాభై లక్షల రూపాయలకు సంబంధించి—రాష్ట్రంలో వున్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది—ఆల్ ఆర్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్—అటువంటప్పుడు ఇతరులకు ఎందుకు ఆర్డరు ఇచ్చారు? అది కూడా ఈ రాష్ట్రంలోకాకుండా బొంబాయివారికి ఇచ్చినే మాట వాస్తవమా? ఈ బినామీ చేసిన వ్యక్తి తప్పుడు లెటర్ హెడ్స్ ప్రింట్ చేసి, వాస్తవంగా తయారు చేస్తున్నటువంటి మేన్యుఫేక్చరింగ్ ఏజన్సీస్ పేరుమీద మోసం చేసిన విషయం వాస్తవమేనా? దానిమీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ సి. ఆనందరావు :—టెండర్స్ పిలిచినప్పుడు 94 మంది టెండర్స్ వేశారు. దాంట్లో 39 మంది టెండర్స్ ఓపెన్ చేసినప్పుడు ఎటెండ్ అయ్యారు. పాలసీ ప్రకారం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో ప్లాస్టిక్ మేన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించి పర్మినెంట్ రిజిస్ట్రేషను ఉన్న వారికి ఆర్డర్సు ఇవ్వాలని నిర్ణయించి, 27 మందికి ప్రభుత్వ అప్రూవల్ తీసుకోవడం జరిగింది. అందులో 5 మందిని ఎలిమినేట్ చేసి 22 మందికే ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఆ 22 మంది కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లైసెన్సు ఉందని, ప్లాస్టిక్ మేన్యుఫ్యాక్చరింగ్ లైన్‌లో ఉన్నారని చెప్పి వారికి ఇవ్వడం జరిగింది. అది

వాస్తవం కాదని, ఎంక్వయిరీలో తెలిసింది. కొంతమందికి ఆ లైను అఫ్ మేన్యుఫాక్చర్‌లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ లైసెన్సు లేవని, వేరే దాంట్లో ఉందని తెలిసింది. మధుసూదన్ అనే వ్యక్తి. బొంబాయిలో ఉన్న భజరంగ్ కంపెనీ పేరుతో, విజయశీల ప్లాస్టిక్ వర్క్సు వారి పేరుతో, బి. అగర్‌వాల్, గార్ కార్పొరేషన్ పేరుతో, జి. ఎస్. రావు, అమీర్‌పేట కల్పనా ప్లాస్టిక్ కార్పొరేషన్ పేరుమీద—ఆయన బినామీగా సప్లయ్ చేసినట్లు తెలిసింది. అవకతవకలు జరిగినందున ముగ్గురు ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగింది. వేరే ఫరమ్‌ల పేరుతో నీరు సప్లయ్ చేసినందుకు క్రిమినల్ కోర్టులో కేసు వేయడం జరిగింది.

డా॥ కె. వీరయ్య (వేమూరు) :—ఉద్యోగస్తులను సస్పెండ్ చేశారు- ఏక్షన్ తీసుకుంటారు. సుమారు 50 లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు తెలుస్తున్నది—రికవరీ చేసే ఏర్పాటు చేస్తారా? కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం అనేక సందర్భాలలో స్వాహా చేస్తున్నారు.

శ్రీ సి. ఆనందరావు :—50 లక్షల రూపాయలు అనడం వాస్తవంకాదు. మొత్తం కవర్సు సప్లయ్ కొరకు—ఒక కోటి ఒక లక్షా గ్రీన్‌కార్డు హోల్డర్స్‌కు. 40 లక్షల ఎల్లో కార్డు హోల్డర్స్‌కు కార్డ్సు సప్లయ్ చేయాలని, వాటికి ప్లాస్టిక్ కవర్సు కావాలని ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. కవరుకు 65 పైసలు ధర నిర్ణయించడం—వారికి పేమెంట్ చేయడం జరిగింది. వారు కవర్లు సప్లయ్ చేశారు—అందులో నష్టం లేదు. కానీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారికి ఇవ్వాలని నిర్ణయం జరిగినందున కొంతమంది దళారీలు ఆ కంపెనీల పేరు మీద తీసుకున్నారు. జరిగిన అవకతవకలకు బాధ్యులైన ముగ్గురు ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి నష్టం వచ్చింది ఏమీ లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు ఇచ్చి ఎందుకు ప్రోత్సహించలేదు? మన రాష్ట్రంలో ఉన్న పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు ఎందుకు ఇవ్వలేదు? అలా చేస్తే నష్టం వచ్చేది కాదు కదా?

శ్రీ సి. ఆనందరావు :—పాలసీ ప్రకారం పర్మనెంట్ రిజిస్ట్రేషన్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో ప్లాస్టిక్ మేన్యుఫ్యాక్చరింగ్ లైనులో ఉన్న వారికి ఇవ్వాలి అని జి. ఒ. ద్వారా ఆమోదించి ప్రభుత్వం పంపించింది. వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషను ప్లాస్టిక్ మేన్యుఫాక్చరింగ్‌లో ఉందా తెలుసుకోవలసిన బాధ్యత డైరక్టర్, ప్రింటింగ్ ప్రెస్ మీద ఉంది. ఆయన ఒక లెటర్ వ్రాశారు. కమీషనర్, ఇండస్ట్రీస్‌కు ఎంక్వయిరీ చేసి తెలుపమని—కమీషనర్, ఇండస్ట్రీస్ ఎవరెవరి విషయం ఎంక్వయిరీ చేయమంటారు వారి పేర్లు తెలిపితే చేస్తామని అన్నారు. ఎంక్వయిరీ చేయకుండానే—కమీషనర్, ఇండస్ట్రీస్‌కు పేర్లు పంపకుండానే—డైరక్టర్, ప్రింటింగ్ ప్రెస్ వీరికి ఆర్డర్సు ప్లేస్ చేయడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయం ఉంది—పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఉన్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారికి ఇవ్వాలని, ఆ లైన్ ఆఫ్ మేన్యుఫాక్చరింగ్‌లో లైసెన్సువున్న వారికి ఇవ్వాలని క్లియర్‌గా ఉంది. కానీ దానికి విరుద్ధంగా చేసినందుకు అధికారులమీద చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—ఇది పేదలకు సంబంధించిన విషయం—కార్డులకు ఇబ్బందులు పడుతుంటే—కేవలం ప్లాస్టిక్ కవర్ల కోసం కోటి యాభై లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం ఏమిటి? అధికారులను సస్పెండ్ చేయడానికి ముందు-ప్రభుత్వ ఆదేశాలు అనులు జరిగేందుకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది అయినప్పుడు—అలా సక్రమమైన విధానంలో జరగనందున ఈ కోటి యాభై లక్షల రూపాయల గోల్‌మాల్‌ను ప్రభుత్వం అనుమతిస్తున్నదని అనుకోవాల్సి వస్తున్నది. ఒక

ఉ 8-40 కోటి ఒక లక్షా గ్రీన్ కార్డ్స్ అన్నారు. ఆనాడు ప్లాస్టిక్ కవర్సు అవసరం ఏముంది? నిజంగా మీరు అందరికి గ్రీన్ కార్డ్సు యిచ్చి సంరక్షించగలుగుతున్నారా? నిజంగా యిది అధికారుల గోల్‌మాల్ తప్ప పేదవారికి ఉపయోగ పడేది కాదు. ఒక కోటి 50 లక్షల గ్రీన్ కార్డ్సులో ఎన్ని ఉన్నాయి? దీనికి ఏమైనా ఏర్పాటు చేశారా?

శ్రీ సి. ఆనందరావు :—ఒక కోటి 50 లక్షల రూపాయలు అనే మాట వాస్తవం కాదండి. కవరుకు 50 పైసలు చార్జి. 40 లక్షల రూపాయల చిల్లర అవుతుంది.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—ఒక కోటి యాభై లక్షల రూపాయలు? అని అంటే 'అవును' అని మంత్రిగారు అంటున్నారు. కార్డ్సు అని మీరు చెప్ప లేదు. లేదండి అని మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :—హైదరాబాదు నగరంలో సెట్విన్ సంస్థ ఉంది. ఇక్కడ చిన్న చిన్న కుటీర పరిశ్రమలు వేల సంఖ్యలో వున్నాయి. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను అర్బన్ డెవలప్‌మెంటు కమ్యూనిటీ అనే సంస్థ ఉంది. సెట్విన్‌కుగాని, యు.డి.సి.కి గాని యిచ్చినట్లయితే 10 పైసలో, 25 పైసలో ప్లాస్టిక్ కవరుకు తీసుకుని తయారు చేసి యిచ్చేవారు. ప్రభుత్వానికి వీరు అర్జీ పెట్టినప్పుడు వీరికి యివ్వకుండా వేరే వారికి ఎందుకు యిచ్చారు. మీరు ఆర్డరు యిచ్చి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు చేసే ఈ సంస్థలను ఎంకరేజ్ చేయవచ్చు కదా. వారు అర్జీ పెట్టిన మాట నిజమా, కాదా? పెద్ద పెద్ద వ్యాపారస్థులకే ఎందుకు యిచ్చారు?

శ్రీ సి. ఆనందరావు :—8-8-1986 తేదీన టెండర్సు నోటీసు జారీ చేశారు. పత్రికలలో ప్రచురణకూడా జరిగింది. చిన్న చిన్న కుటీర పరిశ్రమలు అప్లికేషన్సు పెట్టుకోలేదు. వేరే ఇండస్ట్రీస్‌వారు 94 మంది అప్లికేషను పెట్టినారు. పర్మనెంట్ లైసెన్సు ఉన్న వారికి ఆర్డరు యివ్వబడింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—అర్జీ వారు పెట్టినారు.

శ్రీ సి. ఆనందరావు :—వారు అట్లాగ అప్లికేషన్సు పెట్టినట్లు మా దగ్గర రికార్డ్సు లేవు.

శ్రీ మహ్మద్ జానీ (గుంటూరు) :— మంత్రిగారు సమాధానంలో తెలిపారండి. మామూలు రేట్ల ప్రకారమే రూ. 5,52,135-00ల అమ్మకము పన్ను వసూలు చేయబడినది అని మంత్రిగారు సమాధానములో చెప్పారు. ఒక కోటి 50 లక్షల గ్రీన్ కార్డ్సు అని అంటే అది కాదండి; 40 లక్షల కార్డులు 50 పైసలు చొప్పున 20 లక్షలో 23 లక్షల రూపాయలలో అవుతుంది. దీనికి మీరు 5,52,135-00 రూపాయలు అమ్మకము పన్ను వసూలు చేసినారు. ఇది మించి వుంటుంది. మీరు వసూలు చేసిన పన్ను తప్పు అయినా ఉండాలి. వాస్తవంగా తప్పు అయి వుండాలి. అది 40 లక్షల కార్డులమీద పన్ను అయితే అది తప్పు అయి ఉండాలి. నిజమేనా?

శ్రీ సి. ఆనందరావు :—నేను చెప్పిన విషయాలు నిజమేనండి. ఈ ప్రశ్నలో రెండు భాగాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రంలోని వినియోగదారులకు సరఫరా చేసిన రేషన్ కార్డుల ప్లాస్టిక్ కవర్లు ఒక కోటి 50 లక్షల రూపాయలకు పైగా విలువగల వాటిని ఒకే వ్యక్తి బినామీ పేర్లతో సరఫరా చేశారా? అనేది ఒక భాగము. రెండవది అమ్మకం పన్ను రాయితీని పొందిన విషయం వాస్తవమా అని రెండవ భాగము. మొదటిది ఒక వ్యక్తికి సప్లయి చేయలేదు. రెండవది అమ్మకం పన్నులో రాయితీ పొందలేదు.

శ్రీ మహ్మద్ జానీ :— అటువంటప్పుడు 5,52,135-00 రూపాయలు అమ్మకం పన్ను మీరు ఏ విధంగా ప్లాస్టిక్ కవర్సు మీద వసూలు చేసినారు? పర్సంటేజ్ ఎంత?

శ్రీ సి. ఆనందరావు :—5.82 పర్సంటు....

మిస్టర్ స్పీకరు :—మీరు వారిని అట్లాగు క్రాస్ ఎగ్జామిన్‌చేస్తే ఎట్లాగు? You wanted some information. He gave it. You must satisfy with that information. It is not cross-examination. You are very intellegent. దానికి దీనికి లంకె పెడితే ఎట్లాగు?

శ్రీ మహ్మద్ జానీ :—నేను మంత్రిగారిని తప్పు పట్టడం లేదు.

Mr. Speaker :—All the facts are told by the Minister. You must be satisfied with that information. దానికీ దీనికీ లంకె పెడితే ఎట్లాగండి?

శ్రీ వి. వీరభద్రరావు :— ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో ప్రముఖ ఉద్యోగస్తులకు సంబంధం ఉన్న మాట వాస్తవమా? 65 పైసలు ప్రభుత్వం అమ్మమన్నప్పుడు రెవిన్యూ డిపార్టుమెంటు ఒక రూపాయకి అమ్మిన మాట వాస్తవమా?

శ్రీ సి. ఆనందరావు :—ఎ. జి. అన్నది ఏ మాత్రం రికార్డు లేదు. ప్రభుత్వోద్యోగులకు సంబంధించి వారిని సస్పెండుచేశారు. రూపాయి వసూలు చేయడం లేదు.

## అంగన్‌వాడి పాఠశాలలలో అవినీతి

162—

* 10053—సర్వశ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (పెనుకొండ), ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :—సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలోని చాలా అంగన్‌వాడి పాఠశాలలు సక్రమంగా నడపటం లేదనే ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వచ్చినవా;

(ఆ) పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం నల్లబజారు వర్తకులకు అమ్ముతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఇ) ఐనచో, ఈ విషయంలో అవినీతిని, దురుపయోగాన్ని అరికట్టుటకు తీసుకున్న చర్యలేమి?

సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు(శ్రీ జి. అప్పలసూర్యనారాయణ):- (అ) లేదండీ, అంగన్‌వాడి పాఠశాలలు సరిగా పని చేయడం లేదని తెలియచేసే సంఘటనలు ఏవి ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఆ) అవునండీ. కొన్ని ఫిర్యాదులు అందాయి.

(ఇ) విచారణకు ఉత్తరువు చేయటం జరిగింది. చర్య తీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ యం. కాశిరెడ్డి :—'లేదండి' అని మంత్రిగారు సమాధానం చెప్పారు. కొన్ని ఫిర్యాదులు దృష్టికి వచ్చాయని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారి దగ్గరకు నా నియోజకవర్గములోని కాశాలపల్లి గ్రామము నుంచి 10 మంది గ్రామస్తులు వచ్చి అంగన్‌వాడిలో కార్యక్రమాలు సరిగా జరగడం లేదని, పశువులకు ఆహారంగా వేసుకుంటున్నారని, బ్లాకు మార్కెట్‌లో ఆయిల్ అమ్ముకుంటున్నారని గ్రామీణ ప్రాంతములో వారికి పౌష్టిక ఆహారంగా యిస్తున్నటువంటి పదార్థాలను దుర్వినియోగం చేస్తున్నారని, యీ విషయాలన్నీ డిస్ట్రిక్టు ఉమెన్ వెల్‌ఫేరు ఆఫీసరు దృష్టికి తీసుకుని వచ్చినా, వారి మీద ఏ విధమైన చర్యలు తీసుకోలేదని మంత్రిగారికి వారు చెప్పడం జరిగింది. శాసనసభ్యులు కూడా చెబుతున్నారు. అక్కడ అంగన్‌వాడి కార్యక్రమాలు సరిగా జరగడం లేదు. అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ అంగన్‌వాడి గురించి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. దానిమీద ఏమి చర్యలు తీసుకున్నారు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—మన రాష్ట్రములో ఉన్నటువంటి అంగన్‌వాడిల విషయంలో సెంట్రల్ మినిస్టర్ మార్గరెట్ అల్వాగారు బాగా నడుస్తున్నవని చెప్పడం జరిగింది. కంప్లయింట్సు విషయం వచ్చేటప్పటికి

వారు కంప్లయింటు ఇవ్వడం జరిగింది. నేను వెంటనే అధికారులతో టెలిఫోనులో మాట్లాడడం జరిగింది. అక్కడ ప్రాక్షన్సు ఉన్నట్లు వారు తెలియచేయడం జరిగింది. రిపోర్టు కోసం నేను కాల్ ఫరు చేస్తున్నాం.

శ్రీమతి రాజాన రమణి (విశాఖపట్నం-2) :— రాష్ట్ర వ్యాప్తంగావున్నటు వంటి అంగన్‌వాడీలు సక్రమంగా పని చేస్తున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి అంగన్‌వాడీలకు అవి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నటువంటి అటువంటి సంస్థలకు సరియైన బిల్డింగ్సు లేవు. అవి చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. వాటికి పక్కా భవనాలు లేవు. అక్కడ పని చేస్తున్నటువంటి టీచర్సుకు సరియైన జీతాలు లేవు. రాష్ట్రంలో ఎన్ని అంగన్‌వాడీ సెంటర్సు వున్నాయి. ఎన్నింటికి పక్కా భవనాలు ఉన్నాయి. వారికి జీతము ఎంత యిస్తున్నారు? మొదలైన విషయాలు తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అధ్యక్షా ! రాష్ట్రంలో 99 ఐ.సి.డి.ఎస్.లు ఉన్నాయి. పోతే ఎక్కడైనాసరే స్పెసిఫిక్ కంప్లెయింట్స్ వచ్చినప్పుడు మేము చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇంతకుముందు 'పాపల ఆహారం పందుల మేత' అని పత్రికలో వచ్చింది. 'ఈనాడు' లో 'పక్కదారులు పట్టిన పౌష్టికాహార పంపకం' అని వచ్చింది. ఇలా పత్రికలలో వార్తలు వచ్చినా, ఎవరైనా కంప్లెయింట్స్ ఇచ్చినా వెనువెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఉ॥ 8-50

శ్రీమతి రాజాన రమణి :— అధ్యక్షా! నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. అంగన్‌వాడీ సెంటర్స్ పెడతామన్నారు. అది చెప్పలేదు. ఐ.సి.డి.ఎస్. సెంటర్స్ 99 ఉన్నాయని చెప్పారు. వాటికి ఎన్ని పక్కా భవనాలున్నాయి? ఒక అంగన్‌వాడీ టీచర్స్‌కు ఎంత జీతం ఇస్తున్నారో చెప్పమనండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— భవనాల గురించి తరువాత ఇన్‌ఫర్మేషన్ ఫర్నిష్ చేస్తాను. ఒక అంగన్‌వాడీ టీచర్స్‌కు 275 రూపాయల వరకు ఇస్తున్నాము 5 సంవత్సరాలు కంప్లీట్‌చేసిన తరువాత అదనంగా 25 రూపాయలు ఇస్తున్నాం, అంటే 300 రూపాయలు ఇస్తున్నాము.

శ్రీ బి. పండరి (జుక్కల్) :— అధ్యక్షా ! ఈ ఫండ్స్ దుర్వినియోగమవుతున్న మాట వాస్తవం. మా నియోజకవర్గంలో అంగన్‌వాడీ సెంటర్స్ పశువుల కొట్టాలలో నడుస్తున్నాయి. సరైన అజమాయిషీ లేదు. టీచర్స్‌కు కూడా పేమెంట్స్ సరిగా చేయడంలేదు. మంత్రిగారు ఈ విషయంలో చర్య తీసుకొని సర్పంచులద్వారా వాళ్ల జీతాలు ఇస్తే బాగుంటుంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— స్పెసిఫిక్ కంప్లెయింట్ ఇస్తే వెంటనే చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :— అధ్యక్షా ! అసలు అంగన్‌వాడీ యూనిట్స్‌ను ఏ ప్రాతిపదికమీద ఏర్పాటు చేస్తున్నారు? ప్రతియూనిట్‌లో

అంగన్‌వాడీ ప్రధాన కేంద్రములో వర్కర్స్ నివాసం వుండని కారణంగా అక్కడికి వస్తున్న సరకును దుర్వినియోగం చేస్తున్నారు. వాళ్లు ప్రధాన కేంద్రాలలో ఉండేటట్టు చర్యను తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి) :—అధ్యక్షా! అంగన్‌వాడీల విషయం అడిగారు. ఈ విషయంలో నాకు కొంత అనుభవం ఉంది. మేము వెళ్లిన చోట్ల ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది. బిడ్డలకు ఇచ్చే ఆహారం నేను కూడా తిని చూడడం జరిగింది. కొన్ని చోట్ల దగాకోరు విధానం జరుగుతున్నది. ఇప్పుడు ప్రతి జిల్లాలోనూ బాల, మహిళా ప్రగతి ప్రాంగణం ఏర్పాటుచేస్తున్నాము. అక్కడ పిల్లలకు, ఆడవాళ్లకు కూడా సెక్షన్స్ ఉన్నాయి. ఇప్పుడు లడ్డూలో, ఇంకొకటో తయారుచేసి పెడుతున్నారు తప్ప దానిని పౌష్టికాహారం అనడానికి వీలులేదు. అందువల్ల అక్కడే రెడి టు ఈట్ ఫుడ్ ఫ్యాక్టరీలను జిల్లాకు ఒకటిచొప్పున ఏర్పాటుచేసి, చేతితో అంటకుండా ఆహారం తయారుచేయించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. త్వరలోనే సమగ్రంగా ఆలోచించి నిర్ణయంతీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాము.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— అధ్యక్షా ! అంగన్‌వాడి టీచర్లకు జీతాలు తక్కువ. వాళ్లు అక్కడ ఉండటంలేదు. అక్కడ సరుకులు దుర్వినియోగం కావడం జరుగుతోంది. కాబట్టి వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో స్టేట్‌లెవెల్లో ఒక మానిటరింగ్ సెల్ పెట్టి సరైన అజమాయిషీ ఉండేటట్టు చూడాలి. ఇక అంగన్‌వాడి టీచర్స్ నియామకం చేసేటప్పుడు అక్కడే నివశించాలని అన్నారు. రిజర్వేషన్స్ పెడుతున్నారు. కాని వారు అక్కడ వుంటానికి ఇష్టపడటంలేదు, దానివల్ల చాలా పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. వాటిని ఫిలప్‌చేసి అంగన్‌వాడీ సెంటర్స్ సక్రమంగా నడిచేందుకు మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటుచేస్తారా?

శ్రీ ఎన్. టి.రామారావు :—అధ్యక్షా! వారు స్టేట్ లెవెల్లో వున్న వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టరేట్‌లో మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటుచేయాలన్నారు. ఆ విషయం ప్రభుత్వం ఆలోచించిందని మనవి చేస్తున్నాను. ఇక రిజర్వేషన్స్ గురించి చెప్పారు. Our reservation policy is there. We will follow that. Reservation is based on population.

శ్రీ డి. శ్రీపాదరావు :— పాపులేషన్ బేసిస్‌మీద రిజర్వేషన్స్ చేస్తున్నారా?

(సమాధానము లేదు)

## రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచుట

163—

*10704-సర్వశ్రీ డి. నారాయణరావు (పాతపట్నం), వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :—రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మూడు సంవత్సరాల కాల వ్యవధిలో ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను, ప్రస్తుతమున్న మార్కెట్ ధరలకంటే అధికంగా పెంచిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఛార్జీలను తగ్గించుటకై ఈ విషయాన్ని పునఃపరిశీలించుటకేదేని ప్రతిపాదన కలదా?

రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ డి. వీరయచౌదరి) :—(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అధ్యక్షా: రిజిస్ట్రేషన్‌కు సంబంధించి గత మూడు సంవత్సరాలలో ల్యాండ్ వాల్యూ పెరిగిందా, అంటే లేదని అన్నారు. ఇది అవాస్తవం. ఈనాడు గ్రామాలలో రైతులు పొలాలు అమ్ముకోవాలన్నా, కొనాలన్నా రిజిస్ట్రేషన్ వాల్యూ ఎక్కువ ఉండడంవల్ల వెనక్కుపోతున్నారన్న విషయం ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా పట్టణాలలో ఒక ప్లాట్ విలువ వెయ్యి రూపాయలైతే రిజిస్ట్రేషన్ ఛార్జెస్ దాదాపు 1500రూపాయలు కట్టవలసి వస్తున్నది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక యూనిఫాం పాలసీని నిర్ణయిస్తుందా? అంతేకాకుండా ఎక్కడైనా రిజిస్ట్రేషన్ వాల్యూ విషయంలో భిన్నాభిప్రాయాలువచ్చి డిస్‌ప్యూట్ ఏర్పడినప్పుడు ఆ డిస్‌ప్యూట్ ల్యాండ్‌ను ప్రభుత్వమే తీసుకొనడానికి సిద్ధంగా ఉంటుందా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—అధ్యక్షా: మార్కెట్ వాల్యూగాని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు గాని ఎక్కువగా ఉన్నాయని గౌరవ సభ్యులు అడిగారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచలేదని నేను చెప్పడం జరిగింది. అయితే 1975 లో మార్కెట్‌వాల్యూ మీద రిజిస్ట్రేషన్ ఛార్జెస్‌ను ఇంప్లిమెంట్ చేయటం జరిగింది. ఆ తరువాత 1982 లో మార్కెట్ వాల్యూను రివాల్యూ చేయడం జరిగింది. తరువాత ప్రతి సంవత్సరంకూడ మార్కెట్ వాల్యూనుబట్టి రిజిస్ట్రేషన్‌కు అయ్యేఖర్చు పెరుగుతూ వస్తున్నది. అంటే మార్కెటు వాల్యూ పెరిగితే దానిని బట్టి రిజిస్ట్రేషన్‌కు అయ్యే ఖర్చులు పెరగడం జరుగుతోంది తప్ప రిజిస్ట్రేషన్ ఛార్జెస్ పెంచలేదని మనవి చేస్తున్నాను. గత మూడు సంవత్సరాలుగా మార్కెటు వాల్యూను గత సంవత్సరం జరిగిన లావాదేవీలను దృష్టిలో పెట్టుకొని 5 పర్సెంటు నుంచి 10 పర్సెంటువరకు పెంచుతూ వచ్చినందువల్ల రిజిస్ట్రేషన్‌కు అయ్యే ఖర్చులు పెరిగాయి తప్ప రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచలేదు. అదేవిధంగా ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో మార్కెట్ వాల్యూను పెంచారని ఫిర్యాదులువస్తే అందుకు ఒక కమిటీ ఉంది, ఆ కమిటీ పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి :—ఇది సింపుల్ క్వశ్చన్. ఒక ప్రాపర్టీకి సంబంధించి మార్కెట్ వాల్యూ విషయంలో డిస్‌ప్యూట్ వచ్చినప్పుడు ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్‌వారు దానిని ఎక్వయిర్ చేయడం జరుగుతోంది. అదే

విధంగా ల్యాండ్ వాల్యూయేషన్‌కు సంబంధించి ఎక్కడైనా డిస్‌ప్యూట్ వచ్చి నప్పుడు ఆ ల్యాండ్‌ను ప్రభుత్వమే కొనడానికి సిద్ధంగా ఉంటుందా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ప్రభుత్వానికి అవసరంలేని దానిని ప్రభుత్వం ఎట్లా కొంటుంది? మార్కెట్ వాల్యూను ఎక్కువగా నిర్ధారించా రనుకొన్నప్పుడు ఆ భూమికి సంబంధించిన వ్యక్తి అప్పీలు చేసుకోవచ్చు ; అందుకు ఒక సంఘం ఉంది, ఆ సంఘం దానిని పరిశీలించి నిర్ణయించిన ధర ప్రకారం అతను చెల్లించవలసి వుంటుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అంతలో పుణ్యకాలం అయిపోతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :—మార్కెట్ వాల్యూ ప్రకారం రిజిస్ట్రేషన్ ఛార్జెస్ తీసుకొంటామని మంత్రిగారు అంటున్నారు. హౌసింగ్ బోర్డువారు, హుడా వారు కన్‌స్ట్రక్ట్ చేసిన ఇండ్ల విషయం తీసుకొంటే వారు ఇండ్లను కన్‌స్ట్రక్ట్‌చేసి ఉద్యోగులకు వాయిదాల పద్ధతిమీద ఇచ్చారు. అయితే మార్కెట్లో వాటి వాల్యూ 60, 70 వేల రూపాయలు ఉందని చెప్పి ఇంకో 15 వేలు రిజిస్ట్రేషన్ ఛార్జెస్ కట్టమని చెపుతున్నారు.
ఉ. 9.00 ఒరిజినల్‌గా వారు కొన్నటువంటి దానికంటే ఎక్కువ రిజిస్ట్రేషన్ ఛార్జెస్ వారు ఫిక్సుచేస్తున్నారు. దీనిమీద అనేక రిప్రజెంటేషన్సు ఇచ్చినాము, ఇంతవరకు గవర్నమెంటు ఏమీ ఏక్షను తీసుకోలేదు. మద్రాసు మిగతా గవర్నమెంట్సు ఈ రకంగా హౌసింగు బోర్డులు ఇతర ఏజన్సీలు అవి ఫిక్సు చేసిన రేట్లుకే రిజిస్ట్రేషన్ ఫీజు కలెక్టు చేయాలని చెప్పారు. ఇది ఇక్కడ ఒక్క హౌసింగు బోర్డులోనే రీసెంటుగా ఇంప్లిమెంటు చేశాము అంటున్నారు. అదే రకంగా హుడా మిగతా వాళ్ళకు కూడా ఇది ఇంప్లిమెంటు చేస్తారా? ఎప్పటివరకు చేస్తారు? హుడా వారు కూడా దీనికి సంబంధించి ఒక రిజల్యూషన్ కూడ మీకు వ్రాసి పంపించారు. కాబట్టి ఎప్పటివరకు చేస్తారు?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— రిజిస్ట్రేషన్ ఛార్జెస్ మార్కెట్ వాల్యూ మీద అలస్యము జరుగుతుంది అంటే అలస్యము జరగకుండా త్వరత్వరగా పరిష్కారం అయ్యేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. హుడా సంస్థ లకు, మిగతా సంస్థలకు ఎక్కువ వేస్తున్నారని ఇప్పుడు వారు చెప్పారు కాబట్టి ఏ సందర్భంలో ఎక్కడ జరిగిందో వారితో మాట్లాడి వివరాలు తెలుసు కుని తగు పరిశీలనచేసి న్యాయం చేస్తాం.

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి :— మొత్తం రాష్ట్రం అంతటా ఉంది. ఒక సందర్భంలో కాదు. హౌసింగు బోర్డులకు ఈ మధ్య 4,5 నెలల క్రితం మీరు చేంజి చేసినారు. హౌసింగు బోర్డుకు ఏదైతే నారమ్సు అప్లయి చేసి నారో అదే నారమ్సు హుడా కట్టించిన ఇళ్ళకు కూడ అప్లయి చేస్తారా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— ఇప్పుడు రిజిస్ట్రేషన్ వద్దు అనేది మొత్తం రాష్ట్రానికి సంబంధించినది. ఒక్క హుడాకి ఇంకొక దానికి సంబం ధించినది కాదు. ఈ రిజిస్ట్రేషన్‌కి సంబంధించి రాష్ట్ర పరిధిలో మొత్తం ఒక

పద్ధతిలో ఉంటుంది. ఆ వేల్యుయేషన్‌ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడైనా ఏదైనా కొంతమందికి నష్టము జరుగుతుంది అనుకుంటే ఆ విషయాన్ని పూర్తిగా పరిశీలిస్తాము. హౌసింగు బోర్డులో చేశారు. హుడాలో చేయలేదు అని గౌరవ సభ్యులు చెబుతూ ఉన్నారు. ఎందుకు చేయలేదో తెలుసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్సుకి హరిజన, గిరిజన వర్గాలకు సంబంధించిన వారికి రిజిస్ట్రేషన్ ఛార్జెస్ లేకుండా పాస్ బుక్ సిస్టముతో రిజిస్టర్ చేయించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— ఈ రిజిస్ట్రేషన్ ఛార్జెస్ పెంచడంకోసం యార్డు స్టిక్సు ఏమిటి? ఏ ప్రాతిపదిక పై మీరు ఎన్‌హేన్సు చేస్తున్నారు? ఇతర స్టేట్సులో ఎట్లా వున్నది? రేపు ఏప్రిల్‌లో మళ్ళీ పెంచుతారు అనే రూమరు ఉన్నది. అది ఎంతవరకు వాస్తవము?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— మార్కెట్ వాల్యూ పెరుగుతూ వచ్చింది. గత సంవత్సరం జరిగిన లావాదేవీలను తీసుకుని రెవిన్యూ శాఖ సిఫార్సుల మేరకు ఈ వేల్యు ఫిక్సు చేయడం జరుగుతూ ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— రేపు ఏప్రిల్‌లో పెంచుతారు అనేది ఎంత వరకు నిజం?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— ఇప్పటివరకు అటువంటి ప్రతిపాదన రాష్ట్రంలో నా దృష్టికి రాలేదు.

శ్రీ సి. హెచ్. జయరాంబాబు (గుంటూరు-2) :— మార్కెట్ వాల్యు విషయంలో గుంటూరు చుట్టుప్రక్కల గ్రామాలకు సంబంధించిన పొలాలు ట్రాన్సాక్షన్ జరిగినప్పుడు ఎకరానికి కాకుండా గజానికి 50, 60 రూపాయలు చొప్పున రేటు ఫిక్సు చేస్తున్నారు. అట్లా అయితే ఎకరం ఖరీదు పది లక్షలు. రిజిస్ట్రేషన్ దాదాపు ఎకరానికి లక్షా 40 వేలుగా పెట్టాల్సి వస్తున్నది. కాబట్టి ఏకరేజి ప్రకారం తీసుకుంటే బాగుంటుంది. తరువాత గుంటూరు మునిసిపాలిటీ రోడ్డు మార్జిన్‌లో వారి కోసము కొంత సైటు ఎక్వయిర్‌చేసి గజము రెండున్నర రూపాయల చొప్పున వారికి ఇవ్వడం జరిగింది. కాని మార్కెట్ వాల్యు 100 రూపాయలు కాబట్టి 40 గజాలకు 900 అని రిజిస్ట్రేషనుకి అయ్యే డబ్బు కట్టాల్సి వస్తున్నది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— సహజంగా వేకెంటు లాండుస వచ్చేప్పటికి ఇళ్ళ స్థలాలకు వాటికి వచ్చేప్పటికి మున్సిపల్ ఏరియాలో చదరపు గజానికి ఫిక్సు చేస్తారు అదే అగ్రికల్చరల్ లాండు, గ్రామీణ ప్రాంతాలకు వచ్చేప్పటికి ఎకరాల ప్రకారం ఫిక్సు చేస్తారు.

## జడ్.పి.పి. పాఠశాలలకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్

164—

*10041—సర్వశ్రీ ఎస్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు), ఎం. కాశి రెడ్డి :— పంచాయతీరాజ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) జిల్లా ప్రజాపరిషత్తు పాఠశాలలను ప్రారంభించిన తర్వాత ఐదు సంవత్సరాల వరకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ ఇవ్వని విషయం వాస్తవమేనా ?

(ఆ) ఐనచో, ఈ ఐదు సంవత్సరాలలో ఆ పాఠశాలలను నడుపుట జిల్లా ప్రజా పరిషత్తులకు భారమవుతున్న విషయం ప్రభుత్వానికి తెలియదా?

(ఇ) ఐనచో, ఈ విషయంలో తీసుకోనున్న చర్యయేమి ?

విద్యాశాఖమంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :— (అ), (ఆ) ప్రభుత్వ విధానం ప్రకారం, జిల్లా ప్రజా పరిషత్తు లేదా మండల ప్రజా పరిషత్తు యాజమాన్యం క్రింద వున్న బాలుర పాఠశాలల, కో ఎడ్యుకేషను పాఠశాలలు అయితే అయిదు సంవత్సరాలు, ఓరియంటల్ పాఠశాలలు అయితే నాలుగు సంవత్సరాలు, బాలికల పాఠశాలలు అయితే మూడు సంవత్సరాల పాటు పూర్తిగా పనిచేస్తేనే తప్ప అవి సహాయక గ్రాంటు పొందడానికి అర్హత కలిగి వుండవు. వాటి స్థాయి పెంపునకు అనుమతి ఇవ్వడం కూడ పై షరతులకు లోబడి వుంటుంది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి :— 5 సంవత్సరాలు దాటితే కో ఎడ్యుకేషన్ పాఠశాలకి, నాలుగు సంవత్సరాలు దాటితే ఓరియంటల్ పాఠశాలకి అన్నారు. కాని 5, 4, 3 సంవత్సరాలు అయినా గాని ఇంతవరకు గ్రాంటు ఇన్ ఎయిడ్ రానందువలన జిల్లా ప్రజాపరిషత్తుని వాళ్ళయొక్క గ్రాంట్సు నుంచి ఇస్తున్నందువల్ల వాళ్ళ ఫండ్సు తగ్గిపోతున్నాయి. ఏ కార్యక్రమాలు చేపట్టలేని పరిస్థితిలో ఉండి వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారు. అటువంటి పరిస్థితిలో 5, 4, 3 సంవత్సరాలు కంప్లీటు అయినటువంటి పాఠశాలలు ఎన్ని ఉన్నాయి. ఎప్పటిలోగా గ్రాంట్సు ఇన్ ఎయిడ్ ఇస్తారు? కనిగిరి జిల్లా ప్రజాపరిషత్తు గర్ల్సు హైస్కూల్సు 800 మంది స్టూడెంట్స్ ఉన్నారు. మొత్తం 13 మంది స్టాఫ్ ఉన్నారు. 150 మంది, 140 మంది ఒక్కొక్క తరగతిలో ఉండేప్పుడు కనీసం సెక్షన్సు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఆలోచిస్తారు? అంతేకాకుండా మేనేజిమెంటు స్కూల్సు ఉండేవాటికి ఎక్కువ టీచర్సుకి ఇచ్చారు. 60 మంది 30 మంది పిల్లలు ఉన్నా గాని జిల్లా ప్రజాపరిషత్తులకి మాత్రం గ్రాంట్సు ఇన్ ఎయిడ్ పాఠశాలలకు పోస్టులు రావడంలేదు? ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? మేము పోయిన చోట అంతా అడుగుతున్నారు.

శ్రీమతి వై. సీతాదేవి :— 1-9-1985 నాటికి టోటల్ నెంబరు ఎలిజిబుల్ 603. ఎయిడుకి ఎడ్మిట్ అయినవి 429 అని మనవి చేస్తున్నాను. కనిగిరి గరల్సు హైస్కూలు సంగతి చెప్పారు. అది తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. సెక్షన్సు పెంచడానికి కూడ ట్రై చేస్తామని వచ్చే సంవత్సరం లోపల చేస్తామని మనవి చేస్తున్నాను. 1987-88లోని ఎమౌంట్సు ఇప్పుడు రిలీజు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) :— అధ్యక్షా! తెలంగాణా ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలగా ప్రారంభించబడి తరువాత అవి అప్‌గ్రేడ్ అయినవి చాలా ఉన్నవి. ఆ పాఠశాలలు ప్రారంభించి 5 సంవత్సరములు అయినా అక్కడ పోస్టులు శాంక్షన్ లేదు. గ్రాంటులు లేవు. మీ చావు మీరు చావండి అని వదిలేస్తే ఎట్లాగు? అసలే తెలంగాణా ప్రాంతం విద్యలో చాలా వెనుక బడి ఉన్నది. కాబట్టి ప్రభుత్వం పెట్టిన షరతులు ప్రకారం 5 ఏళ్ళు పూర్తి అయిన స్కూల్సుకు పోస్టులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ శాంక్షన్ చేస్తారా ?

శ్రీమతి వై. సీతాదేవి :— ఈ పోస్టుల విషయంలో ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేసారు. దానికి డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, జాయింట్ సెక్రటరీ, ఫైనాన్స్ సభ్యులుగా ఉండి రెవ్యూ చేసి ఎవరైతే ఎలిజిబుల్ అవుతారో వారికి పోస్టులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పోస్టుల కొరకు కమిటీలు వేయలేదు. కమిటీ వేసినది గ్రాంట్ ఇన్ ఎయిడ్ యివ్వడానికి.

శ్రీమతి వై. సీతాదేవి :— ఆ కమిటీవారి రెవ్యూలో పోస్టుల శాంక్షన్ విషయంలో కూడా చర్చించడం జరుగుతుంది. అది అవగానే ఆ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది. ఇపుడు 1988 - 89 సంవత్సరానికి 6 కోట్ల 48 లక్షల రూపాయలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద రిలీజ్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇక్కడ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రశ్న కాదు. స్కూల్సు అప్ గ్రేడు అయినవి 5 సంవత్సరాల తరువాత పోస్టులు యిస్తామన్నారు. వాటిని శాంక్షన్ చేయడానికి దిక్కులేదు.

శ్రీమతి వై. సీతాదేవి :— అది అంతా చర్చలలో ఉంది. దాని మీద తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— రాఘవరెడ్డిగారు చెప్పినట్లు చాలా గ్రామాలలో తెలంగాణాలో 4వ తరగతి నుంచి 5వ తరగతికి అప్‌గ్రేడ్ చేసారు. అట్లా అప్‌గ్రేడ్ చేయడానికి జిల్లా పరిషత్‌వారు సర్‌పంచ్‌ల నుంచి ఒక అఫిడవిట్ తీసుకున్నారు. 5 సంవత్సరాల వరకూ 5వ తరగతికి టీచర్సు అయ్యే జీతాల ఖర్చు గ్రామ పంచాయతీవారే భరిస్తే 5వ తరగతికి

అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఆ విధంగా కొన్ని వందల టీచర్స్‌ను అప్‌గ్రేడ్ చేసారు. కాని గ్రాంట్ ఇన్ ఎయిడ్ రాకపోవడంవల్ల 7వ తరగతి చదివే పిల్లలకు 5వ తరగతి చదివిన టీచర్స్‌ను పెట్టుకున్నారు. 7వ తరగతి ఫెయిల్ అయినవారిని కూడా 5వ తరగతికి టీచర్స్‌గా పెట్టుకుంటున్నారు, మేము గ్రామాలకు పోతే అవమానాలపాలు అవుతున్నాము. ఈ పోస్టుల శాంక్షన్ విషయంలో జిల్లాపరిషత్‌వారు పరిశీలించడం లేదు. ఆ లిస్టులు హైదరాబాదుకు పంపించినా గ్రాంటులు ఏమీ రావడంలేదు. కాబట్టి దీనిమీద ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని జిల్లావారిగా వేస్తే తప్ప ఏమీ ప్రయోజనం లేదు. అసలు ఎన్ని స్కూల్స్ గ్రాంటు ఇన్ ఎయిడ్‌కు ఎలిజిబిలిటీ ఉన్నాయో ఎవరికి తెలియదు. జిల్లా పరిషత్‌వారివద్ద రికార్డులు లేవు. అందువల్ల 5 సంవత్సరాలు అయి అప్‌గ్రేడ్ అయినా ఎయిడ్ యివ్వలేదు. దీనిని వెంటనే పరిష్కారం చేయాలి. దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ యివ్వడానికి పరిశీలనకు ఒక కమిటీ ఉంది. డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, జాయింటు సెక్రటరీ ఫైనాన్స్‌తో ఆ కమిటీ ఏర్పడి ఉంది. 5 సంవత్సరాలు అయిన తరువాత విద్యాశాఖవారు ఏర్పరచిన నిబంధనల ప్రకారం ప్రభుత్వ సహాయం అందుకోవడానికి అర్హతైన పాఠశాలలను ఆ కమిటీవారు రికమెండు చేస్తారు. ఎవరైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5 సంవత్సరాలు పూర్తిచేసారో వారికి యీ గ్రాంటు ఇన్ ఎయిడ్ యివ్వడం జరుగుతుంది. ఇప్పుడు స్పెషల్ టీచర్స్‌ను స్కూల్స్‌లో అప్పాయింటు చేసుకోమని ఆదేశాలు యివ్వడం జరిగింది. 17, 18 వేల మందిని యిప్పటికే అప్పాయింటు చేసుకోవడం జరిగింది. ఈ స్కూల్స్, పోస్టుల శాంక్షన్ విషయంలో నిర్లక్ష్యభావం వహించడం లేదు. ఏమైనా విద్యా సంస్థలు సరిగా నడవాలి. కేవలం ప్రజల డబ్బును వృధాగా ఖర్చు పెట్టడం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— గ్రామ సర్పంచ్‌ల వద్ద నుంచి అప్‌గ్రేడ్ స్కూల్స్ చేసినపుడు పోస్టులు యిస్తామని 5 ఏళ్ళవరకూ గ్రామ పంచాయతీవారే ఆ పోస్టులకు అయ్యే ఖర్చు భరించాలని అఫిడవిట్ తీసుకొని యిపుడు ఆ టీచర్స్ పోస్టులు యివ్వకపోతే ఎట్లాగు ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అప్‌గ్రేడ్ అయి 5 ఏళ్ళు గడిచినా పోస్టులు శాంక్షన్ చేయకపోతే ఎట్లాగు ? గ్రాంటులు ఇవ్వకపోతే ఎట్లాగు ?

శ్రీ ఎన్. టి. రామారావు :— స్పెషల్ గ్రేడ్ టీచర్స్‌ను యిచ్చామని చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ స్పెషల్ గ్రేడు టీచర్స్ అంతా అప్‌గ్రేడు అయినారు. పంచాయతీలలో సింగిల్ టీచర్స్‌ను మాత్రమే యిచ్చారు. హైస్కూల్స్‌లో భాషా పండితులకు ఇచ్చారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— స్కూల్సును అప్‌గ్రేడ్ చేయడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనలను ప్రతీ స్కూల్సులోనూ అనుసరించాలి తప్ప, వారు యిష్టం వచ్చినట్లు చేసుకోవడానికి లేదు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేసినవారికి తప్పకుండా ఎయిడ్ యిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఈ ప్రైమరీ స్కూల్సు, అప్పర్ ప్రయిమరీ స్కూల్సు, తెలంగాణా ప్రాంతంలో చాలా తక్కువ ఉన్నాయి. విద్యలో వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఆ స్కూల్సుకు వెంటనే పోస్టులు శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు చెప్పిన విషయాలు పరిశీలిస్తాను. ఏమైనా వారి నియోజకవర్గంలో వారికి తెలిసింది ఉంటే యిబ్బందులు ఏమైనా ఉంటే వారు ప్రభుత్వానికి అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (హిన్నపేట) :—ఇప్పటివరకూ శ్రీకాకుళం జిల్లాలో రాయలసీమలో జిల్లా పరిషత్ స్కూల్సులో 15 నెలలు నుండి టీచర్సుకు జీతాలు యివ్వలేదు. మంత్రిగారికి యీ విషయం అనేకమారులు యీ సెషన్ స్టార్ట్ అయినప్పటినుంచి చెప్పడం జరిగింది. కొన్ని గ్రాంటు ఇన్ ఎయిడ్‌కు అర్హతగల స్కూల్సు అందులో ఉన్నాయి. తరువాత వరంగల్ జిల్లాలో, తెలంగాణాలో చాలా స్కూల్సుకు గ్రాంటు విషయంలో రిప్రజెంటేషన్సు యిచ్చాము. గ్రాంటు ఇన్ ఎయిడ్ రాలేదు. అందులో 57 ఓరియంటల్ కాలేజెస్ కూడా ఉన్నాయి. వాటికి యివ్వవలసిన డబ్బు రాలేదు. ఓరియంటల్ కాలేజీలో ఎడ్మిషన్సు క్లోజ్ చేయాలని జి.ఓ యిస్యూ చేసారు. ఒక వైపు తెలుగు, సంస్కృత భాషలను పెంపొందించాలని అంటూ విద్యార్థులకు ఎడ్మిషన్సు రాకుండా చేస్తున్నారు. ఈ 57 కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ విడుదల చేస్తారా ? తరువాత ఓరియంటల్ కాలేజీలను క్లోజ్ చేయాలనే జి.ఓ ను రద్దు చేసుకొని వారికి రావలసిన గ్రాంటు ఇన్ ఎయిడ్ యిచ్చేట్లు చూస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద 6 కోట్ల రూపాయలు వెంటనే రిలీజ్ చేస్తున్నాము. ఓరియంటల్ కాలేజీలలో విద్యార్థులు ముగ్గురు ఉంటే టీచర్సు 16 మంది ఉన్నారు. పిల్లలు లేనపుడు యీ కాలేజీలను క్లోజ్ చేయవచ్చును. కాబట్టి జిల్లాకు ఒక ఓరియంటల్ కాలేజీ ఉండాలి. మన సంస్కృతి ప్రాచీన వాఙ్మయాన్ని ఉద్ధరించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—ఓరియంటల్ కాలేజీలలో విద్యార్థుల ఎడ్మిషన్సు క్లోజ్ చేసారు. వందలమంది పిల్లలు అప్లికేషన్సు ఉన్నాయి. స్టూడెంట్సు లేరనేది నిజం కాదు. టీచర్సు ఎక్కువ ఉండే వారిని తీయాలి కాని స్టూడెంట్సు కెరీర్‌ను ఎందుకు నాశనం చేస్తారు ?

శ్రీ ఎన్. టి. రామారావు :—స్టూడెంట్సు ఉంటే ఆ ఇనిస్టిట్యూషన్స్‌ని ఉంచమని చెప్పడం జరుగుతుంది. There isalready Government Order that there should be one Oriental College in each district and i should be viable. Then only it will continue.

డా. యు. వెంకటేశ్వర్లు (బాపట్ల):—ఇప్పుడు మా గుంటూరు జిల్లాలోని జడ్. పి. హైస్కూల్సులో 10 వ తరగతి విద్యార్థుల పాస్ జీరో పెర్సెంటేజ్ వస్తున్నది. అది పిల్లల తప్పుకాదు. తల్లితండ్రుల తప్పుకాదు. మా గుంటూరు జిల్లా హైస్కూల్సులో టీచరు పోస్టులు ఫిలప్ చేయకపోవడం జరుగుతున్నది కొన్ని సబ్జక్టులకు అసలు టీచర్సు లేరు. అందువల్ల విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. అందువల్ల యిప్పుడైన టీచర్సు రిక్రూట్‌మెంటు చేస్తారా ? తరువాత అనేక యాజమాన్యాల క్రింద యీ స్కూల్సు ఉంటున్నాయి. జిల్లా పరిషత్, గవర్నమెంటు స్కూల్సుకు టీచర్సును రిక్రూట్ చేసుకుంటు న్నారు. వీటికి రిక్రూట్‌మెంటు ఒకరి ద్వారానే జరగాలి. ఆ ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం వద్ద ఉందా? అట్లా చేస్తే విద్యావిధానం హెల్దీగా ఉంటుంది.

ఉ. 9-20 శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా! జిల్లా పరిషత్‌లలో వున్న వేకెన్సీలను ఫిలప్ చేయడానికి డి. ఎస్. సి. చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందుకు రూల్స్. గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసి పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌వారు సర్క్యులేట్ చేయడం జరిగింది. ఒకవారు మరో విషయం చెప్పారు. అది మంచి ప్రతిపాదన. టీచర్స్ సర్వీస్ కమీషన్ ఒకటి ఉండని మనవి చేస్తున్నాను.

డాక్టరు యు. వెంకటేశ్వర్లు :— ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది, కాని ఆచరణలోకి వచ్చేసరికి సరిగ్గా ఉండడం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా! స్కూల్ టీచర్ల నియామకం ఇంపార్షియల్‌గా అభ్యర్థుల మెరిట్‌నుబట్టి జరగాలి. లెక్చరర్స్ విషయంలో చేసినట్టుగానే తనవారు, పరవారు అనే భేదం లేకుండా అర్హత గలవారిని టీచర్స్‌గా నియమించడానికి కమిషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— అధ్యక్షా! 4, 5 సంవత్సరాలు కాగానే గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేసే పద్ధతి అదనపు సెక్షన్స్‌కు కూడా వర్తిస్తుందా, లేక కేవలం స్కూల్స్‌కు మాత్రమేనా అన్నది తెలియజేయాలి. ఇక స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి పర్మిషన్‌కోసం ప్రభుత్వానికి వ్రాస్తూనే ఉంటారు, వాటి కండిషన్స్ గురించి డి. ఇ. ఓ. ఎప్పటికప్పుడు సర్టిఫై చేస్తూనే ఉంటారు అలాంటప్పుడు వాటి కండిషన్స్‌ను స్టడీ చేయడానికి ఇంకో కమీషన్‌ను వేయడం ఏమిటి? ఈ కమిషన్ ఎప్పటికి ఈ విషయం తేలుస్తుంది ? కమీషన్ ఫలానా స్కూల్ గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు ఎలిజిబిల్ అని చెపితే ఆ కమీషన్ రిపోర్టు ఇచ్చిన తేదీనుంచి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తారా లేక ఆ స్కూల్ ఎలిజిబిలిటీని ఎటెయిన్ చేసినప్పటినుంచి అంటే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తారా? ఇక మరొక విషయం ఏమిటంటే గుంటూరు జిల్లాలో 8 సంవత్సరాల క్రితం ఎలిజిబిలిటీ ఎటెయిన్ చేసిన 16 జిల్లా పరిషత్ స్కూల్స్ ఉన్నాయి. లోగడ వున్న మినిష్టరుగారికి నేను, జిల్లాపరిషత్ ఛైర్మన్ రిప్రజెంట్ చేశాము. ఆయన

కమిటీ ద్వారా వెరిఫై చేయించి గ్రాంట్ రిలీజ్ చేస్తామన్నారు. రెండేళ్లు దాటిపోయింది, వాటి సంగతి ఏమిటో తెలియదు. ఈ రకంగా సంవత్సరాలు తరబడి గడిచి పోతుంది. కమిటీ పేరుతో కాలయాపన చేయడం మంచిది కాదు. జిల్లా పరిషత్‌లు వాటిని మెయింటెయిన్ చేయలేక పోతున్నాయి. అందువల్ల ఎలిజిబిలిటీని ఎటెయిన్ చేసిన స్కూల్స్‌కు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం గ్రాంట్ రిలీజ్ చేసే విధంగా ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి:— వారు చెప్పింది ఎకడమిక్ ఇయర్‌లో పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇక గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎడిషనల్ సెక్షన్స్‌కు కూడా వర్తిస్తుందని మనవి చేస్తున్నాను. మేము రికగ్నైయిజ్ చేసిన వాటికి 1987-88 లో కంప్లీట్‌గా పే చేశాము. ఇక 1988-89లో ఋటుకు 2 జి.ఓ.లు ఇష్యూ చేయడం జరిగింది, 10 రోజుల్లో డిస్బర్స్‌మెంట్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు: — జి.ఓ. ఎప్పుడైనా రిలీజ్ చేయవచ్చు. కాని గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఆ స్కూల్స్ ఎలిజిబిలిటీ ఎటెయిన్ చేసినప్పటినుంచి, అంటే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తున్నారా?

శ్రీమతి వై. సీతాదేవి: — డేట్ ఆఫ్ ఎలిజిబిలిటీ నుంచి పేమెంట్ చేయడం జరుగుతుంది.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి): — అధ్యక్షా! రాయలసీమ జిల్లాలలో కాప్స్ ఫండ్‌తో కట్టిన జడ్.పి. స్కూల్స్ చాలా ఉన్నాయి. ఈ హైస్కూల్స్‌తో లబ్ధి పొందినవారు లేరు. గ్రామస్థులు తలా ఇంత డబ్బు వేసుకొని కాప్స్‌ఫండ్ కట్టి స్కూల్స్ స్టార్ట్ చేసి జిల్లా పరిషత్‌కు హేండోవర్ చేశారు. స్కూల్స్ స్టార్ట్ చేసి 7 సంవత్సరాలైనా ఇప్పటివరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేయలేదు. గత సంవత్సరము ముద్దు కృష్ణమనాయుడుగారు విద్యా మంత్రిగా ఉండగా 7 సంవత్సరాలు దాటిన స్కూల్స్‌ను గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేస్తామని కన్సల్టేటివ్ కమిటీలో చెప్పారు. కాని ఈనాటి వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లభించని స్కూల్స్ చాలా ఉన్నాయి. అంతే కాకుండా హైస్కూల్స్‌లో స్పెషల్ టీచర్స్‌ను అపాయింట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఏ హైస్కూల్‌లో కూడా స్పెషల్ టీచర్స్‌ను అపాయింట్ చేయలేదు. సింగల్ టీచర్ ఉన్నచోట్ల స్పెషల్ టీచర్స్‌ను అపాయింట్ చేసారు తప్ప టీచర్స్ తక్కువ ఉన్న హైస్కూల్స్‌లో టీచర్లను నియమించలేదు, గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్‌కాని స్కూల్స్‌లో టీచర్స్‌ను నియమించడానికి అవకాశం ఇవ్వాలి. ఆ ప్రతిపాదన ఏమైనా ఉందా? చాలా స్కూల్స్‌లో టీచర్స్ లేక పిల్లలు పాడై పోతున్నారు, పరీక్షలలో పాస్‌కాని పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే స్కూల్స్‌కు గ్రాంట్-ఇన్-ఎయిడ్ టీచర్స్‌ను నియమించేట్టు చేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు :— కార్పస్ ఫండ్ విషయంలో రాయలసీమకు రాయితీలు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక అన్ని అర్హతలు వున్న ప్రైవేటు స్కూల్స్‌కు తప్పకుండా గ్రాంట్-ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరుగుతుంది. విద్యా విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధ తీసుకొంటుంది, దీనిని అనుమానించవలసిన అవసరం లేదు. ఇప్పుడు ఎట్లాగూ సెలవులు వస్తున్నాయి. స్కూల్స్ తిరిగి ఓపెన్ చేయడానికి జూన్ అవుతుంది. కాబట్టి ఈ వ్యవధిలో ప్రభుత్వ విధానాలు ఆలోచించి ఎన్ని ఖాళీలు ఉన్నాయో వాటిని భర్తీ చేయడానికి నేను ప్రత్యేకమైన కృషిచేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :— అధ్యక్షా! నేను మాట్లాడుతున్నది ప్రైవేటు స్కూళ్ల విషయం కాదు, జిల్లా పరిషత్ స్కూళ్ల విషయం అడుగుతున్నాను. 5 సంవత్సరాలు దాటిన జిల్లా పరిషత్ స్కూల్స్‌ను కూడా గ్రాంటు-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేయలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— అర్హతను బట్టి చేస్తామని ముందే మనవిచేశాను.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :— ఇంకా అర్హతలు ఏమిటి? జిల్లా పరిషత్ స్కూల్స్‌కు ఇవ్వాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— జిల్లా పరిషత్ స్కూల్స్‌ను కూడా చక్కగా నడిపేటట్టు ప్రభుత్వం చూడాలిగా మరి. వారి సూచనలు గమనించడం జరుగుతుంది.

శ్రీ బి. హనుమంతు (పాలేరు) :— అధ్యక్షా! ఖమ్మం జిల్లాలోని హైస్కూల్సు వారు 5 సంవత్సరాల తరువాత 12½ వేలు గ్రాంటు-ఇన్-ఎయిడ్ కట్టించుకొని ఇంతవరకు టీచర్స్‌ను వేయలేదు. ఉదాహరణకు బానాపురం, పెదమండలం స్కూల్స్‌లో ఒక్క టీచర్ లేదు. పేరెంట్స్-కం-టీచర్స్ పేరుమీద ఐదుగురు టీచర్స్‌ను పెట్టి నడిపిస్తున్నారు. అలాంటి చోట్ల ఎప్పటికి పోస్టులు భర్తీ చేస్తారో చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:—ఈ ఎకడమిక్ ఇయర్‌లోపల భర్తీ చేయడం జరుగుతుందని ఖచ్చితంగా చెపుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— విజయనగరం జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా సుమారు 600 టీచర్ల పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని ఫిలప్ చేయడానికి ప్రభుత్వం పర్మిషన్ కూడా ఇస్తే రెండు సార్లు రిటెన్ టెస్టు అయిన కూడా వాటిని ఫిలప్ చేయకుండా ఉండడానికి కారణం ఏమిటి? ఆ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీమతి వై. సీతాదేవి :—విజయనగరం జిల్లా విషయం చెప్పడం జరిగింది. సర్వీస్ కమిషన్ ఫిలప్ చేయడానికి కోర్టులో స్టే వచ్చింది. అందువల్ల నిలుపుదల చేయవలసివచ్చింది. స్టే వెకేట్ కాగానే తగినచర్యలు తీసుకొంటాము.

## కొండపల్లి సమీపాన కలర్ పిక్చర్ ట్యూబ్ పరిశ్రమ

165—

*10663—సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి, ఎం. రామకిషన్‌రావు (ఖమ్మం), ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ), పి. రామయ్య (నిడుమోలు) :— ముఖ్యమంత్రి, దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, కొండపల్లి సమీపాన కలర్ పిక్చర్ ట్యూబ్ పరిశ్రమ ప్రారంభించటానికేదైనా ప్రతిపాదన కలదా;

(ఆ) దానికి అనుమతి నిమిత్తం కేంద్రప్రభుత్వాన్ని కోరినారా; ఐనచో, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలోనున్నది?

Minister for Small Industries (Sri Basheerudin Babu Khan) :—
(a) Yes Sir,

(b) Recently Government of India have conveyed that taking into consideration the overall assessment of the Project Proposal, it was not possible for the Government of India to accede to the request of the Andhra Pradesh Electronics Development Corporation to issue licence for their proposal. However, Government of India extended an opportunity to Andhra Pradesh Electronics Development Corporation to make a representation before a final decision is taken. Accordingly, the Corporation has made a detailed representation to Department of Electronics, Ministry of Industry, Government of India. The matter is presently under consideration of the Government of India.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రాజెక్టు వస్తే రూ150. కోట్లవరకు ఉత్పత్తి జరగవలసి ఉండింది. అయితే అసలు ఏ కారణంవల్ల మొదట గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ పరిశ్రమను ప్రారంభించడానికి వీలులేదని అన్నది? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక పోవడంవల్ల సాధ్యం కాదనడం జరిగిందా? కారణం ఏమిటి? ఆ పరిశ్రమ రావడానికి మీరు ఏవిధమైన ప్రయత్నం చేశారు?

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అందువల్ల తిరుపతిలో 500 ఎకరాలు, కృష్ణా జిల్లాలోని గన్నవరంలో సుమారు 300, 400 ఎకరాలు, అదేవిధంగా ఇబ్రహీంపట్నంలోనూ, వరంగల్‌లోను, హైదరాబాదులోను ఎలక్ట్రానిక్ పరిశ్రమ అభివృద్ధికోసం కొంత స్థలం కేటాయించడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిపార్టుమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ వారిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారి తరపున 1983లోనే ఈ విషయంలో ప్రస్తావించడం జరిగింది. దాని తరువాత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇండెంట్ పెట్టేంతవరకు ఇతర రాష్ట్రాలవారు ఎవరికి

9-30.a m. కూడా అనుమతించడం జరగలేదు. లెటర్ ఆఫ్ ఇంటెంట్ వారు ఇవ్వలేదు. ఇంచుమించుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా మొదటి సారిగా దీనికి ప్రాధాన్యతగా తీసుకుని అప్లికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. దాని తరువాత దురదృష్టం ఏమిటంటే, మనకు ఇవ్వకుండానే కొన్ని స్టేట్లకు ఇవ్వడం కూడా జరిగిందని యీ సందర్భంగా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ స్టేట్‌లో, మనం పెట్టిన తరువాత, వారు అప్లికేషన్ పెట్టినా వారికి ఒక సంస్థకు ఇవ్వడం జరిగింది. క్లియర్ చేశారు. దాని తరువాత పంజాబ్‌లో 'జెసిక్' అనేదానికి 78.75 మిలియన్ల కెపాసిటీతో వారికి సప్లయి చేశారు. అదే విధంగా ఇంకా ఉత్తరప్రదేశ్‌లో ఒకటి కాకుండా రెండవసారి మళ్లీ 'సంప్టాన్' గజియాబాద్‌లో, .50 కెపాసిటీతో సప్లయి చేసారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికి క్లియర్ కాలేదని మనవి చేస్తున్నాను. దీనికి ప్రత్యేకంగా నేను ప్రధానమంత్రిగారికి జనవరిలో ఉత్తరం వ్రాసాను; ఆగస్టులో కూడా వ్రాసాను. కాపీ కూడా నా దగ్గర ఉన్నది. తమరు చూస్తానంటే చూడవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘునరెడ్డి :—ఏ కారణాలు చెప్పి కాదన్నారు? ఏ కారణాలు వారు చెప్పుతున్నారు....

శ్రీ ఎన్. టి. రామారావు :—దీనిలో నో రీజన్స్ వర్ మెన్షన్డ్. నేను వారిని పర్సనల్‌గా కలుసుకున్నాను. తప్పకుండా ఇవ్వాలని కోరడం జరిగింది. అప్లికేషను పెట్టుకున్నాము. అశతో వారిని చూశాము. ప్రమోటర్‌గా ఎ.పి.ఐ. డి.సి. పెట్టింది. కో ప్రమోటర్‌గా 'ఫిలిప్స్' హాలండ్‌వారు పెట్టారు. జగత్ విఖ్యాతి అయిన సంస్థ దీంట్లో ఏ విధంగానూ అనుమానించడానికి ఆస్కారం లేదు. అది ఉంటే ఇంటర్‌నేషనల్‌గా పేరు వస్తుందనే భావంతో మేము చేశాము. దయచేసి ఇవ్వండని పర్సనల్‌గా ప్రాధేయ పూర్వకంగా అడగడం జరిగింది. వారు ఏమీ మా డిపార్టుమెంటులో అయింది. కేబినెట్‌లో మంత్రులందరూ ఆలోచిస్తున్నారు స్వయంగా వారు చెప్పడం జరిగింది. ఇన్ని క్వాలిఫికేషన్స్ ఉన్నప్పటికి, ఇది రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడునటువంటిది. ఎందుకు యీ విధంగా అన్యాయం చేయబడింది అంటే 'లోగుట్టు పరమేశ్వరునికి ఎరుక' ఈ విషయంలో గౌరవ సభ్యులు ఒక రిజల్యూషన్‌ను తయారు చేసి, ఇది మనకు ఇవ్వాలని చెప్పండి? మనం పంపిస్తాము. ఇతర రాష్ట్రాలకు మాత్రం ఇస్తున్నారు. ఒక రాష్ట్రంలో రెండు కూడా(ఉత్తరప్రదేశ్‌లో) ఇచ్చారు. మనందరికి రాష్ట్రాభివృద్ధి మీద ఆదర్శం ఉన్నది. మనకు ధ్యేయం కూడా ఉన్నది. గౌరవ సభ తమ అధ్యక్షతన ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసి రాష్ట్రాభివృద్ధిని చూడండని - మీరు అడగాలని మనవి చేస్తున్నాను.

## నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పనులలో సిమెంటు దుర్వినియోగం

166—

*10005—సర్వశ్రీ వి. శ్రీరాములు, సిహెచ్. విద్యాసాగరరావు, బద్దం బాల్ రెడ్డి, అర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట), ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్), ఎన్. ఇంద్రసేనారెడ్డి, ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్), వి. జయపాల్ (పరకాల్) :—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సిమెంట్ లైనింగ్ పనులలో పెద్ద పరిమాణంలో సిమెంట్ దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు; దుర్వినియోగం చేసిన సిమెంటు పరిమాణమెంత;

(ఇ) అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య యేమి?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి) :—(అ) అవునండీ.

(ఆ) సిమెంట్ దుర్వినియోగానికి ఈ క్రింది అధికారులు బాధ్యులు:—

1. శ్రీ జి. వి. సుబ్బారావు,
   ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
2. శ్రీ మహమ్మద్ సిరాజుద్దీన్,
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
3. శ్రీ కె. వి. రమణరావు,
   అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
4. శ్రీ. రాజేంద్రప్రసాద్,
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
5. శ్రీ బి. సత్యం,
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
6. శ్రీ గోపాలకృష్ణ,
   అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
7. శ్రీ శ్రీరామగుప్త,
   ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
8. శ్రీ సి. వీరభద్రాచారి,
   కేర్ టేకర్.

100 మెట్రిక్ టన్నుల మేరకు సిమెంట్ దుర్వినియోగమయింది.

(సి) ఈ క్రింది ముగ్గురు అధికారులు ఈ దుర్వినియోగానికి నేరుగా బాధ్యులై నందున వారిపైన శాఖీయ విచారణ పెండింగులో ఉండగా వారిని సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది:

1. శ్రీ జి. వి. సుబ్బారావు,
 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

2. శ్రీ మహమ్మద్ సిరాజుద్దీన్,
 డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

3. శ్రీ కె. వి. రమణరావు,
 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

1963, ఆంధ్రప్రదేశ్ సివిల్ ఉద్యోగుల సి.ఎస్ (సి సి ఎ) నియమావళి క్రింద శాఖీయ విచారణ జరపాలని ఉద్దేశించడమైనది. ఉత్తర్వులను త్వరలో జారీ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి (శ్యాంపేట) :—అల్‌రెడీ దీనిపై సభా కమిటీని వేయడం జరిగింది. మళ్ళీ మీరు ఆ క్వశ్చన్‌ను ఏక్సెప్టు చేశారు.

శ్రీ వి. శ్రీరాములు :—మీరు అట్లా అనవద్దు. పెద్ద మనుషులు, మీరు అట్లా అంటే ఎట్లా? అధ్యక్షా, యీ దుర్వినియోగం ఏ సంవత్సరంలో జరిగింది? మీరు ఏమో 8 మంది అధికారులు బాధ్యులు అంటూ కేవలం ముగ్గురిని మాత్రమే సస్పెండ్ చేయడం జరిగింది. కారణం ఏమిటి? రెండవది 100 మిలియన్ టన్నులు దుర్వినియోగం జరిగింది. డబ్బు సుమారు ఒక లక్షా యాభై వేలు వరకు ఉంటుంది. రికవరీ స్టెప్స్ ఏమీ తీసుకున్నారు. ఈ దుర్వినియోగం ఏ సంవత్సరంలో జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు మీరు తీసుకున్న చర్య ఏమిటి? డిటేలుగా చెప్పండి? రికవరీ విషయంలో మొత్తం 8 మందిలో ముగ్గురిని సస్పెండు చేయడానికి కారణం ఏమిటి? వీరందరి పేర్లు కూడా వ్రాయడం జరిగింది. డైరెక్టుగా ఇండైరెక్టుగా బాధ్యులు కాదా? వారిని ఎందుకు మీరు సస్పెండ్ చేయలేదు. ఎందుకు ఏక్షన్ తీసుకోలేదు?

శ్రీ జి. నాగిరెడ్డి :—ఈ విషయంలో మూడు రకాలుగా విచారణలు జరిగాయి. ఒకటి శాఖాపరమైన విచారణ, శాఖాపరమైన విచారణ ప్రకారం 3 గ్గురు ఉద్యోగస్తుల పేర్లు పేర్కొన్నారు. డైరెక్టుగా కారకులు అని చెప్పడం జరిగింది. ఆ తరువాత దీన్ని సిబిసిఐడి ఎంక్వయిరీ చేస్తున్నారు. నివేదిక ఇంకా రావలసి ఉంది. యీ లోపుగా సభ్యులు దీన్ని సభలో ప్రస్తావించడం, ఆ రోజుల్లో హౌసు కమిటీ కూడా వేయడం జరిగింది. డా॥ యు. వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన ఆ సభా సంఘం కూడా ఒక నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ప్రకారం కూడా పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు డైరెక్టుగా

రెస్పాన్సిబుల్ అని, 5 మంది పరోక్షంగా కారకులని చెప్పడం జరిగింది. వీరి మీద డిపార్టుమెంటల్‌గా ఎంక్వయిరీ జరిపించాలని సభా సంఘం తమ నివేదికలో పేర్కొన్నది. ఇప్పుడు డిపార్టుమెంటల్ ఎంక్వయిరీకి, ఎంక్వయిరీ ఆఫీసర్‌ను నియమిస్తూ, ఉత్తర్వులు వెయ్యబడ్డాయి. ఆ పైలు సర్క్యులేషన్‌లో ఉన్నది. తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీరాములు :— రికవరీ విషయం చెప్పలేదు. ఇంకా డిలే కావడానికి కారణం ఏమిటి? 130 మిలియన్ల టన్నులు దుర్వినియోగం అయితే, 100 అని ఒప్పుకున్నారు. ....

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— మినిస్టరుగారు సమగ్రమైన సమాధానం చెప్పాలి. కేసు, సివిల్ నేచరా? క్రిమినల్ నేచరా? మంత్రి గారు చెప్పితే బాగుంటుంది. డిఫైన్ చేయండి? Let them define.

Mr. Speaker :—Misappropriation is always a criminal offence.

Sri Ch. Vidhyasagar Rao :—He has not initiated any criminal proceedings. He has not suspended them. సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు పెట్టాలి?

శ్రీ జి. నాగిరెడ్డి :— హౌసు కమిటి రిపోర్టులో ముగ్గురి మీదనే తీవ్రంగా ఆరోపణలు ఉన్నాయి. వారిని సస్పెండు చేయడం జరిగింది. 5 మంది పైన ఎంక్వయిరీ ఆఫీసరు ఎప్పాయింట్ చేశాము. ఎంక్వయిరీ అయిన తరువాత వారి మీద కూడా తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాము. ఈ రికవరీ విషయంలో ఎవరు ఎంతెంత దుర్వినియోగం చేశారో, పూర్తిగా రిపోర్టు వచ్చాక రికవరీ చేయడంలో వెనుకకుపోము. తప్పకుండా రికవరీ చేస్తామని సభా దృష్టికి తెస్తూ సిబిసిఐడి ఎంక్వయిరీ రిపోర్టు వచ్చాక ఏక్షన్ తీసుకుంటాము.

## బౌద్ధ కేంద్రాలను కలుపుట

167—

* 10533 — సర్వశ్రీ ఎస్. వేణు గోపాలాచారి (నిర్మల్), ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు), కె. అరెన్న (సంతనూతలపాడు), సి. రామచంద్రారెడ్డి (అదిలాబాదు) :— చిన్న తరహా పరిశ్రమలు మరియు పర్యటన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) జపానువారు ఇవ్వజూపిన 30కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ లోని బౌద్ధ కేంద్రాలన్నింటినీ అనగా అమరావతి, జగ్గయ్యపేట, నాగార్జున సాగర్‌లను కలుపుటకు మరియు వాటిని అభివృద్ధి చేయుటకు సవివరమైన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వము తయారు చేసిందా ;

(ఆ) బౌద్ధ కేంద్రాలను అభివృద్ధిచేయుటానికి అట్టిపథకాన్ని భారత ప్రభుత్వము బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో చేపట్టినదా ;

(ఇ) ఐనచో, ఆంధ్రప్రదేశ్‌లో సదరు పథకానికి భారత ప్రభుత్వపు ప్రతిస్పందన ఏమి?

Minister for Tourism (Sri Basheeruddin Babu Khan) :— (a) Yes, Sir.

(b) The matter does not relate to Government of Andhra Pradesh.

(c) The matter is pending with the Government of India and reply is awaited.

శ్రీ కె. అదెన్న :— అధ్యక్షా, బౌద్ధ కేంద్రాలు మన రాష్ట్రంలో టూరిస్టులు సందర్శించడానికి లింకు రోడ్లుగాని, నేషనల్ హైవేస్‌గాని ఏవీ కలుపడానికి సరైన మార్గాలు, రవాణా సదుపాయాలు లేని కారణంగా టూరిస్టులను ఎట్రాక్టు చేయలేకపోతున్న మాట వాస్తవమా? 90 కోట్ల రూపాయలు జపాన్ వారు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో చేయాల్సింది, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో మాత్రమే అమలు చేయడం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడానికి గల కారణాలు
9-40 a.m. ఏమిటి? తరువాత, కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము అంటున్నారు. ఆ వివరాలను మంత్రిగారు సభా సమక్షంలో వుంచుతారా?

Sri Bashiruddin Babukhan :— The Tourism Department Government of Andhra Pradesh has sent the following proposals to the Government of India Tourism Department for the development of Buddhist Centres as per the scheme proposed by the Japanese Government. Phase-I Nagarajunasagar, Nalgonda Rs 267-50 lakhs; Amaravathi, Guntur Rs. 34.50 lakhs; Sankavaram, Visakhapatnam Rs. 21-50 lakhs; Guntupalli, West Godavari Rs 34.50 Chandavaram, Prakasam Rs. 25.50 lakhs. Phase-II Salihundam, Srikakulam Rs 19.50 lakhs; Nelakondapalli, Khammam Rs. 10.50 lakhs; Bavikonda, Visakhapatnam Rs. 10.50 lakhs; Battiprolu, Guntur Rs. 16.50 lakhs; Ramathirtham, Vizianagaram Rs. 16.50 lakhs: Gantasala, Krishna Rs. 16 50 lakhs; Phanigiri, Nalgonda Rs. 19.50 lakhs; Jaggayyapeta, Krishna Rs. 19 50 lakhs, Mangamarripeta, Visakhapatnam Rs. 10-50 lakhs. Total cost of infrastructure facilities Rs 523.00 lakhs; Development of roads for above place Rs. 4,626.50 lakhs; Total cost of tourist publicity Rs. 27.00 lakhs. Altogether Rs. 5,176.50 lakhs. All these schemes to be financed by the Government of Japan.

## నర్సంపేట నియోజకవర్గంలో మెదడువాపు తదితర వ్యాధులు

168—

* 10072- (జె)—సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణ గుట్ట), ఎం. ఓంకార్ (నరసంపేట), యు. సాంబయ్య (నేరెళ్ళ) :—ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) వరంగల్లు జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలోని గురజాల, తిమ్మంపేట, మాదన్నపేట, కోనాపురం మరియు అనేక ఇతర గ్రామాలలో మెదడువాపు, కలరా, గ్యాస్ట్రో ఎంటైరిటీస్‌లవల్ల అనేకమంది బాధ పడుతున్న విషయం, కొందరు ప్రాణాలు కోల్పోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమి?

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డాక్టరు పి. సుబ్బారెడ్డి) :— (అ) 1988, జూన్, జులై, ఆగస్టు మాసాలలో నర్సంపేట నియోజక వర్గంలోని గురజాల, తిమ్మంపేట, మాదన్నపేట, కోనాపురం గ్రామాలలో కలరా కేసులుగాని, కలరావల్ల మరణించిన కేసులుగాని ఏవీలేవు. ఖానాపూర్ గ్రామంలో మాత్రం నలుగురు గ్యాస్ట్రో ఎంటైరిటిసువ్యాధికి గురి అయ్యారు. కాని ఎవరూ చనిపోలేదు. మిగిలిన మూడు గ్రామాలలో ఆ వ్యాధి సోకిన కేసులుగాని, మరణించిన కేసులుగాని లేవు.

మెదడువాపు వ్యాధి అని మొదట అనుమానించిన కేసులకు సంబంధించి మాదన్నపేట మినహా పైన తెలిపిన ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్కరు ఆ వ్యాధికి గురైనట్లు తెలిసింది. అయితే ఎవరూ చనిపోలేదు. దరిమిలా జరిపిన సెరోలాజికల్ పరీక్షలలో అది మెదడువాపు వ్యాధి కాదని నిర్ధారణ అయింది. నర్సంపేట నియోజక వర్గంలోని గ్రామాలకు సంబంధించి పరిస్థితి ఈ క్రింది విధంగా వుంది :

| గాస్ట్రో ఎంటైరిటీసు | కలరా | ఇతర వ్యాధులు |
|---|---|---|
| వ్యాధి సోకిన కేసులు 46 | వ్యాధిసోకిన కేసులు 1 | సోకిన కేసులు 7 |
| మరణించిన కేసులు 7 | మరణించిన కేసులు ఏమీలేవు | మరణించిన కేసులు 2 |

(ఆ) ఈ క్రింది నియంత్రణ చర్యలను తీసుకోవడం జరిగింది. కేసులను కనుగొనడానికి పరిశీలన బృందాలను ఏర్పాటు చేయడం, దోమల నిర్మూలన, వ్యాధి నివారణ చర్యలక్రింద క్లోరిన్ చల్లడం, వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడం, పర్యవేక్షణ జరపడం, ప్రభుత్వ జనరలు ఆసుపత్రులకు కేసులను తరలించడం, ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజెప్పడం, పైరాథరమ్ జల్లడం, బి. హెచ్. సి. చల్లడం, మలాథియన్ పొగవదలడం మొదలైనవి.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! వారు మొదట మెదడు వాపు వ్యాధి సోకలేదని జవాబు యిచ్చారు. తీసుకున్న చర్యలను గురించి చెప్పారు. వాస్తవానికి ఆ రోజు ఆ మొత్తం ప్రాంతం అంతా అట్టుడికినట్లు వుడికింది. జిల్లా ప్రజా పరిషత్తు సమావేశంలో కూడా ఈ విషయం తెలియజేయడం జరిగింది. మెదడువాపు వ్యాధి సోకిన మాట, చచ్చిపోయిన మాట నిజం.

సమాధానం సరిగా లేదని విన్నవించుకుంటున్నాను. జరిగిపోయింది చాలా కాలం క్రింద. మెదడు వాపు వ్యాధి నిరోధానికి ఆయుర్వేదంలో, హోమియోపతిలో కొన్ని ప్రివెంటివ్ మెడిసన్స్ వున్నట్లు చాలా మంది చెబుతున్నారు. మీ దృష్టికి వచ్చిందా? చర్యలు తీసుకుంటరా? రెండు-కలరాకు, గాస్ట్రో ఎంటిరైటిస్‌కు వున్న తేడా మాకు, జనానికి అర్థం కావడంలేదు. ఇది పెద్ద ఎత్తున పిరియాడికల్‌గా వస్తున్నది. వీటి గురించి నివారణ చర్యలు ఇంతవరకు తీసుకోలేదు. ఇప్పుడు తీసుకుంటారా? మసూచికం కూడా విస్తారంగా పెరిగిపోతున్నది. అది చిన్న తల్లి అంటున్నప్పటికీ, పెద్ద తల్లి మాదిరిగా పెద్ద పొక్కులు వచ్చి మచ్చలు పడుతున్నాయి. వీటన్నింటి నివారణకు చర్యలు తీసుకుంటారా?

డాక్టర్ పి. సుబ్బయ్య :— సభ్యులు సూచించిన సూచన ప్రకారం ఆయుర్వేద, యునానీ మందుల విషయంలో గత రెండు, మూడు సంవత్సరాలుగా కొన్ని కేసుల విషయంలో ప్రయోగించడం జరిగింది. ఇప్పుడు కూడా వారు చెప్పిన విషయం పరిశీలించి ఎంతవరకు పనిచేస్తాయనేది ప్రయోగాత్మకంగా పరిశీలించడం జరుగుతుందని, అదే రకంగా ప్రివెంటివ్ యాస్‌పెక్ట్స్ విషయంలో ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— దీన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలి. ఒకటి రెండు కేసుల విషయం కాకుండా, జనరల్‌గా చేపట్టాలి.

## ఎండిపోయిన చెరువులను, ఏరులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు

169—

*10409—సర్వశ్రీ వి. వెంకట రెడ్డి, (కంభం) ఎం. కాశిరెడ్డి :—చిన్నతరహా సాగునీటి శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎండిపోయిన లేక ఇంకిపోయిన 'ఏటి', 'ఊట' కాలువలను పునరుజ్జీవింపజేయడానికి ప్రభుత్వం యేదేని పథకాన్ని ప్రవేశపెట్టనున్నదా;

(ఆ) రాష్ట్రంలో ఎక్కడైనా ఈ పద్ధతి ప్రయోగం చేయబడినదా?

శ్రీ జి. నాగిరెడ్డి :—(అ) అవునండి.

(ఆ) అవునండి. ప్రస్తుతానికి మన రాష్ట్రంలోని అనంతపురం, విశాఖపట్టణం, నిజామాబాద్ జిల్లాలలో ప్రయోగాత్మక ప్రతిపాదికపై 9 సబ్ సర్ఫేస్ డ్యాములను రూ. 27.11 లక్షలలో అంచనా ఖర్చుతో నిర్మించడం జరిగినది.

శ్రీ యం. కాశిరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన మూడు జిల్లాలే కాకుండా కరువు జిల్లా అయిన ప్రకాశం జిల్లాలో సబ్ సర్ఫేస్ డ్యామ్స్ కట్టే విధానం అమలుపరుస్తారా? హనుమంతునిపాడు మండలం అనేది ప్రకాశం జిల్లాలో వుంది. మొత్తం మండలం అంతా యిసుక మేట వేసింది. అక్కడ చెరువులకు నీరు వచ్చిన తరువాత రెండు, మూడు రోజుల్లోనే యింకిపోయే పరిస్థితి వుంది. గ్రౌండ్‌లో డ్యామ్సు కట్టి వాటర్ లీకేజ్ కాకుండా చేసే పథకం ఆ మండలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారా? రెండు-పాలేరు, మన్నేరు, మల్లేరు, గుండ్లకమ్మ నదుల్లో యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ ద్వారా, ఎండిపోయిన నదుల్లో యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ ద్వారా నీటి పథకాలను విస్తరింపజేసి కరువు జిల్లాను ఆదుకుంటారా?

శ్రీ జి. నాగిరెడ్డి :—అధ్యక్షా, పైన పేర్కొన్న మూడు జిల్లాలలో సబ్ సర్ఫేస్ డ్యామ్సును, క్రొత్తగా వచ్చింది కనుక కేవలం ఎక్స్‌పెరిమెంటల్‌గా తీసుకోవడం జరిగింది. మిగతా జిల్లాలకు కూడా, ఎప్పుడు ఏ విధంగా సఫలీకృతం అవుతుందో ఆ రిజల్టును బట్టి మిగతా జిల్లాలకు కూడా విస్తరింపజేయాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది. ఇన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ గురించి సభ్యులు అడిగారు. చాలా జిల్లాలలో యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ క్రింద యింకిపోయిన, లేదా ఎండిపోయిన ఏటి కాల్వలకు పునరుజ్జీవనం యివ్వడానికి, యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్‌ను త్రవ్వి, అందులో నుండి ఎత్తిపోతల పథకాల ద్వారా 6,400 ఎకరాలకు నీరు యివ్వడం జరిగింది. సభ్యులు సూచించినటువంటి గుండ్లకమ్మ, పాలేరు వంటి ప్రకాశం జిల్లాకు సంబంధించిన నదులకు, యిసుక వున్న ప్రదేశాల్లో, భూగర్భ జల వనరులు లభించే చోట్ల తప్పకుండా యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ త్రవ్వడం, తద్వారా ఎండిపోయిన ఏటి కాల్వలకు తప్పకుండా పునరుజ్జీవనం యిస్తామని మనవి చేస్తున్నాను. హనుమంతునిపాడు మండలం విషయంలో ఇసుక డెప్త్ 7 మీటర్లు వుండాలని మనవి చేస్తున్నాను.

## అద్దంకిలోని జూనియర్ కళాశాలలో నిధుల దుర్వినియోగం

170—

*10417—శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— విద్యాశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30 లక్షల రూపాయల మేరకు కుంభకోణాలు జరిగినట్లు ఆరోపిస్తూ ఫిర్యాదు లేవైనా చేశారా;

(ఆ) ఐనచో, అంటుపై తీసుకున్న చర్య యేమి?

శ్రీమతి వై. సీతాదేవి :—(అ) అవునండి.

(ఆ) గుంటూరులోని ఉన్నత విద్యా శాఖ రీజనలు జాయింటు డైరెక్టరు, నెల్లూరులోని జిల్లా నిఘా అధికారి ఈ విషయంపై విచారణ జరిపారు. ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలోని అకౌంట్సు ఆఫీసరు కళాశాల అకౌంట్లను కూడ ఆడిటు చేశారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఈ విచారణలలో వెల్లడికాలేదు.

శ్రీ సి హెచ్. జయరాంబాబు :—అధ్యక్షా, ఈ విచారణ ఏ తారీకున జరిగింది? ఫిర్యాదు ఏ తారీకు అందింది. ప్రిన్సిపాల్‌గా వున్న వ్యక్తి ఎవరు? అతను రిటైర్ కావడం జరిగిందా?

శ్రీమతి వై. సీతాదేవి :—ఫిర్యాదు జరిగినప్పుడు, ప్రిన్సిపాల్‌గా శ్రీహరి అనే వ్యక్తి వున్నారు. కంప్లెయింట్ చేసిన వ్యక్తి పేరు శ్రీ సి హెచ్. పి. అవదాని, గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో టైపిస్టు. 44 ఎలిగేషన్స్‌తో పిటిషన్ పెట్టడం జరిగింది. పిటిషన్ మోంగర్ అని నివేదికలో వెల్లడి అయింది.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :—అధ్యక్షా, ఇది రూ. 30 లక్షలకు సంబంధించిన కుంభకోణం.

శ్రీమతి వై. సీతాదేవి :—ఇందులో రూ. 30 లక్షల కుంభకోణం లేదండీ.

## స్వల్పవ్యవధిప్రశ్న—వాగ్రూప సమాధానములు.

## ముద్దనూరు వద్ద సూపర్ థర్మల్ స్టేషన్లు

170-ఎ—

స్వ. వ్య. ప్ర. నెం. 11060-ఎక్స్. శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజేరి), సర్వశ్రీ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం), వి. రాంభూపాల్ చౌదరి, ఆర్. చెంగారెడ్డి (నగరి), మహమ్మద్ జానీ, జె. సి. దివాకర్‌రెడ్డి, జి. ప్రతాపరెడ్డి (ఆళ్లగడ్డ), డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):— గౌరవనీయులైన ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ముద్దనూరులోని ముద్దనూరు సూపర్ థర్మల్ స్టేషన్లకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంస్థల నుండి ఏదేని సహాయాన్ని కోరుతున్నదా?

(ఆ) థర్మల్ స్టేషన్లను పూర్తిచేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది?

ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎం. రాజయ్య):— (అ) అవునండీ. ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి ఆర్థిక సహాయాన్ని పొందాలని ఉద్దేశించడమయింది.

ఈ ప్రాజెక్టు కోసం కావలసిన భూమిని ఇప్పటికే సేకరించడం జరిగింది. లేఅవుటును ఖరారు చేసి, మౌలిక సదుపాయాలను చేపట్టడం జరిగింది. ఆసియా అభివృద్ధి బ్యాంకుకు చెందిన నిజ నిర్ధారణ సంఘం, 25-1-1989 నుండి 8-2-1989 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ఢిల్లీని సందర్శించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను విద్యుచ్ఛక్తి మండలి త్వరితగతంగా పూర్తిచేయడానికి వీలుగా, 1989 జులై నాటికి బ్యాంకు ఈ ప్రాజెక్టును ఆమోదించేటట్లు చూడవలసినదిగా ఆ బృందాన్ని కోరడం జరిగింది. మొదటి యూనిటు 1992-93 నాటికి ప్రారంభమయ్యే విధంగా, అన్ని విధాల కృషి చేయడం జరుగుతున్నది.

(శ్రీ కె. ఎర్రంనాన్నాయుడుగారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా॥ జె. కుతూహలమ్మ:—అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదని సమాధానం ఇచ్చారు. ఈ ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి ఎంత మొత్తాన్ని సహాయంగా అడిగారు? థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించాలని ఏ సంవత్సరంలో, ఎంత మొత్తంతో ఎస్టిమేషన్ వేసి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారు? ఆ ఖర్చులో ఏ ఏ ప్రభుత్వాలు ఎంతెంత మొత్తాన్ని భరిస్తామని చెప్పాయి? మొదటి యూనిట్ 1992-93 నాటికి ప్రారంభమవుతుందన్నారు. అయిన తరువాత ఎన్ని సంవత్సరాలలో మొదటి యూనిట్ పూర్తిచేస్తారు? ఉ॥ 9-50

శ్రీ ఎం. రాజయ్య :— అధ్యక్షా, ఈ ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు 200 మిలియన్ డాలర్లు ఇవ్వడానికి ఒప్పుకుంది. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ వారు 60 మిలియన్ డాలర్లు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. ఈ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఈ స్కీమును పూర్తిగా అప్రూవ్ చేసి, లోన్ ఇవ్వడానికి పూర్తిగా ఒప్పుకున్న తరువాత ఈ కట్టడాలను చేపట్టడం జరుగుతుంది.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :—ముద్దనూరు థర్మల్ స్టేషన్ కేవలం రాయలసీమకు మాత్రమే సంబంధించినది కాదు. తాతారావుగారు మనకు పవర్‌కట్ తెచ్చారు. శంకరన్ గారు పవర్‌కట్ తీసివేయడానికి వీలులేని పరిస్థితులు కల్పిస్తున్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్ రాకుండా చేస్తూ, ప్రభుత్వం అధికారులు చెప్పిన సమాధానాలే చెప్పినట్లుగా ఉంది. ఇంతకుముందు భెల్; ఒ. ఇ. సి. ఎఫ్ లను రుణంకోసం కోరినమాట వాస్తవమా? ఎ. డి. బి. నుంచి 200 మిలియన్ డాలర్స్ అంటే దాదాపు రు. 250 లేదా రు. 300 కోట్లు ప్లస్ రు. 60 కోట్లు పవర్ కార్పోరేషన్ వారి నుంచి అన్నారు. అంటే మొత్తం రు. 360 కోట్లు కాగా ప్రాజెక్టు కాస్ట్ రు. 500 కోట్లు. మిగతా డబ్బు ఎంత, ఏ విధంగా కేటాయిస్తారు? రాష్ట్రం విద్యుత్తు కోతతో సతమతమవుతూ, రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాజెక్టు వస్తే విద్యుత్ కొరత ఉండదు. ఒ. ఇ. సి. ఎఫ్. పూర్తి రుణం ఇస్తుందా? ఎ. డి బి. వారిని అడిగామన్నారు. మిమ్మల్ని వారు టారిఫ్ పెంచమని కోరారా? రెండవ ఎప్రైజల్ వచ్చినప్పుడు టారిఫ్ పెంచమని అడుగుతారా?

శ్రీ ఎం. రాజయ్య :— ఈప్రాజక్టు రిపోర్టు తయారు చేసి సెంట్రల్ గవర్నమెంటు కి పంపినప్పుడు, సెంట్రల్ గవర్నమెంట్ వారిని అడగడం జరిగింది. 26 మే, 1988 లో అడగడం అయింది. ఈ ప్రాజక్టు జపాన్ ఒ. ఇ. సి. ఎఫ్.లో చేర్చమని అడగడం జరిగింది. ప్రాజెక్టు రిపోర్టు పంపారు ఆరిపోర్టుని సెంట్రల్ గవర్నమెంటు జపాన్‌కి పంపి, ఒ. ఇ. సి. ఎఫ్. లో చేర్చలేదు. జూన్ లో దాని మీటింగ్ జరుగుతుంది కనుక అప్పటికి ఆ రిపోర్టు అందలేదు కనుక వారు దానికి ఇవ్వలేదు. రెండవసారి మరొక లెటర్ ద్వారా 25 జూన్ 1988లో సెంట్రల్ గవర్నమెంటుకి ఎడ్రస్ చేస్తూ. ఛైర్మన్‌గారు లెటర్ వ్రాశారు. ఏమనంటే, ఎట్లాగూ ఒ. ఇ. సి. ఎఫ్ లో చేర్చలేదు కనుక ప్రపంచ బ్యాంకులో చేర్చడానికి అనుమతినివ్వండి అనంటే, దానిలో కూడా చేర్చలేదు. చివరకు 11 మరియు 12 తేదీలలో నవంబరు మాసంలో, 1988 లో ఢిల్లీలో జరిగిన చర్చలలో ఇదే గవర్నమెంటు ఫైనాన్స్ సెక్రెటరీ గారు ఇచ్చిన సలహా ఏమంటే ముద్దనూరు ప్రాజెక్టును వరల్డ్ బ్యాంకులో చేర్చలేదు కనుక గవర్నమెంటు ఆఫ్ ఇండియా డెసిషన్ ప్రకారం ఎ. డి. బి. కి పోవడం మంచిదని చెప్పారు. ఆ ప్రకారంగా ఎ. డి. బి. టేకప్ చేసింది. ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. జనవరిలో ఆ టీం ఇక్కడికి వచ్చింది. ఈప్రాజెక్టు గురించి వివరాలు తెలుసుకుని ఎంత వరకూ సాధ్యమో తెలుసుకున్న తరువాత, నిర్ణయం జరిగిన తరువాత లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. టారిఫ్ సంగతి వారు ఏమీ మాట్లాడలేదు.

డా॥. ఎం. వి. మైసూరారెడ్డి :— ఇంతకుముందు "భెల్" ని కూడా కోరిన మాట వాస్తవమా? ఒ. ఇ. సి. ఎఫ్. గురించి సమాధానం చెప్పారు. ఎ. డి. బి. టారిఫ్ గురించి కండిషన్ పెట్టిన విషయం లో సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం. రాజయ్య :— టారిఫ్ క్రింద వారేమి మాట్లాడలేదని చెప్పాను.

డా॥ ఎం. వి. మైసూరా రెడ్డి:—ఒ. ఇ. సి. ఎఫ్‌కి ముందుగా ఎందుకు పంపలేదు?

శ్రీ ఎం. రాజయ్య:—పంపాము. వారు దానిలో చేర్చలేదు.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి: —ఎ.డి.బి. టీంను నాకు తెలిసినంత వరకూ ఈప్రాజెక్టుకే కాక సిటీ ఇంప్రూవ్‌మెంట్స్‌కి కూడా లోన్ కోరినమాట వాస్తవమా? శంకరన్ గారికి ఎ. డి. బి. మీద ఎందుకో అంత ఇంట్రెస్ట్ అర్థం కావడంలేదు. వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు మొత్తం బి. హెచ్. ఇ. ఎల్. కు పంపమని
ఉ॥ 10-00 కోరారు. ఇక్కడ నా దగ్గర ఉన్నాయి. బి. హెచ్. ఇ. ఎల్. వారు మేము ఇవ్వలేమని అన్నారు. భెల్ కంపెనీ వారు దీనికి ఫైనాన్స్ మేము ఇవ్వలేమని అన్న తరువాత ఓ. ఇ. సి. ఎఫ్ కు వ్రాసారు. వ్రాసిన తరువాత—ఇంత లోపల ఏ. పి. ఎస్. ఇ. బి అధికారం మారి పోయింది శంకర్ గారు వచ్చారు. ఈయనకు ఏ. డి. బి మీద మక్కువ. అంతకుముందు తాతారావు గారికి జపాన్ మీద మక్కువ ఉంటే శంకర్ గారికి ఏ. డి. బి.

మీద మక్కువ. మా కర్మకు ఈయన వచ్చాడు. శంకర్ గారు ఖచ్చితంగా వరల్డ్ బ్యాంకు వారిని కావాలని అడిగారు. వరల్డ్ బ్యాంకు వాళ్లు మా దగ్గర లోను లేదని, మేము ఇవ్వమని అన్నారు. కావాలంటే ఏ. డి. బి. ని అప్రోచ్ కమ్మన్నారు. ఏ. డి. బి. వాళ్ళ అప్రయిజల్ ఎలా ఉంటుందంటే— వాళ్ళు ఫిబ్రవరిలో ప్రెలిమినరీ అప్రయిజల్‌కు వస్తారు. శంకర్‌గారు వారికి ఉండే ఇంటరెస్టు కొద్దీ వారిని సి. ఎం. గారి వద్దకు తీసుకు పోయారు. మరలా మే లో సెకండరీ అప్రయిజల్‌కు వస్తారు. డెఫినెట్లీ దె విల్ ఆస్క్ టు ఇంప్రూవ్. ఏ. పి. ఎస్. ఇ. బి. ఇచ్చే కండిషన్స్ బాగాలేదు కాబట్టి దీని టారిఫ్ పెంచమని కోరే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఎలక్షన్ ఇయర్‌లో టారిఫ్ పెంచలేరు. రెండవది రిమెయినింగ్ ఎమౌంటు ఎక్కడా అని అడుగుతారు. టి. ఎల్. శంకర్ గారే మీటింగ్ జరిగిన రోజున డి. ఓ. పి ని బై పాస్ చేసి రెవిన్యూ, ఫైనాన్స్ మినిస్టర్లతో కూర్చుని అక్కడ కండిషన్ ఇచ్చారు. రిమెయినింగ్ ఎమౌంటు ఏ.డి.బి.వాళ్ళు కండిషన్ పెడతారు కదా ఈ ఎమౌంటు ఎలా ఇస్తారంటే ఏ.పి.ఎస్.ఇ.బి ఛైర్మన్ నేను ఇస్తాను అన్నారు. రు. 150 కోట్లు ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు పెట్టి దానికి శంకర్ గారు ఏ.పి.ఎస్.ఇ.బి బోర్డు తరపున ఒప్పుకొన్నారు. అధ్యక్షా మీరు ఒక విషయం గమనించాలి ఈ రోజు ఈ ప్రభుత్వం రు. 150 కోట్లు థర్మల్ స్టేషన్‌కు ఖర్చు పెట్టి పూర్తి చేయగల స్థితిలో ఉందా ?

ఛైర్మన్:— సప్లమెంటరీ అడగండి.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:— నాకు ప్రొసీజర్ గురించి తెలుసు. సప్లిమెంటరీతో కాదు. అదంతా అయిపోయిన తరువాతే కొన్ని ప్రత్యేక పరిస్థితిల్లో ఈ సమస్యను విడమర్చి చెప్పకపోతే సభ్యులందరికీ తెలియదు. ఆఫీసర్లు చేసిన తతంగాలతో ఈనాడు మనం అంధకారంలోకి పోయే పరిస్థితి ఉంది. మంత్రిగారికి తప్పుడు సమాచారం అందించారు. సభకు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారు కాబట్టి నేను వివరించదలచుకొన్నాను. లేకపోతే నేను సప్లమెంటరీస్ వేసేవాడినే. మళ్ళీ దీనికోసం ఏ. డి. బి. బోర్డు సెప్టెంబరులో కూర్చుంటుంది. అప్పుడు గానీ ఫైనలైజ్ చేయరు. అంతకంటే ముందు చాలా ప్రాజెక్టులు పోజ్ చేశారు. అది వస్తుందంటే నమ్మకం లేదు. ఇది మనం కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి మన ప్రభుత్వం వారు ఈ రెండు రుణాలలో ఏ రుణం అయినా ఇవ్వమని కోరి ఉంటే బాగుండేది. కనీసం ఇప్పటికయినా కాని కేంద్ర ప్రభుత్వం వారిని ఏ.డి.బి. కాకుండా ఏదయినా రుణ సహాయం అందజేయమని కోరుతుందా ఈ ప్రభుత్వం ?

శ్రీ ఎం. రాజయ్య :— గౌరవ సభ్యులు చాలా ఊహించారు. చాలా ఊహాగానాలు చెబుతున్నారు. వారిదృష్టికి నేను దయచేసి ........

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి :— ఊహాగానాలు కాదు. ఫైల్స్‌లో ఉన్న విషయాలు చెప్పాము. రికార్డు ఉంది నావద్ద. మీరు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు.

శ్రీ ఎం. రాజయ్య:—సభను తప్పు దోవ పట్టించవలసిన అవసరంలేదు. మీరు ఊహిస్తున్నారు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:—నేను ఊహించి చెప్పలేదు. రికార్డు అంతా నా దగ్గర ఉంది. అది కంప్లీట్‌గా కావాలంటే మీకు అంద జేస్తాను చూడండి.

శ్రీ ఎం. రాజయ్య:—ఫైల్ అంతా నా దగ్గర కూడా ఉంది. టి. ఎల్. శంకర్ గారికి ఏదో ఇంటరెస్టు ఉన్నట్లు వారు చెబుతున్నారు. దానికి శంకర్ గారు వ్రాసిన లెటరే నా దగ్గర ఉంది. ఆ లెటరులో వారు వ్రాసిన దానిలో కన్సరన్డ్ పేరా చదువుతాను.

"In this connection, I understand that a list of projects to be finalised by O.E.C.F., Japan is being finalised and this list is being sent to Japan by the end of this month. I hope Muddanur Thermal Power Station also is included in that list. In case, the same is not covered in this list, I request you to use your good offices to see that Muddanur Thermal Power Station is also included in this list". లాస్ట్ లిస్ట్ లో ఒక వేళ ఇన్‌క్లూడ్ చేసుకపోతే ఈ లిస్ట్‌లో ........

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి:— ఏ లిస్ట్‌లో? ఎప్పుడు? ఏబ్యాంకు?

శ్రీ ఎం. రాజయ్య:—నేను చదివాను కదా. 1988 జూన్‌లో వ్రాసారు. ఓ. ఇ. సి. ఎఫ్. కు దానిలో ఇన్‌క్లూడ్ చేయమని టి. ఎల్. శంకరే వ్రాసారు. ఆ లెటరు ఉంది. 26మే 1988న వ్రాసారు. అదీ కాకుండా వరల్డ్ బ్యాంక్ కూడా ఇవ్వమని లేదా ఏదయినా ఎక్కడి నుంచి అయినా ఇప్పించండి అని. వరల్డు బ్యాంకు వాళ్లుకూడా సంవత్సరానికి ఒకసారి కలుస్తారు. ఆ లిస్టులో కూడా ఇది ఇన్‌క్లూడ్ కాలేదు.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి:—మీరు చెప్పేది చాలా పాత చరిత్ర. శంకర్‌గారి కంటే ముందున్నవారు వ్రాసిన పరిస్థితి చెబుతున్నారు. శంకర్ గారు వచ్చిన తరువాత వరల్డు బ్యాంకుకు మార్చారు. మీరు ఏదో పాత లెటరు తీసుకొని వచ్చి చదివితే ఎలా?

శ్రీ ఎం. రాజయ్య:—శంకర్ గారు వ్రాసినదే.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి:—అక్కడున్న సెక్రటరీని పట్టుకొని మేము ఇన్‌ఫర్మేషన్ తెచ్చాము. ఆ కాగితాలన్నీ మా దగ్గరున్నాయి.

ఛైర్మన్:— వివాలున్నాయంటున్నారు కాబట్టి అవన్నీ డిమాండ్స్‌లో మాట్లాడండి, కూలంకుషంగా. ఇంతకంటే ఎక్కువ మాట్లాడితే ఎలా?

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి:— ఈ రాష్ట్రానికి ఇంతకంటే మించిన సమస్య లేదు ఎవరికీ పవర్ కట్ లేదు. మంత్రిగారు పాత లెటర్స్ చదివి తప్పుడు సమాచారం అంద జేస్తున్నారు.

(No. reply.)

Sri V. Rambhoopal Chowdary :—Mr. Speaker Sir, It is a Technical subject. We have view it very seriously. Whether the Government either approaches O.E.C.F.,Japan or the Asian Development Bank that is left to the discretion of the Government. But what we request the Government is that the project should be completed as quickly as possible. That is our main demand. మన రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగు కమీషను ద్వారా ఒప్పించడంలో ఫెయిల్ అయింది అనడానికి దానికి బి.హెచ్.ఇ.ఎల్. వారు వ్రాసిన ఉత్తరమే. They agreed to finance 80% of the loan for this Muddanur Thermal Station provided they get the Planning Commission's approval within three months. But our government has failed to impress upon the Planning Commission to get it within three months and that is why we could not utilise 80% of that loan. In turn, BHEL have tied up "I. B Projects." నో ఇప్పుడున్నటువంటి పరిస్థితిలో మరి రాష్ట్ర ప్రభుత్వమే మన నిధులతో నైనా లేక Either O.E.C.F., Japan or Asian Development Bank. We are not bothered about which source you will get the amount. గత సంవత్సరం 1987 లో దాదాపు అన్ని క్లియరెన్సు ఇచ్చినా ఈ ప్రాజెక్టును 1989లో కూడా ఇంకా ఆలోచిస్తున్నారంటే మీరు పెట్టుకొన్నటువంటి 92-93 లక్ష్యానికి ఏ విధంగా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తారు? రాష్ట్ర బడ్జెటు కేటాయింపు వచ్చే సంవత్సరానికయినా ఎక్కువ చేసేదానికి పునః పరిశీలన చేస్తారా?

శ్రీ ఎం. రాజయ్య :— ఎలక్ట్రిసిటీ గురించి ప్రాజెక్టు రిపోర్టును బోర్డులో రెఫర్ చేసి 4-4-1986వ తేదీ నాడు దీనిని కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్‌కు పంపించడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ వారు 8-3-1988వ తేదీన దీనిని అప్రూవ్ చేస్తూ, మనకు అప్రూవల్‌కు యిచ్చారు. ఇప్పుడు ఎ.డి.బి. వారు మనకు దాదాపుగా 200 మిలియన్ డాలర్స్ అంటే 300 కోట్ల రూపాయలు వాళ్లు ఇస్తున్నారు. అదే మాదిరిగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు 60 మిలియన్ డాలర్స్ ఇస్తున్నారు. అది అంతా కలిపితే 390 కోట్ల రూపాయలు అవుతుంది. ఇది పోగా మొత్తం ఎస్టిమేషన్ దాదాపుగా 504 కోట్ల రూపాయలు. ఇక మిగులు 390 కోట్ల రూపాయలు వారు ఇస్తూ వుంటే 114 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం భరిస్తుందని మనవి చేస్తున్నాను. దానికిగాను ఈ బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఉ॥ 10-10

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— మంత్రిగారు ఓ.ఇ.సి.ఎఫ్‌ను అడిగాము, తరువాత అది రానందువల్ల ఎ.డి.బి.కి వెళ్లామని అంటున్నారు. మరి అప్రయిజల్ మీటింగులో వారు సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పవర్స్‌ను ఎందుకు బైపాస్ చేయవలసిన అవసరం వచ్చింది? వాస్తవంగా అప్రయిజల్ కమిటీకి వెళ్లే దానికి ముందు, వారి ద్వారా పోవలసినది అలాకాక ఎవరో బజాజ్ అనే ఫైనాన్స్ సెక్రటరీని పట్టుకొని పోవడంలో ఆయన స్వలాభం

ఏమిటి? ఇక్కడ మన లాభం ఏమిటి? దీనితో పాటు కర్నాటక వాళ్లు ఓ.ఇ.సి.ఎఫ్ వాళ్లను అడిగి రాయచూర్ పవర్ స్టేషన్‌ను మొదలు పెట్టినారు. మనకంటే ఆరు నెలలు వెనుక మొదలు పెట్టినవారికి శాంక్షన్ అయింది. ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషనుకు మాత్రం లోన్ ఎవరు ఇచ్చే దిక్కూ, దివాణం లేదు. ఇది ఎక్కడ వుండేది తెలియడం లేదు. దీని వలన ఏమి అర్థం అవుతున్నదంటే ఇది ఈ ప్రభుత్వము యొక్క ఇన్‌ఎఫిషియెన్సీ అనేది క్లియర్‌గా తెలుస్తున్నది. ఈ అసమర్థతను ఏ విధంగా మేకప్ చేస్తారు? ఈ ఒక్క విషయంలోనే కాదు. ప్రతి దానికి ఈ ప్రభుత్వం ఇంకొకరి మీద బాధ్యత వేయడం తప్ప కావలసిన విధంగా అప్రోచ్ కా. పోవడం వలన కర్నాటక వాళ్లు లాభం పొందుతున్నారు.

చైర్మన్ :— మీరు స్పెసిఫిక్‌గా ప్రశ్న అడగండి.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— ఇది స్పెసిఫిక్ ప్రశ్నే అండీ. ప్రభుత్వం యొక్క పాలసీని మార్చుకోవలసిన అవసరం వున్నదని చెప్పడానికి ఉదాహరణగా చెబుతున్నాను. ఓ. ఇ. సి. ఎఫ్. వద్ద తెచ్చుకొంటే మనకు భారం తగ్గుతుందన్నమాట వాస్తవం అవునా, కాదా? ఎ.డి.బి. వద్ద లోన్ తెచ్చుకొంటే మనకు ఎక్కువ భారం పడదు. హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంట్సుకుగాను ఎ. డి. బి. లోను ద్వారా ఇచ్చేటందుకు ఒప్పుకొన్నారు గదా. మరి దానికి అంతరాయం కలుగుతుందా, లేదా అనేది ఖచ్చితంగా అవునా, కాదా అనే సమాధానం రావాలి.

శ్రీ ఎం. రాజయ్య :— గౌరవ సభ్యులు ఓ.ఇ.సి.ఎఫ్. ద్వారా లోను తీసుకొంటే భారం హెచ్చుతుందా, తగ్గుతుందా అనే విషయం అడిగారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వారు ఈ రిపోర్టును వాళ్ళ మీటింగులో చేర్చలేదని మాటి, మాటికి చెబుతున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :—ఎలా చేరుస్తారు? ఇది బైపాస్ డిపార్టుమెంటు ఆఫ్ పవర్. ఇప్పుడు మన ప్రభుత్వం ఏమి చెబుతుందంటే మేము అప్లికేషన్ పంపించాము, వాళ్లు మీటింగులో చేర్చలేదని అంటున్నది. మిగతా వాళ్లు అందరు త్రూ ప్రాపర్ చానల్ డిపార్టుమెంటు ఆఫ్ పవర్ ద్వారా పంపించారు కాబట్టి అక్కడ ఎన్‌టైటిల్ అయింది. ఇక్కడ మాత్రం ఇలా చేయడం లేదు కదా?

శ్రీ ఎం. రాజయ్య :— ముందు ఓ.ఇ.స.ఎఫ్. తీసుకొన్నదా? లేదా అనే ప్రశ్న వచ్చినప్పుడే దాని వలన ధరలు ఎక్కువ వున్నవా? తక్కువ వున్నవా? అనే విషయం గురించి తర్కించడం సబబుగా వుటుంది. అది అసలు తీసుకోలేదు కాబట్టి ప్రపంచ బ్యాంకు కూడా తీసుకోలేదు. అందువలన ఎ. డి. బి. కి అప్లయి చేయవలసిన అవసరం వచ్చింది. దీనిని ఎ.డి.బి. కి సెంట్రల్ గవర్నమెంటు వారే సజెస్టు చేశారు. దీని గురించి మేము ఇంత వివరంగా చెబుతున్నాము. కాబట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— బాగా అర్థం చేసుకొనే అడుగుతున్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— గౌరవ సభ్యుల ఆవేదన ఈ రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీని బాగు చేయాలనే వుద్దేశ్యం మాత్రమే. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గౌరవ మంత్రిగారికి తెలియనిది కాదు. నిన్ననే మన శాసన సభలో కరెంటు పోయింది. ఎలక్ట్రిసిటీని బాగు చేయాలనే ఆవేదన తప్ప పర్సనల్‌గా వాళ్ళకు లాభం వస్తుందనే వుద్దేశ్యం కాదు. కర్నాటకలో కానీ, ఆంధ్రరాష్ట్రంలో కానీ నాన్ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో వున్నది. కేంద్ర ప్రభుత్వానికి రెండూ సమానమే. మరి వారు ఎలా సాధించగలిగారు? ఈ ప్రభుత్వం ఎందుకు సాధించలేకపోయింది? నేను అడిగిన రెండవ విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. అదేమిటంటే హైదరాబాద్ సిటీకి ఎలక్ట్రిసిటీ ఇంప్రూవ్‌మెంట్స్ గురించి స్కీము తయారుచేసి లోను కొరకు ఇంతవరకు ఎ.డి.బి. దగ్గర పెండింగ్‌లో వున్న మాట వాస్తవమేనా? ఇంకొక అప్లికేషన్ పంపిస్తే అది ఎఫెక్ట్ వుంటుంది. ఫండ్సును డైవర్ట్ చేసే అవకాశం వుందా? మంత్రిగారు దీనికి డైరెక్ట్‌గా సమాధానం చెప్పితే ఇంక ఏ డిస్‌కషన్ వుండదు.

శ్రీ ఎం. రాజయ్య:— ఈ ప్రభుత్వం కూడా ఎలక్ట్రిసిటీతో ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చేయాలనే వుద్దేశ్యంతో చర్యలు తీసుకొన్న విషయం గౌరవ ప్రతిపక్ష నాయకులకు తెలుసు. అయితే ఇప్పుడే వారు సిటీలో వున్న ఎలక్ట్రిసిటీ ఇంప్రూవ్‌మెంట్ కొరకు ఎ.డి.బి. లోను ఇస్తుందని చెప్పిన ప్రతిపాదన ఏమీ కనపడలేదు. ఎ.డి.బి.కి మనం అప్లయి చేసిన దానిని బట్టి వారు మనకు లోను యివ్వడానికి సిద్ధంగా వున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:—ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే వుద్దేశ్యం మాకు లేనే లేదు. వారికి ఆవేదన వుంటే సరిపోదు. ఆవేదన వున్నా ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. సిటీలో ఇంప్రూవ్‌మెంట్స్ కొరకు స్కీమే లేదని మంత్రిగారు చెప్పారు. కాని ఇంప్రూవ్‌మెంట్స్ కోసం స్కీము తయారు చేసి ఎ.డి.బి.కి పంపామని శాసన సభలోనే చెప్పారు. పేపర్లో కూడా రావడం జరిగింది. మరి ఈ రోజు అలాంటి స్కీమే లేదని మంత్రిగారు చెబుతున్నారు. మొదట చెప్పినది నిజమా. ఈ రోజు చెప్పినది నిజమా? కర్నాటక వాళ్ళు ఎలా సాధించగలుగుతున్నారు కొన్ని విషయాలు తేలిస్తే మేము కూడా మీ రెస్క్యూకు వస్తాము. ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్ కొరకు వస్తున్న ఇబ్బంది తెలిపితే బాగుంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):— బాగారెడ్డిగారు కర్నాటక ప్రభుత్వాన్ని చాలా మెచ్చుకొని మాట్లాడుతున్నారు. పెండీకంటి పనిచేస్తేనే దుర్గతి పట్టిందని తెలిసింది. బాగారెడ్డిగారు ఎందుకు ఆ పద్ధతి అవలంబిస్తున్నారని అడుగుతున్నాను.

ఉ॥ 10-20 శ్రీ ఎం. బాగారెడ్డి:—మంత్రిగారు సమాధానాన్ని దాటవేసే ప్రయత్నం చెయ్యకుండా రియల్ విషయాలు చెబితే సభ్యులు తృప్తి పడతారు. అవసర మయితే సహాయపడతారు. కనుక మంత్రిగారు రియల్ ఫ్యాక్ట్స్ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రాజయ్య :— ప్రతిపక్ష నాయకులు అడిగిన దానికి సమాధానం సిటీ ఇంప్రూవ్‌మెంట్ స్కీముకు ఫారిన్ ఎయిడ్ ఏమీలేదు. మళ్ళీ తేవ డానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

ఛైర్మన్:—ఇప్పటికే చాలా టైమ్ అయినది. మీకు ఇంకా ఇన్‌ఫర్‌మేషన్ కావాలంటే మరో నోటీసు ఇవ్వండి. అరగంట చర్చకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎం. బాగారెడ్డి — ఈ హౌస్‌ను మిస్‌లీడ్ చేయకూడదు. హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంటుకు రు.250 కోట్లు స్కీము పంపినట్లు పత్రికల్లో వచ్చింది, మీరు పంపలేదా? పత్రికల్లో వచ్చింది నిజం కాదా?

ఛైర్మన్ :—మీరు నోటీసు ఇవ్వండి. అరగంట చర్చకు అవకాశం ఇస్తాను.

శ్రీ మహ్మద్ జానీ :—పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, నాలుగు సంవత్సరాల నుండి నేను శాసన సభ్యుడిగా వుంటున్నాను. సంతకం పెట్టిన సభ్యులందరకూ సప్లిమెంటరీలు అడిగే సాంప్రదాయం వుంది. ఈ ప్రశ్న అడిగిన ఎనిమిది మందిలో ముగ్గురు మాత్రమే సప్లమెంటరీలు అడిగారు, నేను నాల్గవవాణ్ణి. నాకు అవకాశం ఇచ్చి ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తారా? లేదా?

ఛైర్మన్ :—మీరు చెప్పిన దానికి నేను ఎగ్రీ అవుతున్నాను. కాని షార్ట్‌నోటీస్ క్వశ్చన్‌కు 20-30మంది సభ్యులు సంతకం చేస్తూ వుంటారు. ఇప్పటికే అరగంట దాటింది. ఇంకా ఇన్ఫర్మేషన్ కావాలంటే వేరే నోటీసు ఇస్తే అరగంట చర్చకు అనుమతిస్తాను, అప్పుడు క్షుణ్ణంగా చర్చించుకోవచ్చు.

శ్రీ మహమ్మద్ జానీ :—ముద్దనూరు ఎప్పుడు ప్రారంభించారు? ఇప్పటివరకూ ఈ ప్రభుత్వం రిలీజ్ చేసిన ఎమౌంటు ఎంత? ఎ.డి.బి. ద్వారా హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంటుకు 200 కోట్లు, ముద్దనూరుకు 500 కోట్లు అడిగినట్లు స్టేట్‌మెంటులో చూపారు. ఈ మొత్తం ఎ. డి. బి. ఇవ్వటానికి సిద్ధంగా వున్నదా? కేంద్రంలో పర్స్యూ చేయవలసి వున్నప్పుడు బజాజ్ అనే ఫైనాన్స్ సెక్రటరీ ద్వారా కరెస్పాండెన్స్ చేయవలసిన దుర్గతి ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టింది?

శ్రీ ఎం. రాజయ్య — సిటీ ఇంప్రూవ్‌మెంట్ కొరకు ఫారిన్ అసిస్టెన్స్‌కు కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం ఏ సోర్సు ద్వారా అనేది ఐడెంటిఫై కాలేదు.

శ్రీ మహమ్మద్ జాని :— కర్నాటక వారు ఎలా తెచ్చుకున్నారు? మనకంటే వెనుక ప్రారంభించిన వారు ఎలా తెచ్చుకున్నారు?

శ్రీ ఎం. రాజయ్య :— ఒ.సి.ఇ.ఎఫ్. వరల్డ్ బ్యాంక్ సంవత్సరానికి ఒకసారి మీట్ అవుతుంది. వారు అప్పుడు ఫైనలైజ్ చేస్తారు. వారు మీట్ అయినపుడు కర్నాటకవారి రిపోర్టు అందిందేమో, మన రిపోర్టు అందకపోయి వుండవచ్చు. కేంద్ర ప్రభుత్వం డిలే చేసింది. రెండు బ్యాంకు లకు పంపలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంట్ స్కీము లేదని మంత్రిగారు చెప్పారు. వీరు చెప్పేది ఒకటిగా పేపరులో వచ్చింది వేరొకటిగా వుంది. ఏ సంస్థకు పంచాలనేది నిర్ణయం చేయలేదని చెప్పారు. నిర్ణయం చేసేది ఎప్పుడు ? పంపేది ఎప్పుడు ? మన రిపోర్టు పోకపోతే అది రాష్ట్ర ప్రభుత్వం తప్పుతప్ప కేంద్రానిదికాదు. ఎట్లా తీసుకోవాలనేది మనం ప్రయత్నం చెయ్యాలి కాని కేంద్ర ప్రభుత్వం మీద బాధ్యత పెట్టడం మంచిది కాదు.

శ్రీ ఎం. రాజయ్య :—నేను డీట్స్‌తోసహా చెప్పాను. ఒ.సి.ఇ.ఎఫ్.కు పంపలేదు. కనీసం వరల్డ్ బ్యాంకుకు అయినా పంపించండి అని వ్రాసిన లెటర్ గురించి నేను చెప్పాను.

డా॥ ఎం. వి. మైసూరా రెడ్డి :— అది పాత లెటర్.

23-2-1989 నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

## ఏ.పి.ఏ.యు లో ఎం.ఎస్.సి., ఉద్యాన కృషి శాస్త్రంలో సీట్ల కేటాయింపు

30—

*10080—ఆర్—సర్వశ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి, ఎస్. సత్యనారాయణ ఉ॥ 10-30 (సికింద్రాబాద్) కె. హరీశ్వర్ రెడ్డి (వర్గి), వి. సత్యనారాయణ :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఏ. పి. ఏ. యు. లో ఎం. ఎస్. సి., ఉద్యాన కృషి శాస్త్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతం నుంచి వెనుకబడిన తరగతుల కొరకు ఒక సీటును కేటాయించిన విషయం వాస్తవమేనా :

(ఆ) 10-8-1988 న జరిగిన ఎంపికలలో ఆ సీటును స్థానికేతర అభ్యర్థితో భర్తీచేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఐనచో, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంతం అభ్యర్థికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ బి. వీరారెడ్డి) :— (అ) ప్రాస్పెక్టస్‌లో ప్రచురించినది వాస్తవము. కాని వెనుకబడిన తరగతులకోసం కేటాయించిన రెండు సీట్లలో జనాభా ప్రాతిపదికపై ఒక సీటును ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కేటాయించడం జరిగింది. రెండవ సీటును ఉస్మానియా విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు సంయుక్తంగా కేటాయించవలసి వచ్చింది. అయితే రెండు విశ్వవిద్యాలయాలకు కేటాయించిన సీటును అచ్చు పొరపాటువల్ల ఉస్మానియా విశ్వ విద్యాలయానికి కేటాయించినట్లుగా ప్రాస్పెక్టస్‌లో చూపించడం జరిగింది.

(ఆ) కాదండి. ఈ సీటును రెండు విశ్వవిద్యాలయాలకు సంయుక్తంగా కేటాయించినందున అత్యధిక మార్కులు పొందిన శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాంత అభ్యర్థికి ఈ సీటు ఇవ్వడం జరిగింది. అందువల్ల స్థానికేతర అభ్యర్థికి సీటు ఇచ్చారని చెప్పడం నిజంకాదు.

(ఇ) అన్యాయము జరిగినమాట వాస్తవము కాదు. అయితే ప్రభుత్వం స్పష్టీకరణ మేరకు ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రాంతానికి చెందిన బి.సి. (ఎ) అభ్యర్థికి గూడ దరిమిలా ఒక సీటు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా ! ఉస్మానియా యూనివర్సిటీకి కేటాయించినట్లుగా ప్రాస్పెక్టస్‌లో తప్పుగా ప్రచురించడం అయిందని చెప్పేది వాస్తవం అనిపించడం లేదు. 38 పర్సెంటు జనాభా కలిగిన తెలంగాణ ప్రాంతానికి అగ్రికల్చర్ యూనివర్సిటీలో, మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కాలేజీలలో సీట్ల విషయములో చాలా అన్యాయం జరుగుతోంది. ఈ రోజు తెలంగాణ జనాభా 38 పర్సెంటు వుంది. దానిని ఆ విధంగా సవరించాలి. తరువాత ఉస్మానియా యూనివర్సిటీ ఏరియాకు చెందిన అభ్యర్థికి సీటు యిచ్చామంటున్నారు, అది వాస్తవమా, కాదా?

శ్రీ బి. వీరారెడ్డి :— వాస్తవం. జనాభా ప్రాతిపదికపైన మొట్టమొదట వెంకటేశ్వర యూనివర్సిటీకి యిచ్చాము, తరువాత ఉస్మానియా యూనివర్సిటీకి సీటు ఇచ్చాము. వివరముగా చెబుతాను. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన బి.సి.(ఎ) అభ్యర్థి, కుమారి పి. సునితకు యివ్వడం జరిగింది.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి :— ఒక సీటును ఆంధ్ర యూనివర్సిటీకి యిచ్చారు. ఒక సీటును రెండు యూనివర్సిటీలకు కేటాయించామని మంత్రి గారు చెబుతున్నారు. అది ఎంతవరకు సమంజసము? ఒక సీటును రెండు యూనివర్సిటీలకు ఏ విధంగా ఇచ్చారు? అధికారులు ఏ విధంగా సమాచారము పంపించారు. అది కరక్ట్ ఆన్సర్ అవునా కాదా చెప్పాలి.

శ్రీ బి. వీరారెడ్డి :— బి. సి. జనాభా ప్రాతిపదిక పైన ఆ సీటును కేటాయించడం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— మంత్రిగారి జవాబు విన్న తరువాత యీ ప్రశ్న వేయక తప్పదు. 1988-89 వ సంవత్సరములో మొత్తం రాష్ట్రములో హార్టికల్చర్‌లో ఉన్న సీట్లు ఎన్ని ? ఆ సీట్లను ఏ దామాషా ప్రకారము మూడు యూనివర్శిటీల మధ్యన ఎపోర్షనేట్ చేస్తున్నారు. ఆ దామాషా ఏ సెన్సస్ ప్రకారము తీసుకోబడింది ? పోతే అన్‌రిజర్వ్‌డ్ సీట్సు 15 పర్సెంటు వుంటాయి, వాటిని తీసివేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా ?

శ్రీ బి. వీరారెడ్డి :— ప్రకటించిన సీట్సు మొత్తం 8 - ఆంధ్ర నాగార్జునసాగర్ యూనివర్శిటీలకు కలిపి-ఒకటి బి.సి, రెండు ఓ. సి. మొత్తం మూడు.........ప్రత్యేక ప్రశ్న వేస్తే మొత్తం సీట్సు వివరాలు చెబుతాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ప్రత్యేక ప్రశ్న ఏమిటి ? Sir, is this not supplementary that is plausible in this question ? నేను మంత్రి గారిని ఎలాంటి కన్‌ఫ్యూజన్‌లో పెట్టదలచుకోలేదు. మినిస్టరు గారు, యీ క్వశ్చన్ వచ్చినప్పుడు పార్సల్ సప్లిమెంటరీస్ కొరకు కాస్త హోం వర్క్ చేసి వుంటే బాగుండేది. మొత్తం సీట్లు ఎన్ని ? ఏ దామాషా ప్రకారం యీ మూడు యూనివర్శిటీల మధ్యన కేటాయిస్తున్నారు ?

శ్రీ బి. వీరారెడ్డి :— మొత్తం 8 సీట్సు. 46:36:22 దామాషా ప్రకారం యీ సీట్సును కేటాయించడం అయింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 46:36:22 అని ఏదైతే వారు చెబుతున్నారో, అది 71 సెన్సెస్ ప్రకారము లెక్క. 1981 లెక్కల ప్రకారము ఉస్మానియా యూనివర్శిటీకి 38 పర్సెంటు సీట్సు రావాలి. ఈ సభలో కూడ అది స్పష్టంగా చెప్పడం జరిగింది. అట్లా 38 పర్సెంటు యివ్వడానికి ఏమి చర్య తీసుకుంటారు ? 15 పర్సెంటు అన్‌రిజర్వ్‌డ్ సీట్సును తీసివేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన వుందా?

శ్రీ బి. వీరారెడ్డి :— లేదు. మొత్తం సీట్సు 8. తెలంగాణాకు 36 పర్సెంటు.

Sri D. K. Samara Simha Reddy :— No, Sir. That 2% makes lot of difference.

శ్రీ బి. వీరారెడ్డి :— 1981 సెన్సెస్ ప్రకారము 36 పర్సెంటు. 38 పర్సెంటు నిజం కాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 1981 సెన్సెస్ ప్రకారము 38 పర్సెంటు అని అడ్మిట్ అయింది. మంత్రిగారికి తెలియకపోతే కనుక్కొని చెప్పుకునండి.

శ్రీ బి. వీరారెడ్డి :—1981 సెన్సస్ ప్రకారము 36 పర్సెంటు అని గౌరవ సభ్యులు గుర్తించాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా! రెండు ప్లస్ రెండు నాలుగు అవుతుంది. రెండు ప్లస్ రెండు మూడు అని మంత్రిగారు చెప్తే మమ్ములను ఒప్పుకోమంటారా? తెలంగాణాకు 38 పర్సెంటు అని అందరికి తెలిసిన విషయమే.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఉస్మానియా, వెంకటేశ్వర యూనివర్శిటీలకు కలిపి సీటు అన్నారు. అచ్చు పొరపాటు వల్ల ఉస్మానియా యూనివర్శిటీ అని పడింది అన్నారు. అది ఎప్పుడు నోటీసు చేశారు? దానిని రెక్టిఫై చేశారా? ఆ అచ్చు పొరపాటు ఎవరి పొరపాటు వల్ల జరిగింది? వారి మీద ఏదైనా చర్య తీసుకున్నారా?

శ్రీ బి. వీరారెడ్డి :— ఈ పొరపాటును గుర్తించిన తరువాత ఉస్మానియా యూనివర్శిటీకి సీటును కేటాయించడం జరిగింది.

శ్రీ. సి. నర్సిరెడ్డి :— అచ్చు పొరపాటువల్ల ఉస్మానియా యూనివర్శిటీ అని పడింది అన్నారు. ఆ పొరపాటును ఎప్పుడు గుర్తించారు? గుర్తిస్తే ఎవరి వల్ల ఆ పొరపాటు జరిగింది? వారి మీద ఏమైనా చర్య తీసుకున్నారా? అది సింపుల్ క్వశ్చన్.

శ్రీ బి. వీరారెడ్డి :— ఈ అచ్చు పొరపాటు చేసిన దాని గురించి అధికారులకు వార్నింగ్ యివ్వడం జరిగింది. భవిష్యత్తులో అటువంటి పొరపాటు జరగకుండా చూడమని చెప్పడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరు ఎప్పుడు గమనించారనే దానితో దీనికి సంబంధం వుంది. ఈ సీటును యీ ప్రాంతానికి యివ్వవలసి వుంటే, యితర ప్రాంతాలకు యివ్వాలనేది సెకండ్ థాట్ వచ్చినట్లుగా కనబడుతున్నది ఆ విషయాన్ని సింపుల్‌గా ప్రక్కకు తోస్తున్నారు. దీనికి సంబంధించిన ఫైల్సు అన్నింటిని మీ సమక్షములో పెడితే, నిజంగా అచ్చు పొరపాటు జరిగిందా లేకపోతే కావాలని యిది చేశారా అనేది తెలుసుకోడానికి మాకు అవకాశం వుంటుంది, అందుకని ఆ ఫైల్సు అన్నింటిని మంత్రిగారు మీ ముందు పెడతారా?

శ్రీ బి. వీరారెడ్డి :— మా ఫైల్సు ఛాంబరులో పెడతాము, గౌరవ సభ్యులు వచ్చి చూడడానికి అభ్యంతరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— 38 పర్సెంటు అనేది యిదివరకు శాసనసభలో వచ్చింది. ఈ మూడు యూనివర్శిటీలలో చాలా మంది విద్యార్థులు వున్నారు. వారి అభిప్రాయాలకు బాధకలిగించే విషయము. మంత్రిగారు రేపు సభ ముందు యీ విషయమై క్లారిఫికేషను పెడితే బాగుంటుంది.

ఉ॥10-40 ఛైర్మన్ :— వారు 38 శాతం 1981 సంవత్సరపు సెన్సెస్ ప్రకారంగా అంటున్నారు. మంత్రిగారూ, మీరు వెరిఫై చేసి రేపు చెప్పండి.

శ్రీ బి. వీరారెడ్డి :— తప్పకుండా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— 15 శాతం అన్‌రిజర్వ్‌డ్ సీట్స్ అని వుంది. వీటిని ఏ ప్రాతిపదిక మీద చేస్తున్నారు? ఈ అన్‌రిజర్వ్‌డ్ సీట్స్ 15 శాతం తీసివేస్తున్నారా? అటువంటి ప్రతిపాదన ఉందా? రేపయినా చెప్పమనండి.

ఛైర్మన్ :— రెండు ప్రశ్నలకూ రేపు చెప్పండి.

శ్రీ బి. వీరారెడ్డి :— మిగతా యూనివర్సిటీలలో మాదిరిగానే నాన్ లోకల్‌కి ఒక సీటు ఇవ్వడం జరిగింది.

ఛైర్మన్ :— ప్రశ్నలు —వ్రాతగూప సమాధానములు ఇంతటితో ముగిసినవి.

## సభా కార్యక్రమము

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ ఆర్డర్. రూల్ 148 క్రింద నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

ఛైర్మన్ :— మీరు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ ఆల్‌రెడీ స్పీకరుగారు డిస్‌ఎలవ్ చేశారు. మీకు ఆల్‌రెడీ ఇన్‌ఫాం చేయడమైంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— మాకు రాలేదు. సి.ఎం. గారు 31 మంది మంత్రులను డిస్‌మిస్ చేసి .. ....

ఛైర్మన్ :— 148 ప్రకారం ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. అది డిస్‌ఎలవ్ అయింది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— ఎట్లా డిస్‌ఎలవ్ చేశారు? ప్రొవిజన్ ప్రకారం రూల్ 151 పేజి 88 లో

"Provided that where the Speaker has refused his consent under rule 148 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of question of privilege" అని వుంది.

ఛైర్మన్ :— మైసూరారెడ్డి గారూ, లీకేజ్ ఆఫ్ బడ్జెట్ క్రింద .......

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— నేను ఇచ్చింది లీకేజ్ ఆఫ్ బడ్జెట్ కాదు. స్పీకరు గారు రూలింగ్ ప్రకటించిన తరువాత — ముఖ్యమంత్రి గారు 31 మంది మంత్రులను తీసివేశారు, ఎందుకంటే బడ్జెట్ లీకేజ్ వల్ల తీసివేశామని అన్నారు ........

(ఇంటరప్షన్)

సభను మిస్‌లీడ్ చేశారు. ముఖ్యమంత్రిగారు సభను మిస్‌లీడ్ చేశారు. దానిపై నేను నోటీసు ఇచ్చాను.

ఛైర్మన్ :— మీరు రెండవసారి ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ డిస్‌ఎలవ్ చేయడం జరిగింది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— ఎట్లా చేస్తారు?

ఛైర్మన్ :— అదేం ప్రశ్న? ఇది స్పీకరుగారికున్న ప్రిరాగేటివ్ రైట్.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అది ఆర్డర్‌లో లేదా?

ఛైర్మన్ :— ఉంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—ఆర్డర్‌లో ఉంటే ఎట్లా డిస్‌ఎలవ్ చేస్తారు? 151 రూల్, నెం. 2 చూడండి.

ఛైర్మన్ : — రూల్ 148 క్రింద —

"A member may, with the consent of the Speaker, raise a question involving a breach of privilege either of a member or of the House or of a Committe thereof"
ఆల్‌రెడీ మీరు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ డిస్‌ఎలవ్ చేయడం జరిగింది స్పీకరు గారు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—మాకు రాలేదు కదా? డిస్‌ఎలవ్ చేసినట్లు మాకు రాలేదు.

ఛైర్మన్ :— మీరు ఇచ్చిన రెండవ ప్రివిలేజ్ మోషన్ 148 రూల్ క్రింద కన్‌సెంట్ ఇవ్వడం లేదు. రెజెక్ట్ చేయడం జరిగింది. నేను ఇప్పుడే ఇన్‌ఫాం చేస్తాను. మీకు అందచేస్తారు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా! మానవతా దృష్టితో ప్రభుత్వానికి మీరు ఒక విషయం ఆదేశించాలి. మొత్తం రాష్ట్రంలో ఈ ఇంటర్మీడియెట్, గ్రాడ్యుయేషన్ చదివే బి.సి, ఎస్. సి. విద్యార్థులకు మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లేదు. ఇంతవరకూ అందలేదు. కనుక వారు ఎక్కడో తినడమో లేదా, బదులు చేయడమో జరుగుతోంది. ఎగ్జామినేషన్స్‌కి ఎప్పియర్ అవుతున్నారు. ఎప్పియర్ కావాలా? పారిపోవాలా? చాలా దయనీయ పరిస్థితిగా ఉంది. చాలా ఉత్తరాలు వస్తున్నాయి. బడ్జెటు మార్చి 31వ తేదిన పాస్ అవుతుందంటే కాదు. మానవతా దృష్టితో అధ్యక్షుల వారు మంత్రిగారికి డైరక్షన్ ఇచ్చి, ఆ మొత్తం ఆ విద్యార్థులకు అందేలాగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :— (మంత్రిగారితో) అవసరమైన చర్య తీసుకోండి.

సాంఘిక సంక్షేమ మంత్రి (శ్రీ జి. అప్పల సూర్యనారాయణ):— (తలవూపారు.)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా! మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ సి. ఆనందరావు:— అధ్యక్షా! క్వశ్చన్ అవర్‌లో మాదిరిగా ప్రశ్న వేయడం, వెంటనే సమాధానం చెప్పాలనడం ఏమిటి? వారు చెప్పారు. అవసరమైన చర్య ఆ మంత్రిగారు తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— నేను స్పష్టంగా చెప్పాను. మానవతా దృష్టితో మీరు మంత్రిగారికి డైరక్షన్ ఇవ్వాలని అన్నాను. చాలా మంది విద్యార్థులు ఎంతో బాధపడుతున్నారు. మంత్రిగారు బాధ్యతగా సమాధానం ఇవ్వాలి. బాధ్యతారహితంగా ఉంటే ఎట్లా? న్యాయశాఖమంత్రిగారు కూడా బాధ్యత తీసుకోవాలి.

ఛైర్మన్ :— తప్పకుండా తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— బి. సి., ఎస్. సి. విద్యార్థులు ఎన్నో విధాల బాధపడుతున్నారు. కలెక్టరుగారికి తెలియదు. ప్రభుత్వానికి తెలియదు. మంత్రిగారికి తెలియదు. ఇటువంటి విషయాలు వారి దృష్టికి తెస్తే, మంత్రిగారు తప్పనిసరిగా అభినందించి, సరైన చర్య తీసుకోవాలి కానీ న్యాయశాఖమంత్రిగారు అట్లా చెప్పడం బాధ్యతారహితంగా ఉంది.

ఛైర్మన్ :— తప్పకుండా చర్య తీసుకోబడుతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఒక ముఖ్య విషయం. 10వ తేదీన హెయిల్ స్టార్మ్ వచ్చింది. చాలా జన నష్టం ........

ఛైర్మన్ :— ఎడ్మిట్ చేశాము. ఎల్లుండి వస్తుంది.

(ఇంటరప్షన్)

అందరూ లేచి అడగాలి అంటే ఎట్లా! జీరో అవర్ లేదని సభాపతిగారు కూడా చెప్పారు ........ ....

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— వడగండ్ల వాన విషయంలో మూడు, నాలుగు జిల్లాలలో వారు నోటీసులిచ్చారు. అన్నీ కలిపి ఇవ్వాలి. అనంతపూర్ జిల్లాలో ప్రతి వేసవి కాలంలో హైనా అనే క్రూర మృగం వల్ల చాలా మంది పిల్లలు చనిపోతున్నారు. నివారణ ఆలోచించాలి. దానిపై నోటీసు ఇచ్చాము. అది కూడా రెండు రోజులలో ఎడ్మిట్ చేసి, పోస్ట్ అయ్యేటట్లు చెయ్యాలని కోరుతున్నాను. మంత్రిగారికి మీరు డైరక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నరసింహారెడ్డి :— అధ్యక్షా! నా నియోజక వర్గంలో మూడు రోజుల నుంచి త్రాగడానికి నీరు సప్లయి కావడం లేదు. చార్మినార్ క్రాస్‌రోడ్స్ వద్ద సబ్‌వే కడుతున్నారు. మొన్న వర్షం వచ్చినప్పుడు కూలిపోయింది. పైప్‌లైన్ పగిలిపోయింది. మూడు రోజుల నుంచి చర్య తీసుకోవడం లేదు. 50 వేల మందికో, లక్ష మందికో కరువు ఏర్పడింది. ట్యాంకర్స్ కూడా

ఏర్పాటు చేయడం లేదు. చాలా సీరియస్ విషయం. నా నియోజకవర్గానికి వెడితే గొడవ చేస్తున్నారు. రిపేర్ అయ్యేవరకూ ట్యాంకర్స్ ద్వారా మంచినీరు సప్లయి చెయ్యాలి. తీవ్ర సమస్య. నీరు లేకపోతే ఎట్లా ఉంటారు? చాలా ఇబ్బంది పడుతున్నారు.

ఛైర్మన్ :—చూస్తాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—మంత్రిగారు సమాధానం చెప్పాలి.

ఛైర్మన్ :— జీరో అవర్‌లో ప్రశ్న వేయడమూ, వెంటనే సమాధానం కావాలనడం ఏమిటి?

శ్రీ నాయని నరసింహారెడ్డి :—చెప్పవచ్చు కదా? తీవ్రమైన సమస్య ఇది. సంబంధిత మంత్రిగారు లేకపోతే న్యాయశాఖ మంత్రిగారయినా చెప్పవచ్చు, ఇదేం అన్యాయం? అరణ్యరోదనేనా మేము చెప్పేది. వినేవారు, పట్టించుకునే వారు లేరా? మీరే చెప్పాలి.

ఛైర్మన్ :— నేను చెప్పిస్తాను. కూర్చోండి. తెలియచేస్తాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— వెంకటేశ్వరా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు 15 రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు.

ఛైర్మన్ :— ఎడ్మిట్ చేశాము. సీరియస్‌నెస్ బట్టి ఎడ్మిట్ చేయడం జరిగింది. చర్చకు వస్తుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— 10వ తేదీన భారీ వర్షాల వల్ల నగరంలోని రాంనగర్ బ్రిడ్జి పైన శ్రీనివాస్ అనే వ్యక్తి కొట్టుకుపోయి చనిపోయి, గోల్ నాకాలో తేలాడు. 25 సంవత్సరాల యువకుడు. ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. వెంటనే రాంనగర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. నాలుగు సంవత్సరాల నుంచి అడుగుతున్నాము. శాంక్షన్ అయినా ఇప్పటికి పని జరగడం లేదు. వెంటనే ఆ పని చేయాలి.

ఉ॥ 10-50 శ్రీ కె. ఆదెన్న :— అధ్యక్షా! నా నియోజకవర్గంలోని టంగుటూరులో హరిజన మహిళను కాల్చి చంపారు — ఈ నెల 3వ తేదీన. దాని మీద 304 ఇచ్చాను....

ఛైర్మన్ :— పరిశీలిస్తాము — మీరు నోటీసు ఇచ్చారు కదా.

రూలు - **304** క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :

## ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి

శ్రీ జి. శ్యామసుందర శివాజి :— అధ్యక్షా! శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలంలోని కౌసల్యాపురం గ్రామానికి చెందిన 37 ఎకరాల భూమి విషయమై ఒక వివాదం గురించిన స్టేట్‌మెంట్ ఈ మధ్యన పేపర్లలో రావడం జరిగింది. ఆ పేపర్ స్టేట్‌మెంట్ ప్రకారం చూస్తే-ఇప్పుడు నేను చెప్పిన 37 ఎకరాల భూమి మన రాష్ట్రానికి చెందింది అయినప్పటికీ-ఒరిస్సా రాష్ట్రానికి చెందిందని అంటూ అక్కడి కోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలుస్తున్నది. గంజాం జిల్లా పర్లాకిమిడి జుడిషియల్ మెజిస్ట్రేట్ తీర్పు యివ్వడం జరిగింది. అయితే ఈ తీర్పు గురించి ఆలోచిస్తే-కేవలం మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికారుల నిర్లక్ష్యంవల్ల ఈ పరిస్థితి వచ్చింది-మనరాష్ట్రానికి చెందిన న్యాయవాదులు హాజరు కాకపోవడంవల్ల ఈ పరిస్థితి వచ్చినట్లు-అక్కడ పేపర్లలో వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. దీని ఫలితంగా ఈ 37 ఎకరాలే కాకుండా ఆ స్థలంలో కొన్ని ఇళ్ళు, ఒక పాఠశాల స్థలం కూడా ఒరిస్సాకు చెందిందంటూ తీర్పు ఇచ్చారని-ఆ పేపర్ల వార్తవల్ల తెలుస్తున్నది. ఈ తీర్పు వచ్చిన వెంటనే ఒరిస్సా అధికారులు రంగంలోకి దిగి ఈ 37 ఎకరాలకు సంబంధించిన భూమిలో ఎర్రజెండాలు పాతి, ఒరిస్సా పోలీసు ఫోర్సును ఉపయోగించి, రైతుల నుంచి శిస్తు వసూలు చేయడం ప్రారంభించారు. అయితే అప్పుడే ఈ రైతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి శిస్తులు కట్టడం జరిగింది. అనాదిగా ఆంధ్రులమని అనుకొంటున్నవారి పరిస్థితిని ఒకసారి ఆలోచించాలని మంత్రిని కోరుతున్నాను. ఈ విషయం మీద పేపర్లలో వార్తలు రాగానే అక్కడి రైతులు స్పందించి, ప్రజలు స్పందించి అధికారులకు విజ్ఞప్తి చేసినారు. అయినా ఆంధ్రప్రదేశ్ అధికారులనుంచి ఏవిధమైన రక్షణ గానీ, సహాయం గానీ, ఆఖరికి సానుభూతి కూడా అక్కడి ప్రజలకు లేకుండా పోయింది. అంతే కాకుండా ఈ విషయం అక్కడి ప్లానింగ్‌బోర్డు సమావేశంలో కూడా ప్రస్తావించడం జరిగింది. అధ్యక్షా, ఈ విషయంమీద మీరు కూడా సిగ్నెటరీ కనుక మీకు కూడా తెలుసు. ప్లానింగ్ బోర్డులో మంత్రి సమాధానం ఇచ్చారు-1961 నుంచి ఈ సమస్య ఉందని-1961 నుంచి సరిహద్దు తగాదా ఉన్న సందర్భములో ఒరిస్సా కోర్టు తీర్పు ఇచ్చేవరకు అక్కడి జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారు? ఈ తగువు ఇలా ఉంటూ

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి.

ఉండగానే-పాతపట్నం మండలంలో అత్తిసురికలు గ్రామంలో మరొక 10 ఎకరాల భూమి వివాదం కూడా మొదలయింది. అది కూడా ఒరిస్సాకు చెందిందని అక్కడి అధికారులు ప్రకటించడం-ఆ 10 ఎకరాల స్థలం మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నా-ఈ 10 ఎకరాలకు ఒరిస్సా ప్రభుత్వం ఒరిస్సాలో ఉన్న హరిజనులకు పట్టాలు ఇచ్చినట్లు పేపర్ వార్తలను బట్టి తెలుస్తున్నది. ఈ ఒరిస్సా అధికారులతో సరిహద్దు వివాదం అన్నది నిత్యం జరుగుతున్నది. ఈ విషయం ప్లానింగ్ బోర్డులో ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. మందస మండలంలో చిన్ననీటి పథకం కళింగదళ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతున్నది. ఆ నిర్మాణం పని జరుగుతున్నప్పటికి కూడా ఒరిస్సా అధికారులు ఒరిస్సా పోలీసు సహాయంతో వచ్చి, అక్కడ పనిచేస్తున్న కూలీలచేత పని ఆపుచేయించి, వారి పనిముట్లనుకూడా తీసుకుపోయారన్న సంగతిని మంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్లానింగ్ బోర్డులో కలెక్టరు దృష్టికి తీసుకువచ్చి, ఒరిస్సా అధికారుల దృష్టికి తీసుకురమ్మని చెప్పడం జరిగింది. అయినా ఏమీ జరగలేదు. ఈ బోర్డర్ డెస్ప్యూట్‌ను ఎలా ఎదుర్కొంటుందనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా మందస మండలం, తాళ్ళ గ్రామ పంచాయితీ సర్పంచ్ జోగారావు ఇంటిపై ఆగస్టు 20వ తేదీ 11-00 గం.లకు ఒరిస్సా పోలీసులు, ఒరిస్సా ఫారెస్టు అధికారులు దాడి చేయడం జరిగింది. ఈ విషయం కూడా ప్లానింగ్ బోర్డులో చెబితే నిజమేనని ఒప్పుకొన్నారు. కలప దొంగతనం జరిగింది, అది సర్పంచ్ ఇంట్లో ఉండవచ్చునని దాడిచేశారు. ఆయన అప్పుడు ఇంట్లోలేడు. ఆయన తన ఇంట్లోనుంచి ధనం తీసుకెళ్ళారని పోలీసులకు రిపోర్టు చేయడం జరిగింది. సర్పంచ్ ఇరుగు పొరుగు వారిని చెట్లకు కట్టి కొట్టడం కూడా జరిగింది. ఈ విషయం ప్లానింగ్ బోర్డులో అడిగితే-ఒరిస్సా అధికారులు ఇలాంటి చర్యలకు పూనుకోకుండా చూడగలరని మన అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడు-ఒరిస్సా అధికారుల దృష్టికి డైరెక్టుగా తీసుకు వెళ్ళలేము, అక్కడి చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్ళాలి అని చెప్పారు తప్ప దీని విషయం నిర్దిష్టమైన చర్యలు తీసుకున్నారో లేదో తెలియదు. కోర్టుకు సంబంధించిన వివరాలు మంత్రి సమాధానంలో చెప్పిన తరువాత ఇంకా కొన్ని విషయాలు అడగదలచుకొన్నాను.

శ్రీ డి. నారాయణరావు :—అధ్యక్షా! ఈవిషయం శివాజీగారు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలంలో కౌసల్యాపురం అనే గ్రామంలో ఈ వివాదం ఉంది. ఇది 37 ఎకరాలకు సంబంధించింది. దీనికి మూలమైన కారణం ఏమంటే-కౌసల్యాపురం ఆంధ్రలోను, హట్టుబంగి అని ఒరిస్సాలోను, రెండూ ప్రకప్రక్కన రెండు వీధులుగా ఉంటాయి. ఈ భూమిని పర్లాకిమిడి జమిందారు ఇనాముగా ఇచ్చాడు. జమిందారు ల్యాండుగా ఉంది 1963-68 వరకు-ఇనాం భూమి. అప్పటి మద్రాసు రాష్ట్రంలోను, తరువాత ఆంధ్ర

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు
తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి
గురించి.

రాష్ట్రంలోను, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను-ఈ 37 ఎకరాలకు రైతులు శిస్తు ఈ ప్రభుత్వానికి కడుతూ ఉండేవారు. 1957 తరువాత ఒరిస్సా ప్రభుత్వం సర్వే జరిపి ఈ 37 ఎకరాలు ఒరిస్సా భూభాగంగా చూపించారనే విషయం పచ్చాత్-ఒరిస్సా రెవిన్యూ అధికారులు అక్కడ ఉన్న రైతులకు భూమి శిస్తు కట్టమని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ వివాదం తలెత్తేప్పటికి ఒరిస్సా, ఆంధ్ర ప్రభుత్వాలను పార్టీలుగా చేర్చి పర్లాకిమిడి కోర్టులో కేసు వేశారు. అయితే ఒరిస్సా న్యాయవాదులు హాజరయ్యారు. ఆంధ్ర న్యాయవాదులు హాజరవనందున పర్లాకిమిడి ట్రయల్ కోర్టులో ఒరిస్సా ఫేవర్‌లో తీర్పు ఇచ్చారు. దాని మీద జిల్లా జడ్జి కోర్టుకు వెళ్ళారు. జిల్లా కోర్టులో ఆంధ్ర న్యాయవాదులు హాజరు కాకపోవడం వల్ల ఒరిస్సాకు శిస్తు చెల్లించాలని చెప్పారు. ఇనాందారు చనిపోయాడు. ఈ లిటిగేషన్ ప్రొలాంగ్ అవుతున్నందున వారు ఒరిస్సా హైకోర్టుకు వెళ్ళారు. కేసు ఎడ్మిట్ అయింది గానీ స్టే రాలేదు. అపీల్ చేయడం అవలేదు. 1984 తరువాత జిల్లా కోర్టులో జడ్జిమెంటు వచ్చిన తరువాత ఒరిస్సా రెవిన్యూ అధికారులు వేచి చూసారు. ఎప్పటికీ రైతుల నుంచి హైకోర్టు నుంచి స్టే రాకపోవడంతో రైతుల శిస్తుల బకాయీలు చెల్లించవలసిందిగా 1988 సంవత్సరము అక్టోబరులో మొత్తం శిస్తు కట్టమని నోటీసులు జారీచేయడం జరిగింది. ప్రతి సంవత్సరము కట్టనందువలన ఒకేసారి కట్టవలసి వచ్చినందువలన 20 వేల రూపాయల వరకు రైతులు శిస్తు కట్టవలసి వచ్చింది. నోటీసులు యిచ్చిన వెంటనే ఒకేసారి 20 వేల రూపాయలు కట్టవలసి వచ్చినందున ఈ రైతులు కొత్తూరు రెవిన్యూ మండలాధికారిగారికి, శ్రీకాకుళం జిల్లా కలెక్టరు గారికి వారు విన్నవించుకున్నారు. ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోనందువలన ప్రభుత్వము తరఫున నుంచి కటక్ హైకోర్టు నుంచి స్టే తీసుకుని రాకపోవడం వలన నవంబరు 20 లోగా స్టే రాకపోవడం వలన దీనివలన ఆలోచన చేయకపోవడం వలన వారు కట్టనందున ఒరిస్సా అధికారులు వారిని అరెస్టుచేసి పర్లాకిమిడి జైలులో రైతులను నిర్బంధించారు. వారు క్షితికి లోను అయ్యారు. ప్రభుత్వ నిర్లక్ష్యము వలన యిది జరిగినటువంటి విషయం అని గమనించాలి. నేను స్వయంగా ఆ ఊరు వెళ్ళాను. ఒరిస్సాలో ఆంధ్రులను ఎందుకు నిర్బంధించవలసి వచ్చింది, మేము చాలా బాధపడ్డాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పట్టించుకోలేదు అని నాకు స్వయంగా అక్కడ రైతులు చెప్పారు. వారు మానసికంగా చాలా బాధపడుతున్నారు. కాలనీ కట్టుకున్నారు. అందులోనే ఒక బడి ఉంది. యివి అన్నీ ఈ 37 ఎకరాలలోనే ఉంది. పాతపట్నం మండలంలో అదిసూరి గ్రామంలో ఉన్న 10 ఎకరాల భూమి భూస్వాములకు డిక్లేరు చేస్తూ పట్టాలుయిచ్చారు. అక్కడ అనాదిగా సాగుచేస్తున్న రైతులకు సర్‌ప్లస్ హోల్డర్సుకు ఘర్షణ ఏర్పడినది. దీనిమీద

ప్రభుత్వము స్పష్టమైన వైఖరి తెలియచేయాలి. ఒరిస్సా రాష్ట్రానికి దగ్గరగా శ్రీకాకుళం జిల్లా ఉంది. ఏమిటి సంబంధములేదని ప్రభుత్వము అనుకోకుండా దీనిపై స్పష్టమైన వైఖరి ప్రభుత్వము తెలియచేయాలి. మా నియోజక వర్గములోని హెడ్ వర్క్స్ చాలా భాగము ఒరిస్సాలోనే ఉన్నాయి. ఫారెస్ట్, ఎడ్యుకేషనుకు సంబంధించి సమస్యలు ఉన్నాయి. వీటి గురించి సరియైన అవగాహన గురించి విస్తృతమైన పరిశీలన జరపడానికి ఒక హైపవరు కమిటీని నియమించాలని కోరుతున్నాను. ఈ సమస్య మీద ప్రభుత్వ వైఖరి ఏమిటో కూడా స్పష్టముగా తెలియచేయాలి.

శ్రీ మహమ్మద్ రజబలీ :— అధ్యక్షా! పాయింటు ఆఫ్ ఆర్డరు.... మంత్రులు దగ్గుపాటి వెంకటేశ్వరరావుగారు, వసంత నాగేశ్వరరావు గారు యిద్దరు కూడా సభ బయట....

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— అవి ఏమీ కూడా రికార్డులోకి పోదు.

శ్రీ మహమ్మద్ రజబలీ :— నేను ఏమీ అనడం లేదు.

చైర్మను :— నా కన్‌సెంటు తీసుకోకుండా మాట్లాడితే ఏదీ కూడా రికార్డ్సులోకిపోవు.

శ్రీ మహమ్మద్ రజబలీ :— .... నేను తప్పు ఏమీ మాట్లాడంలేదు....

చైర్మను :— మీరు ఏ రూలు క్రింద మాట్లాడుతున్నారు ?

శ్రీ మహమ్మద్ రజబలీ :— అక్కడ గుమికూడి పారలెల్‌గా మీటింగు జరిపే దాని మీద మాట్లాడుతున్నానండి....

Chairman :— If you speak without my permission it will not go into the record.

(Interruptions)

శ్రీ మహమ్మద్ రజబలీ :— కుస్తీలు పట్టుకుని మోహరించి కూర్చొని ఉన్నారు. దాని వలన ఇబ్బందిగా ఉంది. ఏదైనా ఉంటే ఇక్కడకు రమ్మనమనండి. ....

చైర్మను :— సభలో ఏదైనా అంతరాయం కలిగితే పాయింటు ఆఫ్ ఆర్డరు రైజ్ చేయవచ్చు. There is no point of order. It is not allowed. Please resume your seat.

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు
తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి
గురించి.

శ్రీ మహమ్మద్ రజబలీ :— నేను ఏమీ శాసనసభను అగౌరవపరచడం లేదు. అక్కడ వద్దు, ఏదైనా ఉంటే యిక్కడ జరుపుకోండి అని చెబుతున్నాను. యింతమంది సభ్యులు సెంట్రల్ హాలులోకి ఎట్లాగు వెళ్ళగలిగారు? ఏమైరు పర్మిషను లేకుండానే వారు వెళ్ళారా? యిక్కడ ఒక సభ. అక్కడ పక్ష ఏమిటి? ....

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా! ఆంధ్రప్రదేశ్‌కు, ఒరిస్సాకు సరిహద్దు వివాదము ఏర్పడడము చాలా విచారకరమైన విషయం. ఈ రాష్ట్ర ప్రభుత్వము ఏమి చేస్తున్నదో నాకు అర్థము కావడంలేదు. ఈ రాష్ట్రాలు భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడినవి. కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో బిల్లు పెట్టి పాసు చేయడం జరిగింది. పరిహద్దులు నిర్ణయించారు. సర్వే చేశారు. గ్రామాలు నిర్ణయించారు. ఏ రాష్ట్రములో ఏ గ్రామం, ఏ సర్వే నెంబరు ఏ సరిహద్దు అనేవి అన్నీ కూడా నిర్ణయించడం జరిగింది. పార్లమెంటు బిల్లు పాసు చేసింది. పార్లమెంటు ఒప్పుకున్నది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఒరిస్సాకు ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దులు నిర్ణయించిన తరువాత ఈ రెండు రాష్ట్రాలకు ఎందుకు తగాదాలు రావలసి వచ్చినవో నాకు అర్థము కావడం లేదు. న్యాయస్థానాలకు పోవడానికి వీలు లేదు. న్యాయస్థానాలు జోక్యము కల్పించుకోవడానికి వీలులేదు. ఈ పరిస్థితులు యిట్లాగు ఉంటే రాష్ట్ర ప్రభుత్వముగాని, రెవిన్యూ మినిష్టరు గాని, సంబంధిత అధికారులు గాని ఈ వివాదాన్ని ఎందుకు పరిష్కరించడం లేదు. ఎందుకు యిటువంటి పరిస్థితులు రావలసి వచ్చింది.? వెంటనే దీని గురించి చర్యలు తీసుకునేందుకు ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఇందులో న్యాయస్థానాలు జోక్యము చేసుకోవడానికి వీలు లేదు. 10 ఎకరాలు, 37 యకరాలు అదనంగా ఒరిస్సావారు వచ్చి ఆక్రమించుకున్నట్లుగా ఉంది. ఆక్రమించుకుంటూ ఉంటే- రెవిన్యూ మినిష్టరు గారు ఏమి చేస్తున్నారు, రెవిన్యూ అధికారులు ఏమి చేస్తున్నారు, పోలీసులు ఏమి చేస్తున్నారు.... పోలీసు మంత్రిగారు ఏమి చేస్తున్నారు; ఇవన్నీ చూస్తూ వుంటే వీటి పరిస్థితి అర్థం కావడం లేదు. కాబట్టి ప్రభుత్వము వెంటనే జోక్యము చేసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. ఒరిస్సా ప్రభుత్వముతో, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, స్కూలు భవనాలను ఆక్రమణ చేశారని, గ్రామాలను ఆక్రమణ చేశారని సభ దృష్టికి తెచ్చారు కాబట్టి, వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. రెండు ప్రభుత్వ అధికారులు ఒకచోట సమావేశమై, మన భూమి ఎంత వారి స్వాధీనంలో వుందో ఆ భూమిని తిరిగి తీసుకొనడానికి వెంటనే పూనుకోవలెను. న్యాయ స్థానాలకు పోడానికి వీలులేదు. న్యాయ స్థానాల్లో వున్న కేసులను విత్‌డ్రా చేసుకోవలసిన అవసరముంది. మన యొక్క న్యాయవాది అక్కడకు వెళ్ళారట. ఏవిధంగా వెళ్ళారు? వారికి ఎవరు ఆదేశాలిచ్చారు? అతను వెళ్ళవలసిన అవసరం ఏమి వచ్చింది?

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి.

దీనిపై సత్వర చర్యలు తీసుకొనవలెనని మీద్వారా రెవిన్యూ మంత్రిగారిని, అధికారులను కోరుతూవున్నాను. న్యాయవాది అక్కడకు పోయినా, పిటిషన్ హియరింగ్‌కు వచ్చినప్పుడు అతను అక్కడకు పోకపోవడం దీనివెనుక ఏమి వుందో అర్థం కావడం లేదు. సత్వర చర్యలు తీసుకోవలెనని, రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా! వివాదము ప్రస్తుతానికి కౌసల్యాపురం గ్రామానికి సంబంధించిన 35 ఎకరాల సమస్య, అత్తిసూరి గ్రామానికి సంబంధించి 10 ఎకరాల వరకు సమస్య వున్నప్పటికీ, ఈ సమస్య చాలా లోతయినటువంటిది. మన ప్రభుత్వము ఇప్పటికయినా జాగ్రత్త వడాలని మనవి చేస్తున్నాను. రాష్ట్రము పునర్ విభజన జరిగిన సందర్భంలో కొన్ని పరిహద్దు నిర్ధారణలు అశాస్త్రీయంగా జరిగాయి. ఆ రోజున కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా చెప్పింది. ఒక్కొక్క గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, ఏ భాష మాట్లాడే ప్రజలు మెజారిటీగా వుంటే, వాళ్ళను ఆ భాషా ప్రయుక్త రాష్ట్రములో కలిపివేయాలని చెప్పడం జరిగింది. కానీ ఆ నాటి కాంగ్రెసు పాలకులు దాన్ని పెడచెవిని పెట్టారు. దాని ఫలితంగానే అటు మహారాష్ట్ర, కర్నాటక తగాదాలు చూస్తున్నాము. ఇపుడు మనము ఒరిస్సా ఆంధ్రకు చూస్తున్నాము. ఒక విధంగా చెప్పాలంటే దీనికి పెద్ద చరిత్ర వుంది. తెలుగు మాట్లాడే ప్రజలు ఈ రోజున కోరాపుట్ జిల్లాలో, గంజాము జిల్లాలో చాలా హెచ్చు సంఖ్యలో వున్నారనేది తెలుసు. పర్లాకిమిడి లాంటి మునిసిపాలిటీలోనే కాకుండా, శాసన సభలో కూడా వరుసగా తెలుగు మాట్లాడే వారు ఎన్నికయి వస్తూవున్న సంగతి మనము చూస్తున్నాము. అంటే తెలుగు ప్రజలు ఎవరు మెజారిటీలో వున్నారో స్పష్టమవుతున్నది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఏమిటంటే, ఈ రోజు సరిహద్దు గ్రామాలలో ఏ భాష మాట్లాడేవారు మెజారిటీలో వుంటే. ఆ ప్రక్క రాష్ట్రములో దాన్ని కలిపే అవసరముంది. ఆనాడు 1975లో బీహారు నుండి ఒరిస్సా స్టేట్ ఏర్పడుతున్నప్పుడు, అప్పటి పర్లాకిమిడి జమీందారు శ్రీకృష్ణ చంద్ర గజపతి గారు తాను ఒరిస్సా రాష్ట్రానికి ప్రైయిమినిష్టరు కావడం, ఆయన ఆ సందర్భంలో మద్రాసులో వున్న తెలుగు మాట్లాడే సరిహద్దు ప్రాంతాలను, జమీందారి తన పరిసర గ్రామాలను అన్నింటిని ఒరిస్సా స్టేట్‌లో కృత్రిమంగా కలిపి వేయడం జరిగింది. ఇది చారిత్రిక సత్యం. ఇప్పటికయినా మన రాష్ట్ర ప్రభుత్వము పొరుగు రాష్ట్రం అయిన ఒరిస్సాతో సామరస్య పూర్వకంగానే చర్చలు జరిపి, పరిష్కరించుకోవలెను. 35 ఎకరాలకే, 10 ఎకరాలకే పరిమితం కాకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లా, పాడేరు డివిజన్‌లో సుమారు 20 గ్రామాలలో 10 వేల ఎకరాల భూమి మీద ఈ రోజు కూడా ఒరిస్సాలో వున్న జయపురం మహారాజాగారు వారి పెత్తనమే కొనసాగిస్తున్నారు. ఆయన ఇనాం

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు
తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని
గురించి.

భూములవి. అందులో మైకా, రెడాక్సైయిడు, ఫాస్పేటు, గ్రాఫయిట్ ఇలాంటి అనేకం విలువైన ఖనిజాలు వున్నాయి. వీటి మీద వారి అధికారముంది. వారి కౌలే నడుస్తున్నది. చివరకు ఇనామ్ ఎబాలిషన్ అయిన తరువాత కూడా మనవారు సర్వే చేయలేకపోతున్నారు. అక్కడి ప్రజలకు ఈ భూమి మీద హక్కులు లేకుండా పోతున్నవి. జయపురం మహారాజా వారే వారు ఇష్టమొచ్చిన వారికి కౌలుకు, ఉప కౌలుకు ఇవ్వడం, ప్రజలకు హక్కు లేకుండా పోవడమే కాకుండా, ఆ భూములన్నీ వారి అధీనంలోనే కొనసాగుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే, అలాంటి పరిస్థితి వున్నప్పుడు, ఇది మామూలు సమస్యగా చూడకూడదు. మొత్తం సమస్యను కూలంకషంగా పరిష్కరించి పునర్విచారణ జరిగే విధంగా స్పష్టమైన కార్యక్రమం ఒక వైపు నుండి తీసుకొనవలెను. వెనువెంటనే కౌసల్యాపురం గ్రామం, అత్తిసూరి గ్రామానికి సంబంధించిన ఈ వివాదంలో చిక్కుకున్న భూములను మనకు దక్కేలా చర్యలు తీసుకొనవలెనని, ఇందులో పాలసీ ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా! గౌరవ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని శ్రీకాకుళం జిల్లా, అదేవిధంగా ఒరిస్సా రాష్ట్రానికి మధ్య సరిహద్దులో వున్న కౌసల్యాపురం గ్రామానికి, అత్తిసూరి గ్రామాలకు సంబంధించిన విషయాలను, వారి ఆందోళనను అక్కడ జరుగుచున్న విషయాలను కూడా తెలియజేశారు. అయితే అక్కడ ఎవరో దాడి చేయడమో, యింకొకటో కాకుండా, జరిగిన విషయాలను తమద్వారా సభ దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి తెలియజేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలోని కౌసల్యాపురం గ్రామం వెనుకటి పర్లాకిమిడి ఎస్టేటులో ఉండేది. ఈ ఎస్టేటు ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో చేరి వుంది. ఈ ఎస్టేటు 1948, ఆంధ్రప్రదేశ్ ఎస్టేటుల (రద్దు, రైత్వారీగా మార్పిడి) చట్టం క్రింద 1954లో తీసుకోబడింది. సర్వే తరువాత 1971 ఫసలీలో సెటిల్‌మెంటు రేట్లు ప్రవేశ పెట్టబడ్డాయి.

కౌసల్యాపురం శ్రీకాకుళం జిల్లాలోని వెనుకటి పాతపట్నం తాలూకాలో ఉంది. ఇప్పుడు కొత్తూరు రెవిన్యూ మండలంలో వుంది. కౌసల్యాపురం గ్రామంలో శ్రీ టి. రామచంద్రరావుకు, ఇతర పట్టాదార్లకు 1(ఎ) నుండి 9 వరకు గల పట్టా నెంబర్ల క్రింద 38.16 ఎకరాల భూమి ఉంది. 1371 ఫసలీలో సెటిల్మెంటు రేట్లు ప్రవేశ పెట్టినప్పటి నుంచీ, కౌసల్యాపురం పట్టాదార్లనుండి భూమి శిస్తు వసూలు చేస్తున్నారు.

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి.

మొదటిసారిగా పర్లాకిమిడి తాలూకా తహసిల్దారు ఆ భూములు ఒరిస్సా రాష్ట్రపు హద్దు ఒంగి గ్రామానికి చెందినవని పేర్కొంటూ, 38 ఎకరాల 16 సెంట్లకు భూమి శిస్తు వసూలుకై 2-10-1960న చర్య ప్రారంభించారు. ఒరిస్సా రాష్ట్రంలో హద్దు ఒంగి కౌసల్యాపురం గ్రామపు భూములకు అనుకొని ఉన్న ప్రక్క గ్రామం.

పై భూముల పట్టాదార్లు పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టులో సదరు భూముల భూమి శిస్తు వసూలుకు రెండు రాష్ట్రాలలో ఏ రాష్ట్రం న్యాయమైన హక్కుదారో తేల్చవలసిందని కోరుతూ టి. ఎస్. 11/61 నెంబరు దావాను ఫైలు చేశారు. జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు తగాదా భూములపై భూమి శిస్తును ఒరిస్సా ప్రభుత్వం వసూలు చేయడాన్ని నిలుపుదల చేస్తూ తాత్కాలిక ఉత్తరువులు మంజూరు చేశారు. 13-12-1961న మధ్యకాలీన నిషేధాజ్ఞ ఉత్తరువును జారీ చేశారు. పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు మధ్యకాలీన నిషేధాజ్ఞ ఉత్తరువుపై ఒరిస్సా ప్రభుత్వం బెర్హంపూర్ సబ్ జడ్జి కోర్టులో అప్పీలు దాఖలు చేసింది. సబ్ జడ్జి క్రింది కోర్టు ఉత్తరువులను రద్దు చేస్తూ, అప్పీలును అనుమతించారు. సబ్ జడ్జి ఉత్తరువులకు వ్యతిరేకంగా వాదులు కటక్‌లోని ఒరిస్సా హైకోర్టులో నెం. 155/63గా రివిజన్ పిటీషనును దాఖలు చేశారు. ఒరిస్సా హైకోర్టు రివిజను పిటీషనును 2-4-1964న పరిష్కరించి ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది. ఒరిస్సా ప్రభుత్వం చేసిన సెటిల్మెంటు ప్రకారం పిటీషనుదార్లు కోర్టులో రెంటును డిపాజిటు చెయడాన్ని కొనసాగించాలనీ, ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించిన మొత్తం పోను మిగిలిన మొత్తాన్ని క్రింది కోర్టు తేల్చిన ప్రకారం డిపాజిటు చేయడానికి హామీ ఇవ్వాలని హైకోర్టు తీర్పులో ఆదేశించింది.

టి. ఎస్. 11/61 నెంబరు అసలు దావాను పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు తన అధికార పరిధిలో లేని కారణంగా కొట్టివేశారు. ఆయన పేర్కొన్న ప్రకారం ఈ విషయాన్ని భారత రాజ్యాంగంలోని 131 పరిచ్ఛేదం క్రింద భారత సుప్రీంకోర్టు పరిష్కరించవలసి ఉంది. ఫిర్యాదుదార్లు పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు ఇచ్చిన తీర్పు, డిక్రీలపై బెర్హంపూరు అదనపు సబ్ జడ్జి సమక్షంలో అప్పీలును దాఖలు చేశారు. అదనపు సబ్ జడ్జి 9-5-1970న అప్పీలును అనుమతించి, యోగ్యతలపై ఈ క్రింది విషయాలను నిర్ణయించడానికిగాను ఈ కేసును ట్రయిల్ కోర్టుకు రిమాండు చేశారు :-

1. దావాలో పేర్కొన్న భూములు ఫిర్యాదిదార్ల స్వాధీనంలో ఉన్నందున ఆర్ (5) సి. పి. సి. ఉత్తరువు ద్వారా దావాను కొట్టివేస్తూ ట్రయిల్ కోర్టు ఇచ్చిన తీర్పు పాటించదగినది కాదు.

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు
తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని
గురించి.

2. ప్రయివేటు వ్యక్తులు రెండు రాష్ట్రాలు అంటే ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలపై దావా వేసినప్పటికీ భారత రాజ్యాంగంలోని 131వ పరిచ్ఛేదంలోని నిబంధనలు ఈ దావా విచారణకు వర్తించవు. అందుచేత, దావా విచారించదగినది కాదంటూ జిల్లా మున్సిఫ్ ఇచ్చిన తీర్పు చట్ట ప్రకారం పాటించదగినది కాదు.

3. క్రిమినలు ప్రొసీజరు కోడు 9వ సెక్షను దృష్ట్యా ఈ దావాకు ఇతర విధంగా కాలదోషం పట్టింది.

4. పూర్తిగాను, సమగ్రంగాను సాక్ష్యాన్ని సమకూర్చేందుకు పార్టీలను అనుమతిస్తూ అన్ని విషయాలను రికార్డు చేసి సమగ్ర విచారణ జరిపేందుకై ఈ దావాను ట్రయిల్ కోర్టుకు రిమాండు చేయాలి. పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు ఈ దావా విచారణ చేసినప్పుడు 1936లో ఒరిస్సా ప్రభుత్వము ఆనాడు ఉన్నటువంటి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరిహద్దు నిర్ణయించబడింది. దానిని ప్రాతిపదికగా తీసుకుని ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఆ రోజు వాళ్లు అంగీకరించి మరి సంఘాన్ని కూడ నియమించడం జరిగింది. ఆ సంఘానికి మధ్యప్రదేశ్‌లోని భూమి రికార్డులు, సెటిల్‌మెంట్ల శాఖ కమీషనరును కమీషనరుగా నియమించాలని కోర్టు సూచించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోర్టుకు తన సమ్మతిని తెలియజేసింది. ఆ ప్రకారంగా కమీషనరు నియామక ఉత్తరువులను కోర్టు జారీ చేసింది. అయినప్పటికి ఆ కమీషనరు ఏ మాత్రము ఆ వ్యవహారంలో జరిగినటువంటి ఏ ఉద్దేశంతోగాని ఆ కార్యక్రమాన్ని చేపట్టడం మాత్రం జరగలేదు.

పర్లాకిమిడి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు అంతిమంగా ఒరిస్సా ప్రభుత్వానికి అనుకూలంగా 3.10-1981 తేదీన ఈ దావాను పరిష్కరించారు. ఈ ఉత్తరువుపై శ్రీకాకుళం జిల్లా కలెక్టరు, 18-11-1981 తేదీన టి.ఎస్. నెం. 15 × 81లో పర్లాకిమిడి సబార్డినేటు జడ్జి సమక్షంలో అప్పీలును దాఖలు చేయగా ఈ అప్పీలును కూడా 5-11-1980వ తేదీన కొట్టివేయడం జరిగింది. క్రింది కోర్టు తీర్పును, డిక్రీని ఖాయపరచడమయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొన్న తరువాత శ్రీకాకుళం కలెక్టరు ఎస్. ఎ. నెం. 62/84లో కటక్‌లోని ఒరిస్సా హైకోర్టులో రెండవ అపీలును దాఖలు చేశారు. అపీలు ఇంకా పెండింగులో ఉంది.

సర్వే, సెటిల్‌మెంట్లు, భూమి రికార్డుల శాఖ డిప్యూటీ డైరెక్టరు అధిపతిగా వున్న సర్వే యూనిట్‌లో 5-11-1989 తేదీగల రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 4743 జీ. ఓ. లో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర

సరిహద్దు వివాదాలను పరిశీలించి, పరిష్కరించడానికై సంయుక్త పరిశీలక బృందం ఒకటి మంజూరైంది. ఒరిస్సా ప్రభుత్వం కూడ ఇదేమాదిరి చర్య తీసుకుంది. సంయుక్త పరిశీలన బృందం పరిశీలించవలసిన గ్రామాలలో కౌసల్యాపురం ఒకటి. సంయుక్త పరిశీలక బృందం శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుండి విజయనగరం జిల్లాలోని పార్వతీపురం వరకు 620.42 కిలో మీటర్ల పొడవున సరిహద్దును సర్వే చేసి ఈ సర్వే చేసినటువంటి ప్రాంతాలలో అయిదు గ్రామాలు వివాదాస్పదమైన గ్రామాలుగా గుర్తించడం జరిగింది. మరి ఆ సర్వే పూర్తికాకుండానే ఆ సర్వే అండ్ సెటిల్‌మెంటు ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన అంగీకారాన్ని తృణీకరించి ఒరిస్సా ప్రభుత్వం తదుపరి సర్వేని మాని వేయడం జరిగింది. ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం ఆ సర్వేని మానివేసిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం కూడ మనకు ఉన్నటువంటి అధికారులను అక్కడ నుండి విత్‌డ్రా చేయడం జరిగింది. కౌసల్యాపురం కాకుండా ఆ ఒరిస్సా రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఇంకొక వివాదము ముఖ్యమైనటువంటిది కూడ సుప్రీమ్ కోర్టులో ఉన్నది. కౌసల్యాపురం, అదనంగా మునుపటి సాలూరు తాలూకాలోనే కోటియా, బాక్రా గ్రూపు గ్రామాలకు ప్రసిద్ధి చెందిన 22 గ్రామాలు కూడ ఈ సరిహద్దు వివాదము క్రిందకు వస్తాయి. ఈ 22 గ్రామాలకు సంబంధించిన ఒరిస్సా ప్రభుత్వము ఓ. ఎస్. నెం. 10-11-68లో సుప్రీమ్ కోర్టులో రెండు దావాలను దాఖలు చేసింది. గత 20 సంవత్సరాలుగా ఈ దావాలు సుప్రీమ్ కోర్టులో పెండింగులో ఉన్నాయి. ఈ 22 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో ఉన్నాయి. యథాపూర్వ స్థితిని నిర్వహించవలసిందిగా పేర్కొంటూ సుప్రీమ్ కోర్టు తాత్కాలిక ఆదేశాలను జారీ చేసింది. కటక్‌లోని ఒరిస్సా హైకోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించిన తరువాత కౌసల్యాపురానికి సంబంధించిన తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. అయితే ఇప్పుడు సభ్యులు కూడ అదనంగా ఇంకొక శివ కేసును కూడ చెప్పడం జరిగింది. ఇంకొక పది గ్రామాలు వివాదములో ఉన్నాయి. ఈ మధ్యనే ఒరిస్సా అధికారులు వచ్చారు, అని అక్కడ ఉన్నటువంటి పాఠశాల మా కాలనీకి మా రాష్ట్రానికి సంబంధించింది అని చెప్పి గౌరవ సభ్యులు చెప్పారు. ఇక్కడ ప్రభుత్వం అధికారులు ఇచ్చినటువంటి సమాచారములో అది లేదు కాబట్టి ఈ విషయాన్ని కూడ తీవ్రమైనటువంటి సమస్యగా భావించి ప్రభుత్వం తక్షణం చర్య తీసుకుంటుందని అదే విధంగా న్యాయవాదులు ఈ న్యాయ స్థానాలలో ఎటెండు కాలేదు అని ఆ విషయం నిజమైతే ప్రభుత్వం దానిని తీవ్రమైన విషయంగా భావించి అటువంటి లాయర్సు మీద ప్రభుత్వం తప్పని సరిగా చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు
తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని
గురించి.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :—అసలు ఈ గ్రామాలు ప్రి ఇండిపెండెన్సు దగ్గర నుంచి భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజన జరిగిన దగ్గర నుంచి ఒరిస్సా స్టేటులో ఉన్నాయా, మన స్టేటులో ఉన్నాయా, ఏ ప్రభుత్వానికి వారు పన్ను కడుతున్నారు. ఈ వివాదము జరుగు తున్నప్పుడు మరి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు మనం ఏమైనా అప్పీలు పెట్టుకున్నామా ఒరిస్సా ప్రభుత్వము సర్వే విత్‌డ్రా చేసుకుంటే మనం ఎందుకు విత్‌డ్రా చేసుకోవలసి వచ్చింది? దీని మీద ఏమి చర్య తీసుకుంటారు? ఎడ్వకేట్సు ఎందుకు ఎటెండు కాలేదు? ఇంత ప్రిస్టేజియస్ ఇష్యూలో ఇంత సెన్సిటివ్ ఇష్యూలో ఎడ్వకేట్సు హాజరు కాలేదు అంటే వారి చిత్తశుద్ధిని శంకించవలసి ఉంది. తరువాత ఒరిస్సా పోలీసులు మన గ్రామాలలో చొరబడి మన సర్పంచులను ఎదుర్కోడానికి వారికి మన రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందా? మరి లేకపోతే ఒరిస్సా పోలీసులకు అటువంటి విశేషమైన సార్వ భౌమాధికారాలు ఎక్కడనుంచి వచ్చాయి?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—నేను చేసినటువంటి ప్రకటనలో ఆ 22 గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే వివిధ రకాలైన పన్నులు వసూలు చేస్తున్నదని స్పష్టం చేయడం జరిగింది. కౌసల్యాపురానికి సంబంధించిన విషయంలో మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ఉత్తర్వులు దాఖలుపూర్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వసూలు చేస్తున్నటువంటి విషయం యదార్థం. తరువాత కోర్టు ఉత్తరువుల మేరకు ఇక్కడ వసూలు చేసి కోర్టులో డిపాజిట్ చేస్తున్నారు. సర్పంచి మీద దాడి చేయడం ప్రజల మీద దాడి చేయడం అరాచకం సృష్టించడం ఇప్పుడు హవుసులో సభ్యులు చెప్పారు కాబట్టి ప్రభుత్వం సమాచారం తెలుసుకుని అక్కడ ఉన్నటువంటి జిల్లా కలెక్టరుకి ఒరిస్సా సరిహద్దు రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లా కలెక్టరుతో సంప్రదించి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికి సమాచారము తెప్పించుకుని గౌరవ సభ్యులకు తెలియజేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :—సర్వే అండ్ సెటిల్‌మెంటు వారిని గురించి గవర్నమెంట్ఆఫ్ ఇండియాకు ఏమైనా విజ్ఞప్తి మనం చేసుకున్నామా?

శ్రీ కె. వెంకటరావు (మల్లేశ్వరం) :—అధ్యక్షా! సుప్రీంకోర్టులో ఈ యిస్యూ ఉంది. అది తేలడానికి కొంత టైము పడుతుంది, అట్లాగనే ఎడ్వకేట్సు కోర్టులో హాజరు కాలేదని అంటున్నారు. నాకు తెలిసినంతవరకూ కూడా డిస్ట్రిక్టు కలెక్టరుకు ఈ బోర్డర్ తగాదాలు అవి క్రిమినల్ అయినా, సివిల్‌వి అయినా మన గవర్నమెంటుతో సంప్రదింపులు చేసి ఆయన చర్యలు తీసుకోవడానికి లేటు అవుతుంది. కాబట్టి కలెక్టరుకు అన్ని అధికారాలు యిచ్చి ఎడ్వకేటు ఫీజు యివ్వడం, కోర్టుకు ఎడ్వకేట్సును పంపడం వాటికి సంబం ధించిన అధికారాలు కలెక్టరుకు యివ్వాలి. ఇపుడు ఏ గ్రామాలు తగాదాలో

ఉన్నాయన్నారు. ఆ 5 గ్రామాల పేర్లు ఏమిటి? ఆ గ్రామాల లాండు రెవిన్యూ ఏ ప్రభుత్వం వసూలు చేయాలి. కొన్ని గ్రామాలలో లాండు రెవిన్యూ వసూలుకు జప్తులు చేయడం, పశువులను తీసుకుపోవడం జరుగుతోంది. పాతపట్నం గ్రామలలో అట్లాగు జరిగింది. ఇటువంటి వాటిని నివారించడానికి కలెక్టరుకు ఏమైనా అధికారాలు యిస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఇపుడు ఒరిస్సా బోర్డరులోని గ్రామాలలో లాండు రెవిన్యూ ఒరిస్సా ప్రభుత్వం కలెక్టు చేస్తున్నది. మన ప్రభుత్వం కూడా రైతుల నుంచి పన్నులు వసూలు చేస్తున్నది. అట్లాగు రెండు విధాల పన్నులు వసూలు జరుగకుండా ఉండే బాధ్యత మంత్రిగారు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. నారాయణరావు :—హైకోర్టులో దావా తేలేంతవరకూ ఈ పన్నులు వసూలు చేసినవి కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. అట్లా డిపాజిట్ చేస్తే ఒరిస్సా రెవిన్యూ అధికారులు గత సంవత్సరంలాగా కాకుండా ముందు ముందు ఏ విధమైన వత్తిడి రైతుల మీద చేయరా? తరువాత మంత్రిగారు వకీళ్ల మీద చర్య తీసుకుంటామంటున్నారు. కాని వారు పేరుమోసిన హైకోర్టు ఎడ్వకేటు వామనరావుగారు. వారికి ఈ ప్రభుత్వం ఫీజు య్వలేదు. అటువంటప్పుడు వారిమీద ఏమి చర్య తీసుకుంటాము. తరువాత కౌసల్యాపురం రైతులు తమపన్నులు కోర్టుకు చెల్లించాలా, లేకపోతే ఒరిస్సా గవర్నమెంటుకు చెల్లించాలా అనేది స్పష్టంగా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—అధ్యక్షా! కౌసల్యాపురంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 38 ఎకరాల 18 సెంట్ల భూమి విషయంలో ఒరిస్సా ప్రభుత్వం యిప్పటికే పన్ను వసూలు చేస్తున్నది వాస్తవం కాదా? భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు-1956లో మన రాష్ట్రం ఏర్పడింది. అప్పుడు మన రాష్ట్ర బోర్డర్సు, ఒరిస్సా రాష్ట్ర బోర్డర్సు విషయంలో సర్వే సెటిల్‌మెంటు జరిగింది. అయినా యీ వివాదము ఎందుకు వస్తున్నది? ఈ 22 గ్రామాలకు ఒరిస్సా ప్రభుత్వం కిస్తు వసూలు చేస్తున్నది వాస్తవమా? గత 20, 30 సంవత్సరాల నుంచి ఆ విధంగా పన్ను వసూలు చేస్తుంటే యీ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఇది ఎట్లాగు ఉందంటే 1962 సంవత్సరంలో చైనా దండయాత్ర చేసినపుడు పార్లమెంటులో మన ప్రధానమంత్రి జవహర్‌లాల్‌ను ప్రశ్నించినపుడు, మన భూభాగంలో చైనీయులు ప్రవేశించారు కదా అని అడిగినపుడు అక్కడ ఏమి ఉంది గడ్డే కదాఅన్నారు. ఈ రోజున కూడా అదే విధంగా సభలో ఇపుడు ముఖ్యమంత్రిగారు లేరు. ఒరిస్సా ప్రభుత్వం మన రాష్ట్ర హరిజన సర్పంచ్‌ని చిత్రహింసలు చేస్తే కిమ్మనకుండా కూర్చున్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి రాష్ట్రాల వరకూ సర్వే సెటిల్‌మెంట్స్ జరిగి అన్ని రాష్ట్రాలు తమ బోర్డర్స్‌ను నిర్ణయించు

కున్నారు, కాని ఒరిస్సా ప్రభుత్వం మన ప్రజలపైన రైతులపైన గ్రామాలలో పన్నులు వసూలు చేస్తూంటే ఏమి చర్యలు తీసుకోలేదు. ఒకసారి కమీషన్ వేసిన తరువాత వారి రిపోర్టు ప్రకారం ప్రవర్తించాలి. కమీషన్‌వారు నివేదించిన పద్ధతికి యీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇపుడు సుప్రీమ్ కోర్టులో 20 సంవత్సరాల నుంచి మన రాష్ట్రానికి సంబంధించిన 22 గ్రామాల విషయంలో పెండింగులో ఉందని మంత్రిగారు అంటున్నారు. ఆ 22 గ్రామాలను ఒరిస్సా ప్రభుత్వం క్లెయిమ్ చేస్తున్నదని అంటున్నారు. ఈ 22 గ్రామాలే మనవని వాటిని దక్కించుకోవాలని దానికి పరిమితము అవుతున్నదా? లేక తెలుగు భాష ఎక్కువగా వాడుతున్న ప్రాంతాలేవో వాటిని అయిడెంటిఫై చేసి అవి కూడా మాకు రావాలనీ పెట్టారా? అట్లాగ పెట్టకపోతే యిపుడైనా అలాంటి చర్య తీసుకుంటారా? తీసుకోవాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఇపుడు 22 గ్రామాలకు సంబంధించి వివాదము సుప్రీమ్ కోర్టులో ఉంది. ఈ 22 గ్రామాలకు సంబంధించిన వివిధ పన్నుల అజమాయిషీ మన రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్నదని స్పష్టం చేస్తున్నాను. కాని కౌసల్యాపురంలో లాండు రెవిన్యూ అక్కడ అధికారులు వసూలు చేసి దానిని కోర్టులో డిపాజిట్ చేస్తున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :—మిగతా తెలుగుభాష మాట్లాడే గ్రామాల విషయంలో ఏమైనా అయిడెంటిఫై చేసారా? మన రాష్ట్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వంతో, కేంద్ర ప్రభుత్వంతో ఏమైనా సంప్రదింపులు చేసారా? చేయక పోతే ఇపుడైనా చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—సభ్యులు చెపుతున్న విషయం మీద ప్రభుత్వ దృష్టికి ఏమీ రాలేదు. 1942-43 సంవత్సరంలో మద్రాసు ఒరిస్సా రాష్ట్రాలు ఉన్నపుడు గిల్బ్ అనే ఆయన వచ్చి ఈ బోర్డర్సును నిర్ణయించారు. అయితే దరిమిలా వచ్చిన అవాంతరాలువల్ల ఇటువంటి పరిస్థితి నెలకొనడం జరిగింది. ఈ విషయాన్ని సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తీసుకురాగా వారుకూడా ఒకసారి ఒరిస్సా వారితో చర్చలు జరిపారు. ఈ మధ్యనే ఒరిస్సా అధికారులు మనరాష్ట్ర అధికారుల వద్దకు వచ్చారు. ఒరిస్సా ప్రభుత్వం వారితో మాట్లాడడం జరిగింది. 5 విలేజెస్‌ను అయిడెంట్ ఫై చేసారు. అది అక్కడితో ఆగిపోయింది. ఆసర్వేను కంటిన్యూచేసి ఈ బోర్డర్సును నిర్ణయించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇక ఎడ్వకేట్సు విషయంలో చెప్పారు. వారికి పేమెంట్సు జరగక పోవడంవల్ల కోర్టుకు అటెండు కాలేదని అన్నారు. ఇపుడు కలెక్టరుగారికి లేఖ వ్రాసి వారికి ఏ అధికారాలు కావాలో అడిగి వారిదగ్గరనుంచి సమాధానం వచ్చిన తరువాత ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేస్తుందని మనవి చేస్తున్నాను.

ఒరిస్సా ఉన్నత న్యాయస్థానపు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి.

డాక్టర్ ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :—ఒరిస్సా భూభాగంలో పూర్తిగా ఆంధ్రులు ఉన్న విలేజెస్ ఉన్నాయి. అట్లాగే మన రాష్ట్రంలో పూర్తిగా ఒరియా మాట్లాడే వారి విలేజెస్ ఉన్నాయి. కాబట్టి ఫ్రెష్‌గా ఈ యిస్యూను రైజ్ చేస్తే చాలా కాంప్లికేషన్స్ వస్తాయి. ఇపుడు ఓంకార్‌గారు చెప్పినట్లు చేస్తే కొన్ని గ్రామాలు ఒరిస్సా వారికి యివ్వాలి. ఇది సున్నితమైన ప్రాబ్లెమ్ కాబట్టి జాగ్రత్తగా దీనిని డీల్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం :—అధ్యక్షా! ఈ ఇష్యూ హైకోర్టులో ఉంచన్నారు. ఏదైనా 2 రాష్ట్రాల మధ్యవున్న వివాదాన్ని ప్రభుత్వపరంగా సెటిల్ చేయాలంటే కేంద్ర ప్రభుత్వమే సెటిల్ చేయాలి. ఇక కోర్టు తగాదా ఉంటే సుప్రీంకోర్టే ఒక డెసిషన్ ఇవ్వవలసిన అవసరంఉంది. అందువల్ల సుప్రీంకోర్టుకు వెళ్ళే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? ఇకపోతే సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనను దృష్టిలో పెట్టుకుని సెక్రటేరియట్ నుంచి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని అక్కడికి పంపి వాస్తవాలను తెలుసుకొని, సభ్యులు వెలిబుచ్చిన అనుమానాలపైన ఒక సంపూర్ణమైన రిపోర్టును తెప్పించి ఈ సమావేశాలు పూర్తి అయ్యేలోగా సభ్యులకు సమాచారాన్ని అందజేస్తారా అని మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—అధ్యక్షా! 1966 నుంచి సుప్రీం కోర్టులో పరిశీలనలో ఉంది. అంటే ఇప్పటికి 20 సంవత్సరాలు దాటిపోయింది. అందువల్ల ఈ కౌసల్యాపురానికి సంబంధించిన విషయంలో లా డిపార్ట్‌మెంట్ వారికి కూడా రిఫర్‌చేసి హైకోర్టునుంచి సుప్రీంకోర్టుకు అప్పీలు చేసేందుకు అవకాశం వుంటుందా అంటే వారి సూచనను పరిశీలించడం జరుగుతుంది. 22 గ్రామాలకు సంబంధించిన విషయమే ఇంతవరకు పెండింగులో ఉంది. 1942లో నిర్ధారించబడిన సరిహద్దు రేఖకు సంబంధించిన అంశాలను చూసినప్పుడు సుప్రీం కోర్టులో ఇంటిరియం స్టే ఇవ్వడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని హైకోర్టులో తేలనప్పుడు సుప్రీంకోర్టుకు పోవచ్చుననే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. తిరిగి దానిని లా డిపార్టుమెంట్‌కు రిఫర్‌చేసి వారి సూచనలు తీసుకొని హైకోర్టు నుంచి సుప్రీం కోర్టుకు అప్పీలు చేయవలసివస్తే చేస్తామనే మనవి చేస్తున్నాను. ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించిన సున్నితమైన విషయం. అనేకమైన నూతన సమస్యలు ఇందులో ఇమిడివున్నాయి. అందువల్ల దీనిని జాగరూకతతో చేసుకోవాలి. జాగరూకతతో పరిష్కారం చేసుకోకపోతే మళ్ళీ తిరగదోడవలసిన పరిస్థితులు వస్తాయి. గౌరవసభ్యులు అన్నట్లు సర్వే, సెటిల్‌మెంట్ కమీషనర్, రెవిన్యూ కమీషనర్, అక్కడి కలెక్టరు, జిల్లా శాసనసభ్యులు అక్కడి వాస్తవాలు తెలుసుకొని వారి నివేదిక మేరకు ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

Chairman :—Another item under Rule 304 and the other two Calling Attention Matters are postponed to tomorrow.

# సభా సమక్షములో పుంచిన పత్రములు

Chairman :— All the Papers are deemed to have been laid on the Table of the House

## ANDHRA PRADESH MOTOR CAR ADVANCE RULES 1988

1. A Copy of the Andhra Pradesh Motor Car Advance Rules 1988 issued in G. O. Ms No. 651, G. A (Elec. A) Dated 29-11-1988 as required under Sub Section(3)of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

## THIRTEENTH ANNUAL REPORT OF ANDHRA PRADESH STATE FILM DEVELOPMENT CORPORATION LIMITED FOR 1987-88

2. A Copy of Thirteenth Annual Report of Andhra Pradesh State Film Development Corporation Limited for 1987-88, in compliance with Section 619-A of the Indian Companies Act, 1956.

## ANDHRA PRADESH EDUCATIONAL INSTITUTIONS (ADMISSION OF STUDENTS INTO THE COLLEGE OF PHYSICAL EDUCATION) RULES, 1988

3. A Copy of amendments to the Andhra Pradesh Educational Institutions (Admission of students into the Colleges of Physical Education) Rules, 1986, issued in G. O. Ms. No. 298,Education (Rules) Dated 28-7-88, as required under Sub-Section (3) of Section 99 of the Andhra Pradesh Eduction Act, 1982.

## NINTH ANNUAL REPORT OF THE ANDHRA PRADESH DAIRY DEVELOPMENT CORPORATION LIMITED FOR 1982-83

4. A Copy of the Ninth Annual Report of the Andhra Pradesh Dairy Development Corporation Limited for 1982-83 together with the Auditor's Report and the Report of the Comptroller and Auditor-General of India for the period ended 30-9-1983 in persuance of Section 619-A of the Companies Act, 1956.

Chairman :—Now, the House is adjourned for 15 minutes.

(The House then adjourned at 11-43 a. m. for Tea break)

సభ తిరిగి మధ్యాహ్నం 12-05 గంటలకు సమావేశమైనది
(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రభుత్వ బిల్లులు :

### (1) 1989, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు :

Minister for Excise (Sri R. S. D. P. Appal narasimha Raju :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1989."

Mr. Deputy Speaker :—Motion moved.

(pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1989."

The motion was adopted and the Bill was introduced.

## 1989-90 సంవత్సరమునకు బడ్జెటు

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

| | | |
|---|---|---|
| 1. | అభ్యర్థన నెం. XIVI | సర్వే గణాంక వివరములు |
| 2. | అభ్యర్థన నెం. VIII | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| 3. | అభ్యర్థన నెం. XXX | దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణ |
| 4. | అభ్యర్థన నెం. VII | అబ్కారీ శాఖ నిర్వహణ |
| 5. | అభ్యర్థన నెం. XLIX | స్థానిక సంస్థలు,పంచాయతీరాజ్ నిర్వహణ నష్ట పరిహారాలు మరియు కేటాయింపులు |
| 6. | అభ్యర్థన నెం. V | రెవిన్యూ శాఖ మరియు జిల్లా నిర్వహణ |
| 7. | అభ్యర్థన నెం. VI | స్టాంపులు, రిజిస్ట్రేషను |
| 8. | అభ్యర్థన నెం. XXVIII | సహాయ, పునరావాస కార్యక్రమాలు |
| 9. | అభ్యర్థన నెం. XXIX | ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు సహాయం |

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి):—అధ్యక్షా! రెవిన్యూ శాఖకు సంబంధించి ప్రతిపాదించబడిన డిమాండ్సును ఈ సభలో చాలామంది సభ్యులు సుమారుగా ఒక 60 కట్ మోషన్స్, వారి యొక్క విషయాలకు సంబంధించి, ఇవ్వడం జరిగింది. అదే విధంగా గౌరవసభ్యులు సుమారు 15 మంది వారి యొక్క విలువైన అభిప్రాయాలను, నిత్యమూ రెవిన్యూశాఖలో జరుగుతున్నటువంటి సమస్యలను చెప్పడం జరిగింది. ఆ సమస్యలు, స్థానికంగా, వారి వారి నియోజకవర్గానివి కావచ్చు, లేక వారి పరిధిలో వారికి తెలిసిన ఇంకో ప్రాంతానికి సంబంధించినవి కావచ్చు. అయితే లోపాలు లేవని నేను అనను. కాని లోపాలు ఉండడం సహజం. లోపాలను సరిదిద్దుకోవడంలో విశేషం, గొప్పతనం కూడా వున్నదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గౌరవ సభ్యులు మాట్లాడిన సందర్భంలో మండల వ్యవస్థను గురించి చాలా మంది సభ్యులు స్పష్టంగా చెప్పారు, హర్షించారు కూడా. ఆ వ్యవస్థ మంచిదే కాని, ఆ వ్యవస్థలో కొన్ని లోపాలు వున్నాయని చెప్పడం జరిగింది. ఒక సదుద్దేశ్యంతో, లక్ష్యంతో ఈ మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలుసు. ఎవరు అయితే, నిర్లక్ష్యం చేయబడుతున్నారో, గ్రామీణ ప్రాంతంలో ప్రజల సమస్యలు పెరిగిపోతున్నాయో, ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ లక్ష్యాలను ఎంత వరకు సాధించ గలిగాము? ఎంత వరకు పూర్తి చేయగలిగామనే విషయాలను చర్చల్లో మనం ఒక్కొక్కటి మాట్లాడుకొన్నప్పుడు విషయాలు అవగతమవుతాయి. ఈ మండల వ్యవస్థలో అవినీతి పేరుకుపోయిందని, లంచగొండితనం విశృంఖలంగా ఉన్నదని గౌరవసభ్యులు మనవి చేశారు. అదే విధంగా ఆఫీసులకు వెడితే అధికారులు మ॥ 12.10
వుండడం లేదని గౌరవసభ్యులు మనవి చేయడం జరిగింది. మనందరికీ తెలిసిన విషయమే. ఈ యొక్క అవినీతి, లంచగొండితనం అనేవి ఒక్క రోజులోనో, ఒక్క కలం పోటుతోనో తీసివేయగలిగినవి కాదు. సమాజంలోనే మార్పు రావలసిన అవసరం వున్నది. అయితే వీటిని ఏ విధంగా రూపుమాపాలి అన్న విషయంలో గౌరవసభ్యులు సూచనలు చేయలేదు. ముఖ్యంగా లంచం తీసుకోవడం ఎంత నేరమో, యివ్వడం కూడా అంతే నేరం. ఎవరి పనిని వారు త్వరితంగా పూర్తి చేసుకోవాలనే వుద్దేశంలో గుట్టు చప్పుడు కాకుండా లంచం యిచ్చి చేయించుకునే సందర్భాలు వున్నాయి. వీటిని ఏ విధంగా సరిదిద్దాలనే విషయంలో ప్రభుత్వపరంగా ఆలోచనలు చేస్తున్నాము. ఇప్పటికే అనేక నిఘా విభాగాలను ఏర్పాటుచేసి, అన్యాయం జరుగుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిన అంశాల విషయంలో, ఏవైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు తీవ్ర చర్యలను తీసుకున్న విషయం, గౌరవ సభ్యులకు, తమకు తెలుసు. అదే విధంగా గ్రామీణ స్థాయిలో గ్రామాధికారులను రద్దు చేశారు. గ్రామాధికారులను రద్దు చేసిన తరువాత వేరే ఏర్పాటు లేక ప్రజానీకం యిబ్బందిపడ్డారనే విషయం గౌరవసభ్యులు మనవి చేశారు. వాస్తవమే. అయితే ఈ వ్యవస్థను రద్దు చేయడం పట్ల అందరూ హర్షం తెలియజేశారు. అయితే రద్దు చేసిన తరువాత

న్యాయ శాస్త్రపరంగా కోర్టులలోవున్న తీర్పుల మేరకు వారిని అపాయింట్ చేయడంలో కొంత ఆలస్యం జరిగింది. అయితే చాలా మంది సభ్యులు మాట్లాడుతూ గ్రామాధికారులు చాలా చక్కగా చేశారు. రికార్డులను చాలా బాగా మెయిన్‌టెయిన్ చేశారు. కానీ విలేజ్ అసిస్టెంట్స్ వచ్చాక రికార్డులు సరిగాలేవనీ, సక్రమంగా పని జరగడం లేదని అనడం జరిగింది....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—మంత్రిగారు వీలైనంత తక్కువ చెప్పి, క్లారిఫికేషన్స్ కొరకు ఎక్కువ టైమ్ వాడుకుంటే బాగుంటుంది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—వీలైనంతవరకు క్లుప్తంగానే చెబుతాను. సభ్యులు రెయిజ్ చేసిన పాయింట్స్ విషయములోనే చెబుతాను. వేరే విషయాల జోలికి పోను. గ్రామాధికారుల వ్యవస్థలో వారు బాగా చేశారు. కరణాలు, మునసబులు, పటేల్, పట్వారీలు బాగా చేశారని చెప్పారు. అదే గ్రామాధికారులు విలేజ్ అసిస్టెంట్స్‌గా వున్నారు. వారు ఈనాడు రికార్డులను ఎందుకు మెయిన్‌టెయిన్ చేయలేక పోతున్నారు? ఈ విషయం మనం అర్థం చేసుకోవాలని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఎక్కడ ఈ లోపం వుంది? ఏ విధంగా సరిదిద్దాలి అనే అంశాలను మనం గుర్తుంచుకోవాలి. 4,800 మంది గ్రామాధికారులను మనం అపాయింట్ చేశాం. అంతకుముందు విధి నిర్వహణ చక్కగా చేసిన వీరు, యిప్పుడు ఎందుకు చేయలేక పోతున్నారనే విషయం మనం దృష్టిలో వుంచుకోవాలి. అంతకుముందు వారు పార్టు టైమ్ ఉద్యోగులు. ఈనాడు వారు పూర్తి కాలం ఉద్యోగులుగా వుండడం జరిగింది. 4, 5 గ్రామాలకు ఒక విలేజ్ అసిస్టెంటు వుండటంవల్ల ప్రజలకు అందుబాటులో లేక యిబ్బందే. ఈ విషయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలనేది ప్రభుత్వం ఆలోచనచేసి తగు నిర్ణయం తీసుకుంటుంది. సభ్యులు నీటి తీరువా గురించి కూడా చెప్పారు. నీటి తీరువా విషయంలో ఈ సభలోనే రెండు, మూడు సార్లు చర్చలు రావడం, ఆ సందర్భంగా మనం వివిధ విషయాలను గురించి స్పష్టంగా చర్చించుకోవడం జరిగింది. 1976 చట్టం దృష్టిలో పెట్టుకున్నప్పుడు, 1977 చట్టం, 1986 చట్టం, అదే విధంగా 1988 చట్టాలను అనుసరించి జీవోలను కూడా యిష్యూ చేసుకున్నాము. వారు వెళ్ళి హైకోర్టులో స్టే తెచ్చిన తరువాత—ఏదో ఎక్కువ వుందనే కదా హైకోర్టుకు వెళ్ళింది. అది ఎక్కువ అన్నప్పుడు 1975లో వున్నది వసూలు చేయకుండా, 1986లో వున్నది ఎందుకు వసూలు చేశారు అని సభ్యులు ప్రశ్నించడం జరిగింది. కోర్టు 1988 చట్టాన్ని స్టే చేసింది. 1988 చట్టానికి పూర్వంవున్న దాన్ని అమలు జరపండి అని యిన్‌జక్షన్‌లో వుంది కనుక 1986 చట్ట ప్రకారం వసూలు చేయడం జరిగింది. 1983 కంటే అది ఎక్కువ వుంది కాబట్టి గౌరవసభ్యులు ప్రజల దృష్టికి ఈ విషయం తెచ్చారు. ఈ విషయం పునఃపరిశీలన చేసి 1975 ప్రకారం వసూలు చేయడం జరిగిందని చెప్పి గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ డి.కె సమరసింహారెడ్డి :—అధ్యక్షా! మంత్రిగారు ఆర్డర్ ఒక్కసారి చదవాలి. ప్రత్యేక డేట్ 1, 10, ఆ డేట్ ప్రకారమే, 1975 చట్టమే వర్తిస్తుంది. మీరు చెప్పినట్లురాదు. కావాలంటే సంబంధిత సెక్రటరీలతో మాట్లాడండి. ఆ డేట్స్ ప్రకారమే వస్తుంది.

శ్రీ డి. వీరయ్యా చౌదరి :—1988 చట్టానికి స్టే వచ్చింది. అందువల్ల 1986 చట్ట ప్రకారం.

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా! 1988 చట్టానికి స్టే యివ్వడం కరక్టే, అయితే క్యాబినెట్ డెసిషన్ ప్రకారం 1988 రేటు కంటే తరువాతి రేటు ఎక్కువ వుంది. జరిగిన పొరబాటు ఏమిటంటే హైకోర్టు స్టే చేసిన దానికంటే గత జీవో ప్రకారం హై రేట్ వుందన్న రిప్రజెంటేషన్ లేకుండా, అది ప్రజలకు, రైతులకు లక్షం యిచ్చినట్లు పాతరేట్లు వసూలు చేస్తామని అదొక శుభవార్త అన్నట్లుగా చెప్పారు. మొన్న సి.యం. క్లారిఫికేషన్ యిచ్చే దాకా ఈ విషయం తెలియదు ఒక అవగాహన లేకుండా. పాత దానికి కొత్త దానికి వున్న తేడా తెలియకుండా ఎనౌన్స్ చేసిన పరిస్థితిని తమకు జ్ఞాపకం చేస్తున్నాను.

శ్రీ డి. వీరయ్యాచౌదరి :—అవగాహన లేదు అని వారు ఏ ఉద్దేశంతో అన్నారో గాని దానితో నేను ఏకీభవించడం లేదు.

శ్రీ కె. బాపిరాజు :—నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఏ రకమైన ఛాలెంజ్‌కి అయినా నేను సిద్ధం.

శ్రీ డి. వీరయ్యా చౌదరి :—అధ్యక్షా! రికార్డులు కావాలంటే సభముందు పెడతాను. తమకూ క్షుణ్ణంగా తెలుసు. నీటి తీరువా విషయం క్రొత్తది ఏమీ కాదు. రెండు, మూడుసార్లు ఈ విషయంలో క్షుణ్ణంగా చర్చ జరిగింది. ఆ సందర్భంలో జవాబులు ఇవ్వడం కూడా జరిగింది. తెలియదనో, మరొకటో అనడం సరికాదు. కావాలనుకుంటే నేను రికార్డులను ప్రొడ్యూస్ చేస్తాను, సభ్యులు వెరిఫై చేసుకోవచ్చును.

శిస్తుకు సంబంధించి 20 శాతం తగ్గింపు చేసింది ప్రభుత్వం. దాన్నికూడా వసూలు చేస్తున్నారని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. అది యదార్థం కాదు. మాగాణి శిస్తులో 20 శాతం మెట్ట శిస్తుగా భావించి మాఫీ చేయడం జరిగింది. ఎక్కడయినా ఆ విధంగా వసూలు చేస్తూ వుంటే అటువంటి విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే దానిమీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— మీ దృష్టికి కొన్ని విషయాలు తెచ్చాము.

శ్రీ డి. వీరయ్యా చౌదరి :—మీరు చెబితే నోట్ చేసుకొని చెబుతాను. ఏ ప్రాంతంలో జరిగింది?

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :—మెదక్ జిల్లా అంతా అదే విధంగా వసూల చేశారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—నేను చెప్పేటప్పుడు యింటరప్ట్ చేయకుండా, తదుపరి క్లారిఫికేషను అడిగితే నేను జవాబు చెబుతాను. అధ్యక్షా, ప్రభుత్వం క్లియర్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చింది. ఎవరైనా అమలు జరుపకుండా వుంటే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. 1984 లోనే యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. ఈనాడు యిచ్చింది కాదు. వ్యవసాయేతర భూముల పైన, ఏ విధంగా వ్యవసాయదారుల పైై కక్షకట్టి దారుణంగా పన్నులు వసూలు చేస్తున్నారో వాటిని గురించి నాన్ ఎగ్రికల్చరల్ ల్యాండ్ ఏదైతే వుందో, ఆ విషయంలో పెద్ద పెద్ద భూస్వాములు జోలికి పోవడం లేదని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. ఏ విధంగా బకాయిలు వసూలు చేస్తున్నారు అన్న దానికి ఒక ఉదాహరణ చెబుతాను. కొత్తగూడెం. సింగరేణి కాలరీస్ దగ్గర వున్న నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ మీద ట్యాక్స్ వసూలు చేయడం జరిగింది. అటువంటిది ఏదీ కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదని, అందరినీ సమానంగా చూస్తున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. బంజరు భూములను గురించి గౌరవసభ్యులు చెప్పారు. ఎందువల్ల నంటే గత ప్రభుత్వంలోనే చట్టాలు చేశారు. ఆ చట్టాలు అమలు జరగడం లేదని కూడా గౌరవ సభ్యులు చాలా మంది తమ అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. అదే విధంగా ల్యాండ్ సీలింగ్ గురించి కూడా గౌరవసభ్యులు చెప్పారు. ల్యాండ్ రిఫార్మ్స్ విషయంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అమలు పరచాలనే వుద్దేశం లేదని చాలా మంది తెలిపారు. ఇది యదార్థం కాదు. ఈనాం ఎబాలిషన్ యాక్టు, జాగిర్దార్ల రద్దు చట్టం, ల్యాండ్ రిఫార్మ్స్ యివన్నీ గత ప్రభుత్వం చేసిన చట్టాలే. అయితే గతంలో పరిష్కరింపబడకుండా కోర్టులలో వున్న కేసులు, వీటి పరిష్కారం విషయంలో కొన్ని అవాంతరాలు, యిబ్బందులు వచ్చినందువల్ల పరిష్కరింపబడలేదని, ఇటువంటి విషయాల్లో యిబ్బందులు కలిగాయనే విషయం మనవి చేస్తున్నాను. హైకోర్టులో, సుప్రీంకోర్టులో వున్న విషయాలను దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా రాజ్యాంగ ధర్మాసనం ముందు, న్యాయస్థానం ముందు ల్యాండ్ రిఫార్మ్స్ విషయం వున్నది కనుక, న్యాయస్థానం తీర్పు వచ్చిన తరువాత, ముసాయిదాగా బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించుకొని తీర్పు కోసం వేచి వున్నదని మనవి చేస్తున్నాను. అదే విధంగా బినామీ ల్యాండ్స్ గురించి చెప్పారు. ఇప్పటివరకు బినామీదార్లను ఐడెంటిఫై చేయడం జరిగింది. కొంత భూమిని డిస్ట్రిబ్యూట్ చేయడం కూడా జరిగింది, ఆ వివరాలను తమకు అందిస్తాను. ముఖ్యంగా, ల్యాండ్ రిఫార్మ్స్ ద్వారా ఆనాడు ఏడు లక్షల పదహారు వేల ఏడువందల ముప్పై తొమ్మిది ఎకరాల భూమి వస్తోందని అనుకోవటం జరిగింది. ఐదు లక్షల పది వేల నాలుగు వందల తొంబది ఒక్క ఎకరాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ భూమిలో యిప్పటికి రెండు లక్షల ఐదు వేల ఎనిమిది వందల తొంబది ఎనిమిది ఎకరాలు స్వాధీనం చేసుకోగలిగిన

స్థితిలో వున్నాయి. మిగతా భూములు కోర్టు పరిశీలనలో వున్నాయి. కాబట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి అస్కారం లేకపోయిందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా తెలంగాణా కౌలుదారి చట్టం విషయంలో, కాని వీటికి సంబంధించి కాని ఆ చట్టం పరిధిలో గల వారికి, అర్హత గలవారికి పట్టాలు ఇచ్చే విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కౌలుదార్లకు రక్షణ కల్పించే విషయంలో ఈ ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఎసైన్‌మెంట్ కమిటీల గురించి గౌరవసభ్యులు మనవి చేశారు. నిన్ననే నేను కూడా చెప్పాను. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు వాగ్దానం చేశారని అన్నారు. ఎక్కడా కూడా ఆ ఏకంగా రాజకీయ పక్షాలకు చెప్పినట్లు నా దృష్టికి రాలేదు రికార్డు ద్వారా ఏ పార్టీ శాసనసభ్యులు అయినా, మండలానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఎసైన్‌మెంట్ కమిటీలో ఉన్నారు. బడుగు వర్గాల వారు ఎస్. సి., ఎస్. టి. లకు చెందినవారు, సాంఘిక సేవా కార్యక్రమాలలో ముందుకు వస్తున్న వారిని ఇద్దరిని నామినేట్ చేయడం జరిగిందని నిన్న తెలియచేశాను. వ్యక్తిగతంగా ల్యాండ్ రిఫార్మ్స్‌కి సంబంధించి చల్లపల్లి తదితర ప్రాంతాల పట్ల సభ్యులు కొన్ని విషయాలు ప్రస్తావించారు. కొన్ని కోర్టు పరిష్కారంలో ఉన్నాయి. లేనివాటికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకున్నాము. సాధ్యమయినంత త్వరలో భూములు పంపిణీ చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జాగీర్దారుల విషయంలో ఇప్పటికీ సెటిల్ చెయ్యలేదని అన్నారు. ఈ చట్టానికి సంబంధించి మొత్తంగా 1949 సెప్టెంబరులో 975 మంది జాగీర్దారులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే, 903 కేసులు ఇప్పటికి పరిష్కారమయినాయి. 64 చిన్న జాగీర్దారుల విషయం కోర్టు పరిశీలనలో వుంది. కనుకనే పరిష్కరించడం జరగలేదు. ఈనాముల చట్టానికి సంబంధించి తెలంగాణా ఎబాలిషన్ యాక్టు వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఆంధ్ర ప్రాంతంలో పంపిణీ చేసినది 3,01,633.70 ఎకరాలు, తెలంగాణా ప్రాంతంలో 83,483.61 ఎకరాలు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ విషయంలో కాని జాగీర్దారుల, ఈనాముల రద్దు విషయంలో కాని ఎబాలిషన్ యాక్టుకి సంబంధించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. ప్రత్యేకించి కేవలం కోర్టుపరంగా అభ్యంతరాలున్న వాటిలో చొరవ తీసుకోవడం లేదు కానీ లేనివాటికి ఎటువంటి అభ్యంతరాలు లేవు. సుప్రీం కోర్టు తీర్పువచ్చి, పరిష్కారం అయిన తరువాత వివిధ చట్టాలకు సంబంధించి సవరణ తేవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వ్యక్తిగతంగా ఉన్న సమస్యల గురించి గౌరవసభ్యులు చెప్పారు. క్వాలిఫికేషన్స్ అడిగితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. కట్ మోషన్స్‌కి సంబంధించి అన్ని వివరాలు నా వద్ద ఉన్నాయి. సభ్యులు అడిగితే చెబుతాను. సప్లిమెంటరీలు అడుగుతామన్నారు. కోర్టు పరిధిలో లేనివి, ప్రభుత్వపరంగా పెండింగులో గల విషయాలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుపుతూ, కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకోవాలని డిమాండు ఆమోదించాలని కోరుతూ, ధన్యవాదాలు తెలుపుతున్నాను. మ॥ 12-2.

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా! జిల్లాలలో వీకర్ సెక్షన్స్ హౌసింగ్ స్కీము క్రింద జనరల్‌గా కలెక్టర్లు, రెవెన్యూ అఫీసర్లూ గవర్నమెంట్ ల్యాండ్ తీసుకుంటున్నారు. దొరకకపోతే ఇటువంటి ప్లేసెస్‌లో ఎక్వైయిర్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈ రకంగా ఎక్వైయిర్ చేసి పట్టా సర్టిఫికేటు ఇచ్చిన తరువాత, జిల్లా కలెక్టరు, ప్లానింగ్ కమిటీ ఇళ్ళను కూడా శాంక్షన్ చేసి, ప్లాట్స్ చేసి సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత, ఆ ల్యాండ్ ఓనర్స్ వచ్చి మార్క్ అవుట్ చేశారు కాని కాంపెన్‌సేషన్ ఇవ్వలేదని అడ్డు పెడుతున్నారు. కలెక్టరు వద్దకు వెడితే తమ వద్ద ఒక్క రూపాయి కూడా కాంపెన్‌సేషన్ చెల్లించడానికి లేదు అంటారు. వేరే జిల్లాలలో కూడా ఇదే పరిస్థితి ఉండవచ్చు. కనుక కనీసం ఇటువంటి ప్లేసెస్‌లో — ఎక్కడయితే పట్టాదారులను ల్యాండ్ హోల్డర్స్ అడ్డుపెడుతున్నారో అక్కడయినా డబ్బు శాంక్షన్ చేసినట్లయితే, ఇళ్ళ పని జరుగుతుంది. లేకపోతే జరిగే పరిస్థితి లేదు. కాంపెన్‌సేషన్ డబ్బు ఇవ్వడానికి కలెక్టర్లకు ఆదేశిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—గతంలో విధానంలో చట్ట పరిధిలో కూడా ఏదయినా భూమి తీసుకుంటే ఆ భూమికి పరిహారం చెల్లించకుండానే ఎడ్వాన్స్ పొజిషన్ తీసుకోవడం, పట్టాలివ్వడం జరిగేది. ఆ విధంగా కోట్లాది రూపాయలను భూమి పోయిన వారికి బకాయిల క్రింద చెల్లించాలి. 1985 నుంచి ఇప్పటి వరకూ పాత బాకీలు చెల్లిస్తూనే ఉన్నాము. క్రొత్తగా ఇళ్ల స్థలాలకి ఇచ్చే పరిస్థితి లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎక్కడయినా మిగిలి ఉంటే, ఈ సంవత్సరపు బడ్జెటులో అవకాశం ఉన్నంత వరకూ చేస్తాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :—హౌసింగ్ స్కీములు శాంక్షన్ చేశారు. పట్టా సర్టిఫికేట్లు ఇచ్చారు. మార్క్ అవుట్ చేశారు. వర్క్ స్టార్ట్ చెయ్యబోతే, ల్యాండ్ ఓనర్స్ తమకు కాంపెన్‌సేషన్ యివ్వలేదని, కాంపెన్‌సేషన్ రాకుండా, ల్యాండ్ ఇచ్చుకుంటె ఎట్లాగని అడ్డుపెడుతున్నారు. కనీసం ఇటువంటి ప్రదేశాలలో అయినా ఇళ్ళు పూర్తి చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తారా ? ఒక నెలలోగా పరిష్కరిస్తారా ? జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—గతంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా భూమిని తీసుకొనేవారు. పాత బాకీలు చెల్లిస్తున్నాము. నేను శాసన సభ్యుడిగా ఇళ్ళ స్థలాలు కావాలి అని అంటే కలెక్టరు గారు కూడా చెప్పారు. సోషల్ వెల్‌ఫేర్‌కి సంబంధించింది కనుక వారి బడ్జెటులో ఎంత వరకూ కేటాయించగలరో వారు తెలియచేస్తారు.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) :—అధ్యక్షా! నా కట్‌మోషన్‌లో తెలిపినట్లుగా, సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ యాక్టు సవరించి, భూసంస్కరణల చట్టంలో లొసుగులు తొలగించాలని కోరుతున్నాము. దీని విషయంలో చెప్పలేదు. ఎప్పుడు ఆ సవరణ తెచ్చి భూ సంస్కరణ చట్టాన్ని సవరించి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది ? స్పష్టంగా చెప్పాలి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఆ ఉత్తర్వులో అమ్మినవారి పేరుతో కొన్నవారి పేరు కూడా రికార్డులో ఉండాలి. హైకోర్టు తీర్పు భిన్నంగా ఉంది. ఒకే భూమికి అమ్మిన వారి పేరు, కొన్న వారి పేరు చూపితే పరిణామాలు ఎట్లా ఉంటాయో గౌరవసభ్యులకు తెలుసు. సుప్రీం కోర్టులో ఉంది కనుక అక్కడ పరిష్కారమయిన తరువాత చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ (సుజాతనగర్):— రాష్ట్ర వ్యాపితంగా కూడా ఎవార్డ్ అయిన తరువాత, పేద ఇళ్ళ కోసం తీసుకున్న భూమి కోట్లలుగా పెండింగ్‌లో ఉంది. ఆర్థికమాంద్యంచేత చెల్లించవలసిన డబ్బు చెల్లించకుండా, భూమిని టేకోవర్ చెయ్యకుండా, ప్లాటింగ్ చెయ్యకుండా, లే అవుట్ కాకుండా నిలిచిపోయి, ఇళ్ళు కట్టలేని దౌర్భాగ్య స్థితి ఉంది. దీని విషయంలో వారు చెప్పిన సమాధానం మాకు సంతృప్తి కలిగించలేదు. ఒక విషయం వారు చెప్పాలి. ఏదో ఒకటి, రెండు చోట్ల గురించి వారు చెబుతున్నారు. ఎక్కడయినా బిల్లులు ఆగితే దానికి పరిమితమయి చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉంది.

అధ్యక్షా ! ఈ భూసంస్కరణల విషయంలో సాచివేతతో కూడుకొన్న సమాధానం. సుప్రీం కోర్టు చెప్పినట్లుగానే ఈ ప్రభుత్వం సవరణలు తెచ్చి — 5, 10 లక్షల ఎకరాలు వేలాది పేద ప్రజలకు పంచవచ్చని అన్ని రాజకీయ పక్షాలు అంటున్నాయి. ప్రభుత్వం కూడా గమనించింది. మంత్రిగారు కృత నిశ్చయంతో ఉన్నారు. ధర్మాసనం ముందర ఉంది అంటున్నారు. ఈ వాగ్దానాలను వాగ్దానాలగానే తీసుకోమంటూ మమ్ములను సంతృప్తి పరుస్తున్నారు. అసలు ఈ ప్రభుత్వం రేపో మాపో రద్దు చేసుకొంటామని అంటున్నారు. అసలు ఈ వాగ్దానాలకు అసలు ఎక్కడ కాల దోషం పడుతుందో, ఏమో అని, అసలిది గంగ మడుగులో కలిసి పోతుందేమోనన్న ఆవేదనతో ఆ విషయం స్పష్టం చేయమని మనవి చేస్తున్నాను. ఏదయినా వాగ్దానాలు చేస్తే ఆ వాగ్దానానికి కావలసిన ఆచరణ ప్రభుత్వం అమలు చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నారా ? లేక దేనికి కృతనిశ్చయంతో ఉన్నారు ? ఈ 10 రోజులూ పోతే ఆ కృతనిశ్చయం ఏ శంకరగిరి మాన్యాల్లో, ఎక్కడి దేవులాడుకొని ప్రజలకు చెప్పుకోవాలన్న ఉద్దేశ్యంతో మంత్రిగారిని అడుగుతున్నాను. మ॥ 12.30

శ్రీ డి. వీరయ్య చౌదరి :—సర్, ఈ గవర్నమెంటు ఏమీ కాదు. ఈ గవర్నమెంటు ఉంటుంది. ఎవరికీ ఆదుర్దా అవసరం లేదు. వారు చెప్పేది పేద, బలహీన వర్గాలకు సంబంధించి ఇదివరకే అవార్డు పాస్ చేసి పొజిషన్ తీసుకోకుండా, పట్టాలు ఇవ్వకుండా ఉన్నారని అంటున్నారు. దానికు మునుపు గతంలో ఏమి ఉన్నదో చెప్పాను. ఇప్పుడు ప్రస్తుతం ఉన్న చట్ట పరిధిలో ఏదయినా ఒక భూమిని ఒక వ్యక్తి నుంచి గాని, ఒక సంస్థ నుంచి గాని తీసుకొంటే నూటికి ఎనభై శాతం ముందుగా చెల్లించాలి. అంతేకాకుండా

స్థానిక పేపర్లో నోటిఫికేషన్ చేయాలి. చట్టం మారింది కాబట్టి. ఇప్పుడున్న పరిస్థితిలో పాత బకాయిలు చెల్లించలేకపోయాము కాబట్టి క్రొత్తగా భూసేకణ చేయాలనే ఉద్దేశంతో జరపలేదని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. వాగ్దానాలు చేస్తున్నారు, అమలుజరపడంలేదు ఈభూసంస్కరణల విషయంలో అని గౌరవ సభ్యులు చెప్పారు. ఎన్నో ఈ ప్రభుత్వం వాగ్దానాలు చేసింది. అమలు జరిపింది. ఇది కేవలం న్యాయ శాస్త్రపరంగా ఇబ్బందులు ఉన్నందువల్ల అమలుజరపలేక పోయింది కాబట్టి అన్యథా భావించకుండా, సమస్య తేలిన తరువాత తప్పని సరిగా చేస్తాము. భూసంస్కరణల పట్ల ప్రభుత్వానికి నమ్మకం, విశ్వాసం ఉంది. పేదవారికి సేవ చేయాలనే ఉంది. వారికి న్యాయం చేయాలని ఉంది, తప్పనిసరిగా భూసంస్కరణల చట్టంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత మార్పులు తెస్తామని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— నేను స్పష్టంగా ఒక విషయం అడగ దలచుకొన్నాను. ఖమ్మం జిల్లాలో 5 వేల ఎకరాల పైన ప్రొసీడింగ్స్ ఆల్‌రెడీ ఫైనల్ అయ్యాయి. ఆ భూమి సెమీ స్వాధీనం కూడా జరపబడింది. కొన్ని వేలమంది బెనిఫిషరీస్ అక్కడ ఉన్నారు. అది కంప్లీట్ అయిపోయింది. దానిని తీసుకోవడంలో 4 సంవత్సరాల నుంచి ఇంత పెద్ద స్టాగ్నేషన్ ఆఫ్ నంబర్స్, ఇళ్లు లేని వాళ్లు ఎక్కువ అయిపోయారు. దానిని అమలు జరపక పోవడానికి కారణం ఏమిటి ? కేవలం తెలుగుదేశం కొద్దిగా గెలిచింది. ఇతర పార్టీ మరింత మంది గెలిచారు. ఈ క్రెడిట్ వాళ్లకు ఉండకూడదనే ఏమయినా డిస్క్రిమినేషన్ పాయింట్ ఆఫ్ వ్యూతో దానిని జాప్యం చేస్తున్నారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ భూమి ఎవరిది ?

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ :— రైతులది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇప్పుడు ల్యాండ్ అక్విజిషన్‌కు80 శాతము ముందుగా కట్టాలి కాబట్టి మా దగ్గర ఆర్థిక పరంగా డబ్బు లేదు కాబట్టి తీసు కోలేదు. మీ జిల్లాయే కాదు, ఎక్కడా తీసుకోలేదు.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ :— ఆ మాట చెప్పండి. దీనికి పరిష్కారం ఏమిటి ? పేద వాళ్లను ఇబ్బందుల పాలు చేయడమేనా ? వాళ్లు ఎండకు ఎండి వానకు తడిసి, గాలికి కొట్టుకు పోయి, చలికి వణికి పోవలిసిందేనా ? మనం పరిష్కారం చేసే సమస్య లేదా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— మన వ్యవస్థలో ఒక కుటుంబంలో కూడా మన పరిధికి లోబడి మనం వ్యవహారం చేసుకొంటాము. ఖర్చు చేసుకొంటాము. అదే విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దృష్టిలో పెట్టుకొని ఖర్చు పెడతాము. ఆర్థిక వనరులు సమకూరినప్పుడు తప్పనిసరిగా భూమిని సేక రించడానికి అవకాశం ఉంటుంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— రజాబ్ అలీ గారు ల్యాండ్ అక్వైర్ చేసుకోవాలని చెప్పారు. నేను అడిగేదేమంటే ఎక్కడయితే పొజిషన్ తీసుకొన్నారో, ప్లాట్ చేసి డిస్ట్రిబ్యూట్ చేసారో, ఇళ్లు కూడా శాంక్షన్ చేసారో—ఇంత చేసిన తరువాత కాంపెన్సేషన్ పే చేయనందువల్ల అవి ఆగిపోయాయి. అటువంటి వాటి మాట ఏమిటి ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇందాక తమకు చెప్పాను. ఇవ్వన్నీ కూడా ఇళ్ల స్థలాలకు సంబంధించిన విషయం, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు చూస్తుంది. గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి, నేను కూడా శాసన సభ్యుడిగా ఇళ్ల స్థలాలలు సమస్యలు ఎదుర్కొన్న వాడినే కాబట్టి, నాకున్న పరిజ్ఞానంలో నేను ఇవాళ చెప్పాను. వివరంగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు చెబుతారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా! పాస్‌బుక్స్ ఇస్తామని రైతులకు ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్నారు. 4, 5 సంవత్సరాల నుంచీ చెబుతున్నారు. పాస్‌బుక్స్ ఇంతవరకూ ఇవ్వలేదు. ఇప్పుడు మళ్ళీ మండలాల చుట్టూ తిరగడం, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగడం, అవసరం వచ్చినప్పుడు బ్యాంకుల వద్దకు వెళ్లినా ఆ పని అలాగే ఉండిపోయింది. చేసిన వాగ్దానాన్ని పురస్కరించుకొని పాస్‌బుక్స్ ఎప్పుడు ఇస్యూ చేస్తారు ? ఈ సంవత్సరం అయినా ఇస్యూచేసి రైతులకు సహాయం చేస్తారా ? విలేజ్ ఆఫీసర్స్ స్థానంలో విలేజ్ అసిస్టెంట్సును నియమించారు. 4, 5, 6, 7 గ్రామాలకు ఒకరిని నియమించారు. విలేజ్ అసిస్టెంటు గ్రామాలకు వెళ్ళి ఏ భూమి పైన ఎంత శిస్తు చేయాలి. భూమి ఎవరి పొజిషన్‌లో ఉంది అన్న విషయం చూడకుండానే ఎక్కడో మండల హెడ్ క్వార్టర్సులో కూర్చొని ఏనాడో వ్రాసినటువంటి, గతంలో ఉన్నటువంటి పాత రికార్డులను కాపీ చేసుకోవడం జరుగుతోంది. దీని వల్ల రికార్డ్ ఆఫ్ రైట్స్‌కు ఎంతో అంతరాయం కలిగే అవకాశమే కాకుండా, భవిష్యత్తులో ఎన్నో తగాదాలు వచ్చే అవకాశం ఏర్పడుతుంది. అదీ కాకుండా దీనికి సక్రమమయిన రికార్డు చేసే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ఏమయినా ఆలోచించిందా ? ఆ దృష్టి ప్రభుత్వానికి ఉన్నదా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు పట్టాదారు పాస్‌బుక్స్ గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే ప్రకటన చేసారు. డిసెంబరు నాటికి పట్టాదారులకు పాస్‌బుక్స్ అందజేస్తామన్నారు. శివ తేదీన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ గారి కన్సెంట్ వచ్చిన దానికి సంబంధించి ఇప్పటికే కమీషనర్ని కూడా అపాయింట్ చేయడం, సిబ్బందిని కూడా నియామకం చేయడానికి చర్యలు కూడా ప్రభుత్వం తీసుకొంది. సర్వే రికార్డ్సు లేవని గౌరవ సభ్యులు అడిగారు. ఏదయితే రైతు డిక్లేర్ చేస్తాడో ఆ భూమికి సంబంధించి సర్వే చేసి రికార్డ్సు పర్‌ఫెక్టుగా ఉండేటట్లుగా ప్రభుత్వం కృషి చేస్తుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—రికార్డ్సు ఆఫ్ రైట్స్ గురించి నేను చెప్పాను. విలేజ్ ఆఫీసర్సు స్థానంలో విలేజ్ అసిస్టెంట్స్‌ను నియమించారు. ఇంతకు

ముందు విలేజ్ ఆఫీసర్ ఏ గ్రామానికి సంబంధించి ఆ గ్రామానికి ఉండేవాడు. ఏ భూములు ఎక్కడ ఉందీ, ఎవరు ఎంత శిస్తు పే చేస్తున్నారో మొత్తం తెలిసి ఉండి రికార్డు చేయడంలో యిబ్బంది లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు 6, 7, 8 గ్రామాలకు ఒకరిని నియమించారు. ఏ భూమి ఎక్కడుందో తెలియదు. ఎంత శిస్తు వసూలు చేస్తున్నాడో తెలియదు. రికార్డ్సు మెయిన్ టెయిన్ చేయడంలో చాలా అవకతవకలు చేస్తున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే దానిని సరిదిద్దడానికి ప్రత్యామ్నాయం ఆలోచన ఉన్నదా అని నేరుగా అడుగుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— పాత గ్రామాధికారులు కొన్నిచోట్ల రికార్డ్సు ఇవ్వలేదన్న విషయం తెలుసు. వానికి సంబంధించి తాలూకా ఆఫీసుల్లో లభ్యమయిన పాత రికార్డ్సు దగ్గర పెట్టుకొని సాధ్యమయినంతవరకూ ప్రజలకు అసౌకర్యం జరగకుండా కృషి చేస్తున్నారు. ఎప్పుడయినా రికార్డు లేదు అంటే దాని మీద చర్యలు తీసుకొని ప్రజలకు ఏ విధమయిన అసౌకర్యం జరగకుండా ఉండడానికి కృషి చేస్తాము.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— నేను రెండు కట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది. ప్రజా సదస్సులు పెట్టినప్పుడు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు మా జిల్లాకు వచ్చినప్పుడు, నా నియోజక వర్గంలో ఒక గ్రామంలో, హల్దీ ప్రాజెక్టు క్రింద కాలువకు సంబంధం లేకుండా సూరారం గ్రామంలో, - అది అప్ ల్యాండ్ - దాదాపు 500 మంది లబ్దిదారులకు భూమి ఇవ్వకుండా బ్యాన్ పెట్టడం జరిగింది. బ్యాన్ లిఫ్టు చేయమని అడిగితే ఇంతవరకూ లిఫ్టు చేయలేదు. దానిని లిఫ్టు చేస్తారా? రెండు. కరువు ప్రకటించిన సమయంలో తమరు పన్నులు వసూలు చేయడం నిలిపి వేస్తారా? మాఫీ చేస్తారా? మూడు. పాస్ బుక్స్ సమగ్రత కొరకు కర్నాటక వాళ్లు నాటకచేరి విధానం ఏదయితే ఉన్నదో — రైతుకు పాస్ బుక్ లను ఇచ్చేటప్పుడు ప్రతి గ్రామానికి అన్ని శాఖల అధికారులు వెళ్లి సమగ్రమయిన ఎంక్వయిరి జరిపి, పాస్ బుక్స్ సమగ్ర రూపాన ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ప్రాజెక్టు క్రింద వారు చెప్పారు. అది ఇరిగేషన్ డిపార్టుమెంటు వాళ్లు చెబుతారు.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు స్పష్టంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ వాళ్లు ఈ ల్యాండ్ మాకు సంబంధం లేదు రెవెన్యూ వారికి సంబంధం వారే రిలాక్సేషన్ ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు. నేను అప్పటి రెవిన్యూ మినిష్టరు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారికి స్వయంగా అర్జీ ఇచ్చాను. అయినా ఇంతవరకూ ఏమీ చర్య తీసుకోలేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— జిల్లా కలెక్టరు నుంచి అటువంటి ప్రతిపాదన వస్తే, దానికి కావలసిన చర్యల గురించి ఆలోచిస్తాము.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— జిల్లా కలెక్టరుకు కూడా పంపడం జరిగింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— వస్తే వాని గురించి చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— దాదాపు సంవత్సరం అయింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— పట్టాదారుల పాస్‌బుక్కులకు సంబంధించి గౌరవ సభ్యులు చెప్పారు. సర్వే కార్యక్రమాలకు సంబంధించి ప్రతి మండలంలో విలేజ్ అసిస్టెంట్స్ గాకుండా, రెవెన్యూ అధికారులే గాకుండా అదనంగా సిబ్బందిని నియామకం చేయడం జరుగుతుంది. వారు రైతుల దగ్గర డిక్లరేషన్ తీసుకొని గ్రామ సభలు పెట్టి వారి, వారి అభిప్రాయాలు, భూముల గురించి వివరాలు తెలుసుకొని వివరాలు అందజేసిన తరువాతనే దానికి సంబంధించిన కార్యక్రమాలను చేపడతారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా గతంలో కరువు ప్రాంతంగా ప్రకటించిన చోట్ల శిస్తులు వసూలు చేశారని గౌరవ సభ్యులు చెప్పారు. కరువు ప్రాంతంగా డిక్లరేషన్ ఇచ్చిన తరువాత శిస్తులు వాయిదా వేయడమో, మాఫీ చేయడమో మరి ప్రభుత్వం ఏమి చేసిందో తెలుసుకొని దాని మీద సరైన వివరణ అందజేస్తాను. 12.4

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— వాయిదా వేశారా, మాఫీ చేశారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— నోటిఫికేషన్‌లో చూడాలి. వాయిదా వేయడం ఒకటి వుంటుంది. మాఫీ చేయడం ఒకటి వుంటుంది.

శ్రీ పి. రామయ్య :— ఇప్పుడు ఈ మిగులు భూములు విషయంలో కొన్ని కేసులు కోర్టులలో వున్నాయి. అవి తేలిన తరువాత వాటి గురించి చెబుతామని మంత్రిగారు అంటున్నారు. అవి ఎప్పటికి తేలేది ? మన గవర్నమెంట్ ప్లీడర్స్ వాటి విషయం ఏమి పట్టించుకోవడం లేదు. గవర్నమెంట్ చొరవ తీసుకోవడం లేదు. వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకొంటారా ? నా నియోజకవర్గం నిడుమోలు, కృష్ణా జిల్లాలో చల్లపల్లి మాజీ జమీందారుకు సంబంధించిన భూములు దాదాపు 600, 700 ఎకరాలు కోర్టు పేచీలో వున్నాయి. అందులో బోగిరెడ్డిపల్లిలో వున్న 200 ఎకరాలకు సంబంధించి ఈ మధ్యనే హైకోర్టు గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినట్లు తెలుస్తూ వున్నది. అది వాస్తవమా, కాదా ? వాస్తవమే అయితే ఫుల్ బెంచికి కానీ, సుప్రీం కోర్టుకు కానీ అప్పీల్ చేస్తారా, లేదా? చల్లపల్లిలో 200 ఎకరాలు వున్నది. అక్కడ 1400 మంది పేదలు ఇండ్లు లేక, స్థలాలు లేక అవస్థపడుతున్నారు. అనేకసార్లు గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చేసుకొన్నారు. 200 ఎకరాల విషయం పరిష్కారం అయితే ప్రభుత్వం ఇస్తుంది. కానీ అక్కడ జరుగుతున్నదేమంటే కోర్టు పరిష్కారం కాకుండానే ప్రభుత్వం వారి మండల్ ఆఫీసులు, ఇతర ఆఫీసులు నిర్మించుకొంటున్నారు. యుతివాల క్షేత్రానికి 70 ఎకరాల భూమిని కేటాయించినట్లు చెబుతున్నారు. ఇవన్నీ

ప్రభుత్వం చేసుకొంటూ మరి ఆ పేదలకు ఇండ్ల స్థలాలు యివ్వడంలో కోర్టు పేచీలు అడ్డు చెబుతున్నారు. ఏమయినా ఇండ్ల స్థలాలు కూడా అందులో ఇచ్చే మార్గం చేస్తారా? ఇక మిగులు భూములకు సంబంధించి గవర్నమెంట్ భూములు, బంజరు భూములు, అనాధీనం భూములు వున్నాయి. వాటిని 30, 40 సంవత్సరముల నుంచీ సాగు చేసుకొంటున్నారు. వారికి పట్టాలు యివ్వాలంటే అధికారులు యివ్వరు. నేను 3, 4 గ్రామాలకు సంబంధించి కట్ మోషన్స్ యిచ్చాను. మంగళాపురము, పెద్దకళ్లేపల్లి, చింతలమడ గ్రామాలలో త్వరితంగా పట్టాలు ఇప్పించే దానికి అభ్యంతరం ఏమిటి? ఇంకొకటి సుప్రీంకోర్టు తీర్పు వున్నదని, అది అయిన తరువాత సీలింగ్ యాక్ట్‌కు సవరణ తీసుకు వస్తామంటున్నారు. కానీ తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చినట్లయితే కోర్టుకుపోయే అధికారం లేకుండా వుంటుంది. తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చే దానికి మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఏమయినా సిఫారస్ చేసే దానికి సిద్ధంగా వున్నదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇప్పుడు సుప్రీం కోర్టులో వున్న విషయం ఎప్పుడు తేలుతుందంటే నేను చెప్పగలిగేది కాదు. అయితే ప్రభుత్వమే మన అడ్వకేట్స్ ద్వారా సత్వరమే దానిని ఫైనల్‌గా విచారించే దానికి చర్యలు తీసుకొంది. వారు చెప్పిన ప్రాంతాలు కొన్ని కోర్టులో వున్నాయి. కొన్ని లేవు. కలెక్టర్‌కు కూడా పంపించారు. ప్రాసెస్ అంతా జరుగుతున్నది. ఆ ప్రాసెస్ పూర్తి అయిన తరువాత పట్టాలు ఇచ్చే దానికి చర్యలు తీసుకొంటారని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య :— అప్పీల్ చేస్తున్నారు. ఇప్పుడు బోగిరెడ్డిపల్లి విషయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలుస్తున్నది. అక్కడ జిల్లాలలో ఈ వార్త వ్యాపించి వున్నది. అది నిజమయితే ఫుల్ బెంచికి అప్పీల్ చేస్తారా? ఆ వుద్దేశ్యం ప్రభుత్వానికి వున్నదా? లేకపోతే ఆ 200 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కకుండా పోయే ప్రమాదం వున్నది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— మీరు అనుమతి ఇస్తే వారు యిచ్చిన కట్ మోషన్స్ అన్నిటికి నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ వుంది. చెబుతాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్) :— ఈ అసైన్‌మెంట్ కమిటీలు పూర్వం నుంచీ వున్నవి. ప్రతి పార్టీ నుంచి ఒక రిప్రజెంటేటివ్ ఇందులో వుండేవారు. ఈ అసెంబ్లీలో కూడా చాలా సార్లు దీని పైన చర్చ జరిపినారు. గవర్నమెంట్ నామినేషన్ చేసేటప్పుడు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారినే అవసరమున్న సంఖ్య కంటే కూడా ఎక్కువగా నామినేట్ చేసింది. కానీ పూర్వం వున్నట్లుగా ఇప్పుడు కూడా ఈ కమిటీలో ప్రతి పార్టీ నుంచి ఒక సభ్యుడిని తీసుకొంటారా? అది ఎన్ని రోజులలో చేస్తారు?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ విషయాన్ని గురించి ఇప్పటి వరకు ప్రభుత్వం ఆలోచన చేయలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అన్ని పార్టీల అపోజిషన్ లీడర్స్ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తెచ్చినప్పుడు పూర్వం వలెనె అందరు సభ్యులను వుండేటట్లు చేస్తాము గత అసెంబ్లీలో అన్నారు. అప్పుడు చౌదరిగారు మాతో పాటు శాసన సభ్యుడిగా వున్నారు. అంతకు పూర్వం వున్న మంత్రులు సమాధానం చెప్పేటప్పుడు ముఖ్యమంత్రి ఇంటర్‌వీన్ అయి ఇంతకు పూర్వం వలె అన్ని పార్టీల ప్రతినిధులను పెడతానన్నారు. ఇది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇది మంచి పద్ధతి. అన్ని పార్టీల వారము వుంటాము. మన రాష్ట్రంలో ల్యాండ్ రిఫార్మ్స్ ఇంపార్టెంట్ ఇష్యూ. అన్ని పార్టీల ప్రతినిధులు వుంటే అందులో అపకతవకలు జరగడానికి వీలుండదు. ఇప్పుడయినా ఈ అసెంబ్లీ జరిగే సమయంలోనే జి.ఓ. ఇష్యూ చేసి మరల రీ కాన్‌స్టిట్యూట్ చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డిగారు చెప్పిన విషయం ఆలోచన చేస్తాము. అంతకు ముందు గౌరవ సభ్యులు చల్లపల్లి భూముల విషయం అడిగారు. దీని విషయంలో ఒక కేసుకు సంబంధించి 31-1-1989 వ తేదీన తీర్మానించి ఉత్తర్వులు యివ్వడం జరిగింది. దీనిని సుప్రీంకోర్టులో కూడా అప్పీల్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు పామిడిలో జరిగిన ప్రజాసదస్సులో ఒక స్త్రీ ఇచ్చిన దరఖాస్తుపైన ముఖ్యమంత్రిగారు ఆర్డర్స్ వేసారు. ఒక అసైన్‌మెంట్ ల్యాండ్‌ను ఆ ల్యాండ్ ఓనర్ ఆస్త్రీకి అమ్మితే ఆవిడ కొంత కాలంగా సాగు చేస్తున్నది. కాని అక్కడున్న మండల్ అఫీసర్ ఈ అసైన్‌మెంట్ ల్యాండ్‌ను అమ్మడానికి కానీ, కొనడానికి కానీ అధికారాలు లేవన్న ఉద్దేశ్యంతో ఆ ల్యాండ్‌ను వెనక్కు తీసుకోవడం జరిగింది. దానిపైన ముఖ్యమంత్రి గారికి మెమొరాండం సమర్పించినప్పుడు దానిపైన ముఖ్యమంత్రిగారు మానవతా దృష్ట్యా ఈవిడకు ఈ భూమి వుండవలసిందని వ్రాసారు. తరువాత ఆ ల్యాండ్ అమ్మిన వాడిపైన చర్య తీసుకోవలసిందిగా వ్రాస్తే ఈనాటి వరకు అధికారులు ఆ ల్యాండ్ యిప్పించలేదు. అసలు ఈ రాష్ట్రంలో ఒక ముఖ్యమంత్రి అంటూ వున్నారా అనే అనుమానం మాకు కలుగుతున్నది. వారికి ఏమయినా పవర్స్ వున్నాయా లేకపోతే అధికారుల చెప్పుచేతులలో వున్నారా? కాబట్టి దీనిని క్లారిఫై చేయవలసిన అవసరం వున్నది. ఆయన ఏమయినా సినిమా షూటింగ్‌లు, కుటుంబ కలహాలు చూసుకోవడంలో వున్నారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇది అసందర్భమైన విషయం. ఆ కామెంట్ సభ్యులు చేయవద్దని కోరుతున్నాను. గౌరవ సభ్యులు దివాకరరెడ్డి గారు ముఖ్యమంత్రిగారు ఫైల్ మీద వ్రాసారని చెప్పారు. వారు వ్రాసిన తరువాత తప్పనిసరిగా దానిని అమలుజరుపుతామని చెబుతున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :—ఇది జరిగి కొన్ని సంవత్సరాలు అయింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఆ విషయం నా దృష్టికి రాలేదు. ముఖ్య మంత్రిగారు ఆర్డర్స్ వేశారు గనుక తప్పనిసరిగా అమలు జరుపుతాము.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :—ప్రతి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు రాలేదంటున్నారు. తీసుకువచ్చిన దానిలో కూడా ఇంతవరకు అమలు జరప లేదు. అసలు ఈ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అనేది వున్నదా లేకపోతే ఇంకొకటి ఉన్నదా అనే అనుమానం వస్తున్నది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ప్రజా ప్రభుత్వం లేకపోతే మనం ఎందుకు ఇక్కడ కూర్చున్నాము. ప్రజా ప్రభుత్వం వున్నది కాబట్టి కూర్చున్నాము.

శ్రీ జె. సి.దివాకరరెడ్డి :— డిక్టేటర్ పాలనలో బొమ్మల మాదిరి కూర్చున్నాము.

శ్రీ డి. చినమల్లయ్య :—రెవిన్యూ మీద చాలా కట్ మోషన్స్ వున్నాయి. నేను ఒకటి, రెండు మాత్రం అడగదలచుకొన్నాను. ఈ మధ్య నా నియోజక వర్గంలో చిగురు మామిడి గ్రామంలో మండల్ రెవిన్యూ ఆఫీసు రెండు సార్లు కాలిపోయింది. ఆ కాలబెట్టబడిన రెండు ఇళ్లకు నష్టపరిహారం యివ్వకుండా ఉన్నందున, ఇప్పుడు మండల్ రెవిన్యూ ఆఫీసుకు స్థలం దొరకక వెళ్లగొడు తున్నారు. దీని గురించి ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి? ఈ దేవాదాయ, ధర్మాదాయ కౌలు భూములు చిన్న కారు, సన్నకారు రైతుల నుంచి అనగా రెండున్నర ఎకరాల లోపల భూమి వున్న వాళ్లను మినహాయించి మిగిలినది విక్రయించాలని మేము కోరాము. ప్రభుత్వం ఇప్పుడయినా దానిని పరిశీలించి అలాంటి వాళ్లను మినహాయించడానికి నిర్ణయం తీసుకొంటుందా? శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి అయిపోయింది. కరీంనగర్ జిల్లాలో ప్రజా కార్యక్రమాలు లేవు. ఇప్పటి వరకు అక్కడ వుండే ప్రభుత్వ భూములను సాగు చేసుకొనే వాళ్లకు పట్టాలు యివ్వడం లేదు. బ్యాన్ ఎత్తివేయలేదు. బ్యాన్ ఎత్తి వేయమని మేము గతంలో చెప్పాము. మంచిది పరిశీలిస్తామన్నారు. ఇరిగేషన్ వారిని అడుగుతామన్నారు. ఆ రిపోర్ట్ అంతా ఇక్కడ వున్నది. ఇప్పుడయినా పరిశీలించి అలాంటి సాగుదారులకు పట్టాలు ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

మ॥ 12-50 శ్రీ డి. వీరయ్య చౌదరి :—మండల రెవిన్యూ ఆఫీసును ఈ ప్రభుత్వం మీద కోపంతో కాల్చేశారని వుంది. చిగురుమామిడిలో కాల్చేసిన భవనం వల్ల కలిగిన నష్టం 80వేల రూపాయలు. ఇంకా కొన్ని మండల ఆఫీసులు కూడా కాల్చేయడం జరిగింది. అది ఫైనాన్స్ డిపార్టుమెంటులో వుంది. మొన్న రెండు రోజులు సెలవు కావడం వల్ల కాస్త ఆలస్యమైంది. ఒకటి రెండు రోజుల్లో పరిష్కారం చెయ్యడం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు సేకరించి అప్పగించే కార్యక్రమంకు ప్రభుత్వ

వనరుల కొరతవల్ల స్తబ్దత చెప్పడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినప్పటినుండి కొత్తగా హౌస్ సైట్స్ కోసం భూమి ఎక్వైర్ చేయకూడదు అని జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు ఇచ్చి వుండవచ్చు. ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వకముందు దాదాపు రెండు సంవత్సరాలకు ముందే రెవిన్యూ డిపార్టుమెంటు వారు ల్యాండ్ ఎక్వైర్ చేసి, ప్రొసెస్ చేసి ఎవార్డ్ చేసిన కేసులు వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు సంవత్సరాల క్రితం ఎక్వైర్ చేసి, ఎవార్డ్ చేసిన వాటికి నష్టపరిహారం రూ. 50 లక్షల వరకూ ఇవ్వవలసిన కేసెస్ వున్నాయి. రెండు సంవత్సరాల క్రితమే ఎవార్డ్ పాస్ చేసిన వాటికైనా డబ్బు ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—భూమి సేకరించి ప్రొసెస్ చేయడం వరకు డిపార్టుమెంటువారి పని, డబ్బు చెల్లించవలసింది సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు వారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ కాన్సిల్ కాకుండా చూడాలి. జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఫీల్ అయి సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు వారిపై వత్తిడి తెచ్చి ఫండ్స్ రిలీజ్ చేయిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—సోషల్ వెల్ ఫేర్‌వారి నుండి ప్రపోజల్ వచ్చినపుడు రెవిన్యూ డిపార్టుమెంటు ప్రొసెస్ చేస్తుంది తప్ప మిగిలిన అన్ని కార్యక్రమాలూ, డబ్బు పే చేయడం అన్ని సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు చేయవలసిన పనులు.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఏ ఆఫీసరును రెండు, మూడు సంవత్సరాల లోపు ట్రాన్స్‌ఫర్ చేయకూడదని స్పెసిఫిక్ జీ. ఓ. వున్నప్పటికీ జిల్లా కలెక్టర్స్‌ను మాటిమాటికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతున్నది. ఒక సంవత్సరంలో ఆరేడుసార్లు కూడా ట్రాన్స్‌ఫర్ చేసిన సంఘటనలు వున్నట్లు ధర్మారావుగారు తెలిపారు. ఎందుకు ట్రాన్స్‌ఫర్ జరుపుతున్నారో తెలుపుతారా? రెండవది, ఇండ్లు తగులబడిపోయినప్పుడు నష్టపరిహారంగా 250 రూపాయలు ఇస్తున్న దానిని 500 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. 1986లో ఫ్లడ్స్ వచ్చి కొట్టుకుపోయినప్పుడు 500 రూపాయలు ఇచ్చారు కాని తరువాత మరల 250 రూపాయలే ఇస్తున్నారు. అది సరిపోదు కనుక 500 రూపాయలు ఇవ్వటానికి పూనుకుంటారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—కేవలం పచ్చచొక్కాలు వేసుకుంటున్న వారికే పనులు చేస్తున్నారు, మిగిలిన వారికి చెయ్యటం లేదు అని ధర్మారావు గారు అనడంవల్ల దానికి నేను సమాధానం చెప్పలేదు. పచ్చచొక్కాల వారికి పనిచేస్తుంటే ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయాలి? ప్రభుత్వానికి కొన్ని పరిధులు వున్నాయి. స్థానికంగా వున్న అధికారులు సక్రమంగా తమ పనులు

నిర్వహించడం లేదు అన్న భావన కలిగినప్పుడు బదిలీ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది. గత ప్రభుత్వాలు కూడా అలా ట్రాన్స్‌ఫర్స్ చేసిన సందర్భాలు వున్నాయి.

శ్రీ కె. ప్రభాకరరావు :—గత ప్రభుత్వాలు తప్పు చేస్తే అదే తప్పు మీరూ చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఒక అధికారి చొరవతో పనిచేయడం లేదని ప్రభుత్వం భావిస్తే ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది. అంతే తప్ప వ్యక్తిగతమైన కారణాలతో ట్రాన్స్‌ఫర్ చేయలేదని మనవి చేస్తున్నాను. ఇక రెండవది అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 500 రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నారు. పార్షియల్లీ డ్యామేజ్ అయితే 200 రూపాయలు ఇస్తున్నారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—నా నియోజకవర్గంలో ఈ మధ్య ఇండ్లు కాలిపోతే 250 కాదుకదా, వంద రూపాయలు కూడా ఇవ్వలేదు, అడిగితే ఇప్పుడు డబ్బులేదు, వచ్చినప్పుడు ఇస్తామంటున్నారు.

మ॥ 1-00 శ్రీ కె. బాపిరాజు :—15 రోజుల క్రితం మా వద్ద 600 ఇండ్లు కాలిపోతే రూ. 250ల ప్రకారమే యిచ్చారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఇందాక టీ-బ్రేక్ యిచ్చినప్పుడు ఈ విషయము గురించి అధికారులతో క్లారిఫికేషన్ తీసుకున్నాను. జి. ఓ. యిచ్చారు 500 రూపాయల చొప్పున అని. మీరు 250 రూపాయలు అంటున్నారు. జి. ఓ. లో 500 అని వుంది. దానికేమైనా మాడిఫికేషను వచ్చిందేమో చూసి చెబుతాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—హౌస్‌ను మిస్లీడ్ చేసినట్లు అవుతుంది. హౌస్ మిస్లీడ్ కాకుండా సరైన క్లారిఫికేషను యివ్వాలి. జి. ఓ. యిచ్చిన డేట్ ఏమిటి?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—12-1-1989 తేదీనాడు యిచ్చినటువంటి జి. ఓ., జి. ఓ. రెవిన్యూ (సి.ఆర్.) డిపార్టుమెంటు- జి. ఓ. ఎం. ఎస్. నెం. 28. ఆ జి. ఓ. కాపి మీకు కావాలంటే యిస్తాను. 'బి' లో Financial Assista ce at th· rate of 500 Rupees for the construction of fully damaged houses and 200 Rupees for the repairs to the partially damaged houses shall be extended to the victims of the natural c lamities, whose monthly i come does not exceed 500 Rupees per month అని వుంది.

శ్రీ యం. బాగారెడ్డి :—అవి అన్నీ కరక్టే. కాని మనవద్ద డబ్బు లేకపోతే ఎట్లా ? మండలాలలో డబ్బు లేకపోతే ఆ జి.ఓ. తీసుకొని ఏమి చేస్తారు ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఉందని నేను చెబుతున్నాను. ఇవ్వకపోతే ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము. నేను క్లారిఫై చేస్తున్నాను. మీరు చెప్పిన తరువాత నాకు కూడ డౌట్ వచ్చింది. అందుకని మళ్ళీ క్లారిఫై చేసుకున్నాను. కావాలంటే ఆ జి.ఓ.ను సభ్యులకు సర్క్యులేట్ చేస్తాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—ఆ జి. ఓ.ను అమలు చేయిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—జి. ఓ. యిచ్చిన తరువాత అమలు చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :—23 ఫిబ్రవరినాడు గుంటూరు జిల్లాలోని నల్లచెరువులో యాక్సిడెంటు జరిగింది. అక్కడ 250 రూపాయలు యిచ్చారు. అది కూడ కొంతమందికి యిచ్చారు. కొంతమందికి యివ్వలేదు. కనీసం దానిని నోటీసులోకి తీసుకొని వారికి యివ్వవలసిన కాంపన్సేషను యిస్తారా ? రెండవది, రైతుల నుండి భూములు తీసుకుంటున్నారు. భూములు తీసుకుంటున్నది రెవిన్యూ డిపార్టుమెంటువారు. అందుకని సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు మీద వేయడానికి వీలులేదు. ఇప్పటివరకు రైతులనుండి ఎన్ని ఎకరాల భూములు స్వాధీనపరచుకున్నారు? మొత్తం రాష్ట్రం మీద రైతులకు మీరు వున్న బాకీ ఎంత ? కరస్పాండెన్స్ కూడ కలక్టర్సుతో జరుగుతుంది. ఆ కలక్టర్సు మీ ఆధీనములో వుంటారు గాబట్టి మీరు సమాధానము చెప్పాలి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—కాంపన్సేషను గురించి చెబుతాను. ఈ జి. ఓ. ఇస్యూ అయిన తరువాత ఏదైనా నష్టం జరిగితే ఈ జి. ఓ.లో ధృవీకరించిన ప్రకారము అందజేస్తాం. అంతకుముందు నష్టపోతే పాత జి.ఓ. ప్రకారము అమలు చేస్తారు. ఇక ల్యాండ్ ఎక్విజిషన్ క్రింద టోటల్ నష్టపరిహారం ఎంత చెల్లించవలసి వుందని అడుగుతున్నారు. వాస్తవంగా చెల్లించేది సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు. కలెక్టరు అన్ని డిపార్టుమెంట్సును కోఆర్డినేట్ చేసి సూపర్వయిజు చేస్తూ వుంటారు. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తారు గాబట్టి ఆ సమాచారాన్ని వారు మీకు అందజేస్తారు.

శ్రీ మహమ్మద్ జానీ :—రైతులనుండి భూములను స్వాధీనం చేసుకున్నది ఎవరు ? డబ్బు యివ్వవలసింది ఎవరు ? ఆ డిపార్టుమెంటు కాదు. ఈ డిపార్టుమెంటు కాదు, ప్రభుత్వం కాదు అంటే సరిపోతుందా ? కలెక్టరు రైతులనుండి స్వాధీనపరచుకున్నాడు. రైతులకు డబ్బు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అది ఎంత బాకీ వుంది ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—అది సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకు సంబంధించింది. కాబట్టి నావద్ద సమాచారం లేదు. దానికి సంబంధించిన యిన్ఫర్మేషను నావద్ద లేదు. భూమి సేకరణ వ్యయాన్ని సోషల్ వెల్ఫేరు

భరిస్తుంది. కేవలం ప్రోసెస్ రెవిన్యూ డిపార్టుమెంటు చేస్తుంది. రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించినది కాదు. సోషల్ వెల్ఫేరువారు చెప్పాలి.

శ్రీ యం. బాలకృష్ణారావు (గన్నవరం) :—క్రాప్ యిన్స్యూరెన్సుకు సంబంధించి లోగడ తాలూకా యాజ్ ఎ యూనిట్ చేశారు. తరువాత మండలం యాజ్ ఎ యూనిట్ చేశారు. కాని ఒక మండలములో వున్న 25, 30 గ్రామాలు కొట్టుకుపోయినా క్రాప్ యిన్స్యూరెన్సు రావడం లేదు. రైతులకు క్రాప్ యిన్స్యూరెన్స్ ద్వారా ఉపశమనం కలగడానికి సర్వే నెంబరు యాజ్ ఎ యూనిట్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంటు వారికి రికమండు చేస్తారా ? రెండవది, డ్రైనేజ్ సెస్ విషయం. బుడమేరు ఫ్లడ్ బ్యాంక్స్ లోపల ఎక్వయిర్ చేసి కాంపన్సేషను యిచ్చిన భూములకు కూడ ఇంకా డ్రైనేజ్ సెస్సు వసూలు చేస్తున్నారనేది మీ దృష్టికి వచ్చిందా ? అటువంటిది తొలగించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—క్రాప్ యిన్స్యూరెన్సు వ్యవసాయశాఖకు సంబంధించిన విషయం. డ్రైనేజ్ సెస్ విషయం - ఎక్వయిర్ చేసి దానిలో భూమి కోల్పోయి డ్రైన్ యింప్రూవ్ చేశారు. దానికి కూడి డ్రైనేజ్ సెస్ వసూలు చేస్తున్నారని గౌరవసభ్యులు చెప్పారు. అది నా దృష్టికి రాలేదు. ఆ వివరాలు అందజేస్తే దానిని ఆ డ్రైనేజ్ సెస్నుండి డిలీట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

డాక్టరు ఎస్. చంద్రమౌళి (చీరాల) :—పరిపాలనా సౌలభ్యం కొరకు యిప్పుడున్నటువంటి డివిజన్స్‌ను ఎక్కువ చేసే ప్రతిపాదన ఏమైనా వుందా? రెండవది, ప్రకాశం జిల్లాలో మూడు రెవిన్యూ డివిజన్స్ వున్నవి. నాలుగవ డివిజన్ పెట్టాలనుకుంటున్నారు. ఏ ప్రాతిపదికమీద ఆ సెంటరును ఏర్పాటు చేస్తారు ? మూడవది, తీరప్రాంత తాలూకాలు వరదలు, తుఫానులకు గురి అవుతూ వుంటాయి. అటువంటి చోట్ల తక్షణ సహాయ కార్యక్రమాలు అందించడానికి నూతన జిల్లాను - అనగా కూచనపూడి, పొన్నూరు, బాపట్ల, చీరాల, పర్చూరు తాలూకాలను కలుపుకొని ఏర్పాటు చేయడం జరుగుతుందా? నాలుగవది, కుంత పోరంబోకు అని క్లాసిఫికేషన్ వుంది. ఒకప్పుడు ఎసైన్‌మెంటుకు - పోరంబోకు ఎలినేషన్ పర్పస్‌కు, యిచ్చే అవకాశం వుండినది, ఇప్పుడు ఏ పరిస్థితులలోను ఇవ్వడానికి లేదంటున్నారు. ఎప్పుడో క్లాసిఫికేషను చేసి కుంతలుగా వున్నటువంటివాటికి యివ్వడంలేదు. ఇప్పుడు కుంతలేదు, నివాస యోగ్యానికి ఉపయోగపడుతుంది. స్కూల్, ఆసుపత్రి పర్పస్‌కు ఉపయోగపడుతుంది. అందుకని కుంత పోరంబోకులను ఫిజికల్‌గా వెరిఫికేషను చేసి అవకాశం ఉన్నచోట, బ్యాన్ తీసివేసి ఎసైన్‌మెంటు చేసే దానికి అవకాశం వుందా ?

మ॥ 1-10 శ్రీ డి. వీరయ్య చౌదరి:— క్రిందస్థాయిలో ఉన్నటువంటి మాండలిక వ్యవస్థను పటిష్టం చేయాలనేది ప్రభుత్వంయొక్క ఉద్దేశం. మనం అనుకున్న

విధంగా మండల స్వరూపం ఇప్పటికి రాలేదు కనుక ఇప్పుడు కొత్తగా డివిజనులు గురించి ఆలోచన చేసే అవకాశం రాలేదని మనవిచేస్తున్నాను. మండలాలను పటిష్టం చేయాలనే ఆలోచనలో ఉన్నాము. మనం అనుకున్నటు వంటి ఆబ్జక్ట్సు ఇంకా ఫుల్‌ఫిల్ చేయలేదు. కొత్త జిల్లాను మళ్లీ తిరిగి ఏర్పాటు చేసే ప్రశక్తి లేదు. ప్రభుత్వం కుంటలు, చెరువుల మీద బ్యాన్ చేసినటువంటి మాట వాస్తవమే. అయితే ఆ కుంటలు, చెరువులు నీటికోసం ఉపయోగించే ఉద్దేశ్యం లేనప్పుడు - అవి నిరుపయోగంగా ఉన్నప్పుడు అక్కడి ప్రజలు అవసరాలకోసం కలెక్టర్ నుంచి ఏమైనా ప్రతిపాదనలు వస్తే ఇప్పటికే చాలా చోట్ల వాటిని క్లియర్ చేయడం జరిగింది. అటువంటిది ఏమైనా ఉంటే ప్రభుత్వం ప్రత్యేకంగా రూల్సును సంబంధిత విషయానికి రిలాక్సు చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి వరద సరోజ (టెక్కలి) :—ఉప్పు పండించే రైతులపై నల్లా టాక్సు అని ఒక టాక్సు విధించారు ప్రభుత్వంవారు. అయితే ప్రజల రిప్రజంటేషను గురించి ముఖ్యమంత్రిగారు దాని మీద 1986లో స్టే ఇచ్చారు. కాని అక్కడ ఇప్పుడు రెవిన్యూ అధికారులు ఆ టాక్సును వసూలు చేయడం ప్రారంభించారు. ఈ టాక్సును రద్దు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? దాని మీద ఏమి చర్యలు తీసుకుంటారు? దానిని నాన్‌అగ్రికల్చర్ ఎసెస్‌మెంటు టాక్సు అని వేసారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇప్పుడు గౌరవసభ్యురాలు చెప్పారు కనుక దానిని పరిశీలన చేస్తాము.

శ్రీ జి. ఎర్రంన్నాయుడు (చోడవరం):—లాండు ఎసైన్‌మెంటుకమిటీలో అధికారులు ఏదో ఒక లిస్టు పెడుతున్నారు. స్థానికంగా ఉన్న అధికారులు కలిసి చేసుకొంటున్నారు తప్ప మేము పేరుకు మాత్రమే కూర్చుంటున్నాము. మేము సూచనలు చేసే పరిధిలో మాత్రమే ఉంటున్నాము. ఆ ఎసైన్‌మెంటు కమిటీలో ఏ లాండు ఏ సర్వే నంబరులోనిది పెట్టినా ఆ మెంబర్సుకు తెలియపరచి పెడితే బాగుంటుందని నా సూచన. మంత్రిగారు ఈ సూచనకు సరైన సమాధానం చెప్పాలని కోరుచున్నాను. ఒక్కో పట్టా ఇద్దరు, ముగ్గురికి ఇస్తున్నారు. దానితో వారు తగాదాలు పడుతున్నారు. అందువల్ల సబ్‌డివిజను పూర్తిగా చేసి ఎవరైతే పేద హక్కుదారుడు ఉన్నాడో అది వారికి అప్పగించవలసిన బాధ్యత ఉంది. అప్పుడు తగాదాలు లేకుండా ఉంటాయి. పి. పొన్నవరం అనే గ్రామంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా పని చేస్తున్న అధికారి స్థానిక పేదవారికి కాకుండా 20 ఎకరాల భూమిని దున్నుకొంటున్నాడు పి. పొన్నవరంలో 450 ఎకరాల బంజరు భూమి ఉంది. అటువంటిది ఇదివరలో దున్నుకునే పేద రైతులకు ఇవ్వటం జరిగింది. అక్కడ 50% ఎస్. సిలు ఉన్నప్పటికి ఆ అధికారి దున్నుకొనడం జరుగుతున్నది. అక్కడ స్థానికంగా ఉన్న పేదవారికి పట్టాలు ఇవ్వకుండా ఇతర జిల్లాలనుంచి వచ్చినవారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అవి వారికి ఎట్లాగ వచ్చాయి? అటువంటి పట్టాలు క్యాన్సిలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవసభ్యులు ఎసైన్‌మెంటు కమిటీలో ఏమి పెడుతున్నారో, ఏమి చేస్తున్నారో మాకు తెలియటం లేదని అంటున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం. ఆ కమిటీలో సబ్‌కలెక్టరు, ఆర్. డి. ఓ కన్వీనరుగా, చైర్మన్‌గా ఉన్నా శాసనసభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సభ్యులుగా ఉంటారు. ఎమ్. ఆర్. ఓ. కూడా ఉంటారు. ఏ అంశాలు చర్చకు వస్తాయో - ఆ సర్వే నంబర్లతో గ్రామాలతో సహా ముందే వివరాలు అందజేయాలి. అట్లాగ అంద జేయకపోతే అందజేసేవిధంగా ముందు రోజు అయినా చర్యలు తీసుకుంటాము. ఆ కమిటీల సూచనలమేరకు కలెక్టరుగారు కాని సబ్‌కలెక్టరుగాని వారి పరిధిలో చర్యలు తీసుకుంటారు. అట్లాగ ఏదైనా జరగకుండా ఉంటే వారు మా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. ఒకే స్థలం ఇద్దరు, ముగ్గురికి పట్టాలు ఇచ్చారని అంటున్నారు. ఆ విధంగా అక్కడక్కడ జరుగు తున్నాయి. ఇటువంటివి గతంలో నేను కూడా చూసాను. అటువంటివి క్యాన్సిలు చేసి అర్హత కలిగిన వారికి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. అర్హత లేని వారు వ్యవసాయం చేస్తున్నారని అంటే అటువంటివారిని తీసివేసి అర్హత ఉన్న వారికి భూమి ఇచ్చేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది

శ్రీమతి రంజనా రసుణి :— పట్టాల పంపిణీ విషయంలో ఎసైన్‌మెంటు కమిటీలు ఉన్నాయి, ఆ కమిటీలో అన్ని నిర్ణయాలు తీసుకోబడతాయని మంత్రి గారు అంటున్నారు. ఈ పేద బలహీన వర్గాలవారికి ఏవైతే పట్టాలు పంపిణీ చేయబడుతున్నాయో అవి వారు తిరిగి అమ్ముకొనడానికి వీలులేకుండా మనం రేషను కార్డు హోల్డర్సుకు ఇస్తున్నాము. ఈనాడు ఓటర్సు లిస్టు తయారై ఓటర్సుకు ఐడెంటిటీ కార్డ్సు అనేవి ఇవ్వడం జరుగుతున్నది. కనుక ఓటర్సు ఐడెంటిటీ కార్డు ప్లస్ రేషను కార్డు తాలూకు నెంబరువేసి ఆ పట్టా ఇస్యూ చేసి అవసరమైతే వారి ఫొటో కూడ ఆ పట్టాపైన ఎఫిక్సు చేసి ఇస్తే కొంతవరకు అక్రమ చర్యలు అరికట్టడానికి అవకాశం కలుగుతుంది. ఆ విషయంలో ఆ నిర్ణ యం తీసుకొని తగినటువంటి ఆర్డర్సు ఇస్యూ చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ శాసన సభ్యురాలు ఇచ్చినటువంటి సూచనను పరిగణనలోకి తీసుకుంటాము.

డాక్టరు ఎ. బాలకృష్ణయ్య :— నా నియోజకవర్గంలో కొన్ని భూములను జూరాల ప్రాజెక్టు కాలువకు వాడడం జరుగుతున్నది. ఈ భూమి ఎసైన్‌మెంటు లాండు కనుక మీకు కాంపెన్‌సేషను ఇవ్వడం జరుగదని జి. ఓ చూపించి అధికారులు అంటున్నారు. కొంతమంది ఫ్రీడమ్ ఫైటర్సు దె కెన్ ఎలియనేజ్ ది లాండు అనే ప్రొవిజను ద్వారా వారు అమ్ముకున్నారు. కొన్న వాడు ఇప్పుడు ఎసైన్‌మెంటు లాండు క్రింద కాంపెన్‌సేషనుకు అర్హుడా కాదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి (వనపర్తి):—స్వాతంత్ర్య సమర యోధులకు ఏమైనా లాండు ఇచ్చి ఉండి అది వారు అమ్ముకొని ఉంటే వారు కొనుక్కోవచ్చు.

డాక్టరు ఎ. బాలకృష్ణయ్య :— కొనుక్కున్నవారు నష్టపరిహారానికి అర్హులా?

శ్రీ డి. వీరయ్య-చౌదరి :— వారికి కాంపెన్‌సేషను ఇవ్వవచ్చు.

శ్రీ డి. శ్రీపాదరావు :— మంత్రిగారు రిప్లయి ఇస్తూ విలేజి అసిస్టెంట్సుగా ఇదివరకు ఎక్స్‌పీరియన్సు ఉన్న వారికి పోస్టింగ్సు ఇచ్చామని చెప్పారు. వారిని పోస్టు చేసిన తరువాత వారు రికార్డ్సు సరిగా మెయిన్‌టెయిన్ చేయడం లేదని చాలా మంది మాట్లాడిన సభ్యులు చెప్పారని కూడా మంత్రిగారు అన్నారు. తెలంగాణాలో పోలీసు పటేలు, మాలీ పటేలు, పట్వారీలు అని ఉండే వారు. మీరు ఒక్క కలం పోటుతో వారందరిని తీసిపారేశారు. మళ్ళీ సుప్రీం కోర్టు ఆర్డరుతో కొంతమందిని రి ఇన్‌స్టేట్ చేసుకొని పోస్టింగ్సు ఇచ్చారు. మా దగ్గర పట్వారీ అంటేనే ఖాతాలు మెయిన్‌టెయిన్ చేస్తాడు. పోలీసు పటేలు, మాలీ పటేలును - తీసివేసిన వారిని పట్వారీలుగా వేసి ఆ గ్రామాలకు దగ్గరగా ఎక్కడైనా పోస్టింగు చేస్తే రికార్డ్సు మెయిన్‌టెయిన్ చేద్దురు ఏమో. వారిని అప్పాయింటు చేసి ఇంకొకచోట ఎక్కడో వేసారు కనుక వారు రికార్డ్సు సరిగా మెయిన్‌టెయిన్ చేయడం లేదు. పోలీసు పటేలు డ్యూటీ వేరు, మాలీ పటేలు డ్యూటీ వేరు, పట్టేదారు డ్యూటీ వేరు మా దగ్గర. మీరు ఏమి చేసారు - బక్రీద్‌కు బ్రాహ్మణులను పూజకు పిలిచినట్లు చేసారు. ముల్లా పూజారి కనుక - బక్రీద్‌కు బ్రాహ్మణుని పిలిస్తే పూజ ఎట్లాగ చేస్తాడు? మీరు ఆ విధంగా చేసారు.

(ఇంటరప్షను)

ఈ విధంగా పోస్టింగ్ చేయకపోతే చాలా అన్యాయం చేసిన వారవుతారు. మ. 1-20 ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వేయవద్దు. నిజాం ప్రభుత్వంలో ఉన్న జి. ఓ.ను - 1940 దాకా అమలు అయిన దానిని - అది క్యాన్సిల్ అయి - ఎవరైతే క్రయవిక్రయాలు జరుపుతారో - ఆ పేపర్స్ ఇంపౌండ్ చేసి - డిప్యూటీ కలెక్టరు దగ్గర ఫీజు కట్టేది ఉంటే - అమ్మిన వారిని కొన్న వారిని పిలువకుండా - మంథెన డివిజనులో వ్యత్యాలు చేశారు. అగ్ని బాధితులకు - చింతకాని గ్రామంలో పది ఇళ్లు కాలిపోతే నష్టపరిహారం ఇవ్వలేదు- వేరే గ్రామంలో ఇళ్లు కాలిపోతే 250 రూపాయల చొప్పున ఇచ్చారు - ఈ గ్రామంలో ఇవ్వలేదు. ఇళ్ళ స్థలాలకు తీసుకున్న దాంట్లో - ఎక్కడైతే ల్యాండ్ ఎక్విజిషన్ చేసి కాంపెన్‌సేషన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోలేదో ఆ అధికారుల మీద ఏమి చర్య తీసుకున్నారు. ఈ జాగీర్ ఎబాలిషన్ ఏక్టు, ల్యాండ్ సీలింగ్ ఏక్ట తెచ్చినందుకు ధన్యవాదాలు చెపుతున్నాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి :— విలేజి అసిస్టెంట్స్ గురించి వారు చెప్పారు - ఇందాకే నేను చెప్పాను - తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో అంతకు ముందు గ్రామాధికారులు ఎవరైతే ఉన్నారో - 4,800 మందిని తీసుకోవడం జరిగింది. వారు బాగా పని చేశారని గౌరవ సభ్యులు అన్నారు కాబట్టి - ఇప్పుడు ఎందుకు చేయడం లేదని నా రిప్లయ్‌లో చెప్పడం జరిగింది.

వారు అనుభవజ్ఞులు కాబట్టి వారి స్థలాలలోనే వేస్తే బాగుంటుందని అన్నారు- ఎందుకు వెయ్యాలి? వారు అనేక అక్రమాలు చేస్తున్నారనే వారిని తీసివేశాం- ఇప్పుడు మళ్లీ అక్కడికే వేసే సమస్య లేదు.

శ్రీ డి. శ్రీపాదరావు :— పట్వారీలను విలేజి అసిస్టెంట్సుగా వేయాలి- పోలీసు పటేల్స్‌ను కాదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అందరికీ ఒకేలాగా చేయడం జరిగింది. అగ్ని ప్రమాదాల విషయం జి. ఓ. వచ్చాక చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— నేను చెప్పినవాటికి మంత్రి సమాధానం ఇవ్వలేదు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములు ఎసైన్‌మెంట్ చేయడం నిషేధం అన్నారు-పట్టణం అని పెట్టండి- అక్కడ వ్యవసాయం చేసుకునే వారికి నష్టం చేయకండి— పట్టణం అని పెట్టి మిగిలినది ఎత్తి వేస్తారా? ప్రతి మండలం కేంద్రంలో సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రారు ఆఫీసు ఏర్పాటు చేయాలని అన్నాము. అది ఏమి చేశారు? మీ జిల్లాలో ఎస్టిమేట్స్ కమిటీతో వెళ్లి చూశాము— అడంగల్ వ్రాయలేదు, వాస్తవ స్వాధీనం, అనుభవం ఎక్కడా వ్రాయలేదు. దీని ఆధారంగా ఆర్వో వ్రాయిస్తే, పాస్ బుక్స్ ఇస్తే ఏమన్నా ఉపయోగం ఉంటుంది. ఆ పాస్ బుక్స్ ఎంతలోగా ఇస్తారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— మండల పరిధిలో రెండు కిలోమీటర్లు పెంచి, అట్లాగే మునిసిపల్ ఏరియాల్లో కూడా ప్రభుత్వ స్థలాన్ని హౌస్ సైట్సుకు ఇవ్వకూడదని బ్యాన్ ఉందని వారు చెప్పారు— ప్రభుత్వ భూములు ఉంటే రెండు కిలోమీటర్ల పరిధిలో ఇదివరకే ప్రభుత్వం రిలాక్స్ చేసింది— బ్యాన్ లేదు— ఇళ్ల స్థలాలకు సంబంధించి మాత్రము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— హౌస్ సైట్స్ విషయం కాదు— మండల హెడ్ క్వార్టర్సుకు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ల్యాండును ఎసైన్‌మెంట్ చేయకూడదని అన్నారు— దానిని రిలాక్స్ చేయండి— పట్టణం వరకు ఉంచుకోండి— వ్యవసాయం చేసుకునే వాటికి పట్టా ఇవ్వకుంటే ఎలా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— దీనికి సంబంధించి వచ్చేప్పటికి బ్యాన్ ఉన్నమాట వాస్తవం— ఇళ్ల స్థలాలకు రిలేక్స్ చేశారు. రాఘవరెడ్డిగారు చెప్పినదానిని పునః పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— అడంగల్‌లో వాస్తవ స్వాధీనం ఎప్పుడు వ్రాయిస్తారు? అడంగల్ వ్రాయకపోతే 'ఆర్-ఆర్' ఎట్లా తయారవుతుంది? కనుక అడంగల్‌ను ఎప్పుడు వ్రాయిస్తారు? విలేజి సర్వెంట్స్‌కు 400 రూపాయలు ఎప్పుడు ఇస్తారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— పాస్ బుక్స్‌కు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయడం జరుగుతుంది— వారు ఆ పని చేస్తారు.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా! ఇందాక మంత్రిగారు సమాధానం చెబుతూ ల్యాండు ఎక్విజిషను యింతకు ముందు చేసే విధానంలో 1985 నాటికి ముందు అన్నమాట. అప్పుడు ఎడ్వాన్సుచేస్తూ ల్యాండు ఎక్విజిషను చేసేవారు. అట్లాగు యిప్పుడు చేయడం లేదు. పాత బకాయిలు యిచ్చుకుంటూ పోవడంవలన యింత దిగబడిందని మంత్రిగారు చెప్పిన దానినిబట్టి నాకు అర్థము అయినది. మీరు 1983 సంవత్సరము నుంచి తెలుగుదేశం ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత ల్యాండు ఎక్విజిషను క్రింద ఎంత భూమి తీసుకున్నారు? కాంపెన్‌సేషను ఎంత పే చేశారు. 1983 సంవత్సరము కంటే ముందు పే చేయవలసిన వారికి ల్యాండు ఎక్విజిషను క్రింద మీరు ఎంత కాంపెన్‌సేషను పే చేశారు? యింకా 1983 సంవత్సరము ముందు బాపతు ఎంత బకాయీ ఉంది? మీరు వచ్చిన తరువాత మీరు తీసుకున్న ల్యాండు ఎక్విజిషను క్రింద ఎంత పే చేశారు? యింకా ఎంత పే చేయాలి? మీరు యిందాక సమాధానం చెబుతూ ప్రేరేపించిన మీదటనే నేను యీ ప్రశ్న వేస్తున్నాను. ఇరిగేషను రెవిన్యూ మీద క్రొత్త రేట్లు ప్రకారం చేయాలని అంటే అపీల్‌కుపోతే హైకోర్టు స్టే యిచ్చిందని చెప్పారు. 1988 సంవత్సరములో జి. ఒ. ఇస్యూ చేశారు గవర్నమెంటు డెసిషను తీసుకున్నాక గవర్నమెంట్‌కు అవగాహన లేకపోవడం వలన యిట్లాగు జరిగింది అని అంటే యిందాక మీకు కోపము వచ్చినది. మీరు నాకు స్నేహితులు. మీకు నా మీద ఎటువంటి కోపము ఉండదు. నాకు తెలుసు. కాని ప్రభుత్వాన్ని సపోర్టు చేయాలి కనుక మీరు ఆ విధముగా మాట్లాడారు. 1979 సంవత్సరము నాటి రేట్లు వసూలు చేస్తున్నామన్నారు. చాలా సంతోషం. అటువంటి పొరపాటు జరగకుండా చూడాలి. చేపల చెరువులకు, రొయ్యల చెరువులకు ఎటువంటి ఆదేశాలు లేకుండానే కలెక్షన్సు జరుగుతున్నవి. ఇది మీ దృష్టికి వచ్చినవా? బేడ్‌లక్.... భీమవరం దగ్గర ఉప్పుటేరులోని సీ వాటరు తీసుకుని చేసుకుంటూ ఉంటే 200 రూపాయలు వసూలు చేస్తున్నట్లు మేము విన్నాము. ఇది మీ దృష్టికి వచ్చినదా? యిప్పటికైనా I do not except the Minister to answer straight-away. అసెంబ్లీ అయ్యేలోపల నిర్దుష్టముగా చేపల, రొయ్యల చెరువులు గురించి చెబుతారా? దీనిమీద హామీ యిస్తారా? మ. 1-30

శ్రీ డి. వీరయ్యచౌదరి :— హౌస్ సైట్స్ విషయానికి వస్తే యిది సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటుకు చెందినది.

Sri K. Bapiraju :— The Joint-Collector...

శ్రీ డి. వీరయ్యచౌదరి :— జాయింటు కలెక్టరు ఉండవచ్చు. కలెక్టరు ఉండవచ్చు.

Sri K. Bapiraju :— The Joint-Collector releases the funds for Social Welfare.

శ్రీ డి. వీరయ్యచౌదరి :— సోషల్ వెల్ఫేరు నిధులు వచ్చినప్పుడు పేమెంట్సు జరుగుతున్నవి. ఎకౌంట్స్ కావాలంటే సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు చెబుతారు.

శ్రీ కె. బాపిరాజు :— కృష్ణా జిల్లాలో రెండు కోట్ల 75 లక్షల రూపాయలు బాకీ పడ్డారు మీరు వచ్చాక....

శ్రీ డి. వీరయ్యచౌదరి :— ఎవరు చేశారండి....

శ్రీ కె. బాపిరాజు :— బాకీలు చేస్తే మీరు తీరుస్తున్నారు.... ఏదో చేస్తామని ఓట్లు వేయించుకుని వచ్చారు.... మరి చేయండి.

Mr. Deputy Speaker :— The House is adjourned till 8-30 a.m on 15-3-1989.

(The House then adjourned at 1-33 p. m. till 8-30 a. m. on Wednesd.y, the 15th March, 1989).